PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post without prepayment - హైదరాబాదు - శుక్రవారం - 6-5-83 - సంపుటం: 70 - సంచిక: 33 - పుటలు: 8 - వెల: 50 పైసలు - ★ HYDERABAD EDITION

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్సుతో వ్యంగ్య చిత్రాలతో తాజా సినీవార్తలతో వెలువడుతున్నది. | తప్పక చదవండి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై	రూ. పై
3 మాసములకు	19-50	21-45
6 మాసములకు	39-00	42-90
1 సంవత్సరం	78-00	85-80

ఆర్థికవ్యవస్థ సంక్షోభాలనుండి విముక్తి: ఫైనాన్స్ కమీషన్ కు సూచన

★ డబ్బా నీళ్లు రు. 5 లు!

తీవ్రమయిన ఎండలకు లోనుగా వరంగల్ జిల్లా తీవ్రమయిన నీటి ఎద్దడికి గురయింది. ఎక్కడ చూసినా ఎండిపోయిన బావులు, చెరువులు కనిపిస్తున్నాయి. రిగ్గులు వేశామని జిల్లా యంత్రాంగం గొంతు చించుకొని అరుస్తోంది. ఒక్కమాడు రిగ్గులున్న ప్రాంతానికెళ్లి చూస్తే వాటి పరిస్థితి అర్థమవుతోంది.

ఇక్కడికి సమీపంలోనే వున్న మలుగు నీటి ఎద్దడిని బాగా ఎదుర్కొంటోంది. రిగ్గులు వున్నా ఆ నీరుని త్రాగలేము. ఒక విధమయిన వాసనతో కూడిన నీళ్లు వస్తాయి. కనక ప్రజలు బాగా దూరంనుండి నీళ్లు తెచ్చుకోవటమో లేక కొనటమో జరుగుతోంది. హోటళ్లలో రెండు గ్లాసుల కన్నా ఎక్కువ నీరు యివ్వటంలేదు. కారణమడిగితే డబ్బా నీళ్లు అయిదు రూపాయలకు కొంటున్నట్లు స్థానికులు తెలిపారు. (వి)

★ పోస్టులో డి. డి. మాయం!

నెలాది ఆదేశియానుండి వదకొండు వందల ముప్పయి అయిదు రూపాయల డిమాండ్ డ్రాఫ్టును శ్రీ కె. మురళీధర్ అనే వ్యక్తి మహబూబాబాద్‌లోని ప్రభుత్వ ఖాదీ కార్యాలయానికి పంపాడు. అయితే ఆ డి. డి. ఖాదీ కార్యాలయానికి అందకుండా పోస్టులో గల్లంతయింది.

మహబూబాబాద్‌లోని స్టేట్ బాంక్ ఆఫ్ [illegible] లో ఖాదీ కార్యాలయానికి [illegible] ఆ డి. డి. ఇవ్వవలసిందిగా కోరాడు. అయితే స్టేట్ బాంక్ వారు ఆ డి. డి. ని మూవర్ బాకార్ అవరణలోకల రమణయ్యకు రికార్డు రికార్డు చేసి పంపారు. అయితే పోస్టల్ శాఖవారికి పంపారు. అయితే పోస్టల్ డిపార్టుమెంటువారు దాన్ని తన సంబంధిత వ్యక్తికి అందించలేదు. ఈ విషయమై తపాలా శాఖవారికి వి రాయడు చేశామనీ, కానీ ఫలితం లేకపోయిందనీ, పోస్టులో తప్పిపోతే తమ బాధ్యత ఏమీ లేదని బాంక్ మేనేజర్ శ్రీ బుచ్చిబాబు తెలిపారు. డూప్లికేట్ డి. డి. ని బాంకునుండి తీసుకుంటే నష్టం పూర్తవుతుందని ఆయన తెలిపారు. డూప్లికేట్ డి. డి. ని ఇవ్వడానికి సౌదీ అరేబియా బాంకు వాడు నిరాకరించినట్లు తన మిత్రుడు తనకు ఉత్తరం రాశాడని శ్రీ ఖాదీ తెలిపాడు.

★ ఆత్మహత్య ఎలా చేసుకోవాలి

'ఆత్మహత్యమార్గ దర్శనం' అన్న ఇంగ్లీషు పుస్తకంపై ఆంక్షలు విధించడానికి లండన్‌లోని బ్రిటిష్ హైకోర్టు నిరాకరించింది.

ఆత్మహత్య ఎలా చేసుకోవాలి అన్న విషయంపై పుస్తకంలో వివరణాత్మకంగా సూచించారు. దీనిపై ఆంక్షలు విధించాల్సిందిగా అటార్నీ జనరల్ నర్మించే హైదో ధరఖాస్తు పెట్టుకొన్నాడు.

బాలెంటరీ ఓటెన్సియాలాజికల్ ప్రచురించిన ఈ పుస్తకం ప్రజలకు ఆత్మహత్య చేసుకోనేలా ప్రోత్సహిస్తున్నదని, ఆత్మహత్యను ప్రోత్సహిస్తే 14 సంవత్సరాలు శిక్ష విధించాల్సి ఉందని అన్నారు.

జూలై 1981లో ప్రచురించిన నాటి నుండి 8 వేలమైనా కాపీలు అమ్ముడు అయినాయి. పోలీసులు కథనం ప్రకారం ఈ పుస్తకంవల్ల గత 18 నెలలలోను 15 మంది ఆత్మహత్య చేసుకున్నారు.

పుస్తకం కొన్నవారు ఆత్మహత్యకు ప్రయత్నిస్తే పుస్తకం అమ్మకాన్ని నేరంగా పరిగణించవచ్చుననీ, కాని, దీని పూర్తిగా నిషేధిస్తూ ఆంక్షలు విధించే అవకాశం లేదని జడ్జి హోర్ ఇల్ అన్నారు. (హి. స)

పొటియాలలో కర్ఫ్యూ పొడిగింపు

పాటియాల, మే 5:

నగరంలో కర్ఫ్యూ శుక్రవారం మధ్యాహ్నం 12వరకు పొడిగించబడింది.

రాజ్యాంగాన్ని సవరించకపోతే దేశ సమగ్రతకే ముప్పు: ఎన్టీఆర్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5:

రాష్ట్రంపై పెత్తనం చెలాయించి, రాష్ట్రాలను తన శత్రువులుగానో, యాచకులుగానో పరిగణించే కేంద్ర ప్రభుత్వ పెత్తనానికి స్వస్తి చెప్పాలని ఎనిమిదవ ఫైనాన్స్ కమిషన్‌కు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సూచించింది.

సమున్నత నాగరిక సమాజ నిర్మాణానికి అన్ని రాష్ట్రాలు, భాషలు, మతాలు సంస్కృతుల ప్రజలు సమానంగా పాలు పంచుకునే ప్రజాస్వామిక కృషిలో రాష్ట్రాలు కేంద్రంతో పాటు సమాన భాగస్వాములనీ, ఈ ఇష్ట సాధనలో రాజ్యాంగ పరమైన అవరోధాలు వుంటే వాటిని తొలగించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

శ్రీ యశ్వంతరావ్ బల్వంత్‌రావ్ చవాన్ నాయకత్వంలోని ఎనిమిదవ ఫైనాన్స్ కమిషన్‌తో గురువారం ఉదయం పదిన్నరకు సచివాలయంలో ముఖ్యమంత్రి మూడు గంటలు సుదీర్ఘ చర్చలు జరిపారు.

రాష్ట్రాల ఆర్థికాధికారాలు పెంచడానికిగల రాజ్యాంగ అవరోధాలు తొలగించవలసి పక్షంలో విస్తృత శక్తులు తరలిస్తే, దేశ సమగ్రతకు భంగం కలిగిస్తాయని ఈ చర్చలలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హెచ్చరించారు. రాష్ట్రాలకు తగిన అధికారాలు లభించినప్పుడే రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం కాగలదని ముఖ్యమంత్రి తన 12 పేజీల ప్రవచనంలో చెప్పారు.

రాష్ట్రాలు తమ అవసరాల కోసం కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడే దుస్థితి లేకుండా, వనరులను కేంద్ర, రాష్ట్రాల మధ్య పునః కేటాయించడానికి ఒక విత్త సంఘాన్ని (ఫిన్కల్ కమిషన్) నియమించాలని ఆయన కోరాడు.

ఆర్థిక రంగంలో అధికారాలు కేంద్రం చేతిలో రోజురోజుకూ కేంద్రీకృత మవుతున్నాయి. ఈ అసమానతలను గుర్తించాకనే, కేంద్రం నుండి రాష్ట్రాలకు వనరులను విస్తృతంగా బదిలీ చేయడానికి బదేళ్లకోసారి ఫైనాన్స్ కమీషన్ నియమించాలని రాజ్యాంగం నిర్దేశించింది. అయితే ఈ రాజ్యాంగ నిబంధనలను కొన్నిటిని సవరించడమో లేదా రద్దు చేయడమో అవశ్యం కాగలదని రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేక పోయారు కాని ఆ అవసరం ఇప్పుడు ఏర్పడింది. పరిస్థితిని ఎదుర్కోవడానికి సాహసం, మేధో వికాసంతో కూడిన చర్యలు అవసరం కాగలవని శ్రీ రామారావు చెప్పారు.

వనరుల బదిలీ

రాష్ట్రాల ఆర్థిక వనరులు నానాటికీ క్షీణిస్తున్నాయి. గత ఏడాది ప్రకృతి కేతర విధకాలకు ఫైనాన్స్ కమిషన్, ప్రణాళికా సంఘం, కేంద్ర మంత్రివర్గాల ద్వారా కేంద్ర అదాయంలో 47 శాతం రాష్ట్రాలకు బదిలీ అయింది. ఈ నిధులతో ప్రజల అవసరాలు తీర్చి, అభివృద్ధి పథకాలు చేపట్టడము కిష్టంగా వుంది. ఈ విధుల బదిలీ శాతం పెరగకపోతే కేంద్ర రాష్ట్రాల సంబంధాలు విషమిస్తాయి, అనివార్యత ఏర్పడవచ్చు. వనరుల బదిలీ శాతాన్ని 75 శాతానికి పెంచాలని కొన్ని రాష్ట్రాలు కోరుతున్నాయి. కేంద్రం అవసరాలు కూడా పెరుగుతున్న దృష్ట్యా, దీన్ని కనీసం 60 శాతానికి పెంచాలని కాబోలు కోరుతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

కేంద్రం ప్రణాళిక సంఘంద్వారా చేస్తున్న వనరుల విభజనాయిత బదిలీ (39 శాతం), ప్రణాళికేతర బదిలీ (17 శాతం) మూలంగా, వనరుల బదిలీ

(6-వ పేజీ చూడుడు)

ఫైనాన్స్ కమీషన్ చైర్మెన్ శ్రీ వై. బి. చవాన్‌తో చర్చలు జరుపుతున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, ఆర్థికమంత్రి శ్రీ ఎన్. భాస్కరరావు, ఇతర మంత్రులు, అధికారులు.

కాశ్మీర్‌కోసం భారత్‌తో యుద్ధం చేయబోము: జియా

ఇస్లామాబాద్, మే 6:

కాశ్మీర్ సమస్యపై తమ దేశం భారత్‌తో యుద్ధానికి దిగదలదని పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియా-ఉల్-హక్ నేపాలి విలేఖరులకు యిచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. అయితే ఈ సమస్యను పరస్పర చర్చల ద్వారా మాత్రమే తేల్చుకోవాలన్న భారత్ వాదాన్ని తాము అంగీకరించబోమని ఆయన స్పష్టంచేశాడు.

24 న నేపాల్ పర్యటన ప్రారంభించే సందర్భంగా యిచ్చిన ఈ ఇంటర్వ్యూలో జనరల్ జియా భారత్-పాకిస్తాన్ తమ సంబంధాలను మెరుగుపరచుకోవటానికి కృషి చేయాలన్నాడు, అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందంపై భారత్ సంతకం చేయటానికి అంగీకరిస్తే తామూ అందుకు సిద్ధమేనన్నాడు.

విద్యుద్ధవందు చేసుకుందామని తాము భారత్‌కు ప్రతిపాదించామనీ, అయితే భారత్ అందుకు ప్రతిగా శాంతి స్నేహ ఒప్పందం చేసుకుందామని ప్రతిపాదించిందనీ ఆయన అన్నాడు. రెండు ప్రతిపాదనలూ ఒకేవిధంగా వున్నా, భారత్ ప్రతిపాదనలో పాకిస్తాన్‌కు ఆ మేద యోగ్యంకాని షరతులు వున్నాయన్నాడు.

భారత్ ప్రతిపాదనలను అంగీకరిస్తే పాకిస్తాన్‌కు నిర్దేశిత దేశాలకు స్థావరాలు కల్పించే అవకాశం వుంటదనీ, పరస్పర సంప్రతింపులద్వారా మాత్రమే ఉభయ దేశాలూ తమ వివాదాలను పరిష్కరించుకోవటానికి పూనుకోవాలనీ, చేవ, నీతిగల యేదేశమూ ఈ విధమైన షరతులకు అంగీకరించ జాలదనీ జనరల్ జియా అన్నాడు.

భారత్‌తో మామూలు సంబంధాలు పెంపొందించుకోవాలని పాకిస్తాన్ త్రికరణ శుద్ధిగా వాంఛిస్తున్నదని ఆయన అన్నాడు.

పాకిస్తాన్‌లో పార్లమెంటరీ పార్టీ ప్రాతిపదికపైన జరిగితే దామాషా పద్ధతి ప్రాతినిధ్యం అనే పాంపదికపై అది జరుగాలని తాము కోరుతున్నామని ఆయన అన్నారు. జరిగితే అని తాము అన్నమాటలను గమనించండి అని కూడా ఆయన అన్నాడు.

తమకు రాజకీయంగా పేరాశ లేదనీ, స్వంత రాజకీయపార్టీని స్థాపించే దేశాలు తమ వివాదాలను పరిష్కరించుకోవటానికి పూనుకోవటంలేదనీ, చేవ, నీతిగల యేదేశమూ ఈ విధమైన షరతులకు అంగీకరించ జాలదనీ జనరల్ జియా అన్నాడు.

భారత్‌తో మామూలు సంబంధాలు పెంపొందించుకోవాలని పాకిస్తాన్ త్రికరణ శుద్ధిగా వాంఛిస్తున్నదని ఆయన అన్నాడు.

పాకిస్తాన్‌లో పార్లమెంటరీ పార్టీ ప్రాతిపదికపైన జరిగితే దామాషా పద్ధతి ప్రాతినిధ్యం అనే పాంపదికపై అది జరుగాలని తాము కోరుతున్నామని ఆయన అన్నారు. జరిగితే అని తాము అన్నమాటలను గమనించండి అని కూడా ఆయన అన్నాడు.

తమకు రాజకీయంగా పేరాశ లేదనీ, స్వంత రాజకీయపార్టీని స్థాపించే అలోచనాలేదనీ ఆయన అన్నాడు. తమది ఇస్లాం సిద్ధాంతమనీ భవితవ్యం భగవంతునికి మాత్రమే తెలుసని ఆయన అన్నాడు.

హుస్సేన్ సాగర్‌లో [illegible]

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5:

హుస్సేన్ సాగర్‌లో [illegible] తెలియని పురుషుడు [illegible] పోలీసులు కనుగొన్నారు. ఈ వ్యక్తి [illegible] ఉన్నాడని [illegible] 40 సంవత్సరాల [illegible] చెప్పారు. [illegible] చేసి 33.504.

జైల్ సింగ్ 67 వ జన్మదినం

న్యూఢిల్లీ, మే 5:

రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్ 67 వ జన్మదినం సందర్భంగా ప్రధాని శ్రీమతి గాంధీ, కేంద్ర మంత్రులు శ్రీయుతులు విజయభాస్కర్ రెడ్డి, వీరేంద్రపాటిల్ శ్రీ బూటాసింగ్ తదితర మంత్రులు, వివిధ బలాల అధినేతలు రాష్ట్రపతి భవనాన్ని వెళ్లి శుభాకాంక్షలు తెలియ చేశారు.

ఉపరాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా, దేశీయాంగ మంత్రి శ్రీ పి. సి. సేథీ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు శ్రీ ఎన్. టి. రామారావు శ్రీ ఎం. జి. రామచంద్రన్ రాష్ట్రపతికి జన్మదిన శుభాకాంక్ష సందేశాలను పంపించారు.

జన్మదిన అభినందనలు చెలియజేసే నిమిత్తం తమ నివాసానికి రావలదని రాష్ట్రపతి అర్థించినా, వివిధ రంగాలకు చెందిన వందలాది ప్రజలు రాష్ట్రపతి భవనానికి వచ్చి శ్రీ జైల్‌సింగ్‌ను పుష్పమాలలతో సత్కరించి అభినందనలు తెలియచేశారు. కోమాటి అకాలీదళ్ (లాంగోవాల్ వర్గం) అధ్యక్షుడు జీవేదాల్ రాచాల్‌సింగ్, పాండిక్‌పార్టీ నాయకుడు శ్రీ జేకేసింగ్ ప్రభృతులు రాష్ట్రపతిని అభినందించిన వారిలో వున్నారు.

రాష్ట్రపతి జన్మదినం సందర్భంగా సఫదర్‌జంగ్ ఆస్పత్రులో రాజధానిలోని రెండు హాస్పిటళ్లలో చికిత్సపొందుతున్న వారికి మిఠాయిలు పంచిపెట్టారు.

బజన్‌లాల్, దర్బారాసింగ్ [illegible]

చండీగఢ్, మే 5

పంజాబ్, హర్యానాలమధ్యనున్న సరిహద్దు వివాదాన్ని, నదీజలాల వివాదాన్ని పరిష్కరించడానికి రేపిక్కడ జరగనున్న సమావేశానికి కేంద్రం, పంజాబు హర్యానాల ముఖ్యమంత్రులు శ్రీయుతులు దర్బారాసింగ్, శ్రీ భజన్‌లాల్ లను ఢిల్లీకి ఆహ్వానించింది.

ఈ కారణంగా రేపిక్కడ జరగనున్న పంజాబు కాంగ్రెస్ (ఐ) శాసన సదాసత్కం, పంజాబు ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) సంఘంకార్యనిర్వాహకవర్గాల సమష్టి సమావేశం రద్దుచేయబడింది. ఈసమష్టి సమావేశంలో ఏ.ఐ.సి.సి-(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ చందూలాల్ చంద్రాకర్ ప్రసంగించవలసి ఉన్నది.

పంజాబ్ మంత్రివర్గం ఈరోజుఉక్కడ సమావేశమై, ముఖ్యమంత్రి ఢిల్లీకి బయల్దేరి వెళ్లేముందు ఈ వివాదాలపై ప్రభుత్వ వైఖరిని చర్చించి ఖరారు చేసింది.

[illegible] వివాదాలు [illegible] ప్రత్యేక సమావేశం [illegible] సమావేశానికి హాజరయ్యారని అధికార ప్రతినిధి తెల్పారు.

రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితి కూడా సమావేశంలో చర్చించినట్లు తెలుస్తున్నది.

రు. 3600 కే కలర్ టి. వి.

న్యూఢిల్లీ, మే 5:

ఎలక్ట్రానిక్స్ అమ్మకంపన్నుతో సహా మూడువేల ఆరువందల రూపాయలకు వి కయ్యింపబడే కలర్ టి. వి. సెట్లు తయారికి కేంద్ర ఎలక్ట్రానిక్స్ సంస్థ (సి.ఇ.ఎల్.) దేశీయ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఒక పద్ధతిని రూపొందిస్తున్నట్లు రాజ్యసభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించారు.

కలర్ టి. వి. పిక్చర్ ట్యూబ్ మున్నగు దిగుమతి చేసుకోవలసివున్న ఎలక్ట్రానిక్ పరికరాలపై పరికరాలపై పరిమితులు విధించబడే 148 శాతం కస్టమ్స్ సుంకాన్ని పూర్తిగా రద్దుచేసి ఎక్సైజు సుంకాన్ని ఇప్పుడున్న 25 శాతం నుండి పదిశాతానికి తగ్గించినప్పుడు మాత్రమే సి. ఇ. ఎల్. ప్రజలకు రూ. 3600 కు కలర్ టి. వి. సెట్టును తయారుచేసి ఇవ్వగల దని శ్రీమతి గాంధి, శ్రీ జె. పి. గోయల్ ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

ఉత్పత్తి దాదాపు ఏటా లక్ష కలర్ టి. వి. సెట్ల ఉత్పత్తికి పారిశ్రామిక లైసెన్సులు ఇవ్వాలన్నది అమె పేర్కొనిన మూడోపరతు.

కలర్ టి. వి. సెట్టును రు. 3600 కు తయారు చేయవచ్చునని నిరూపించడానికి మొదట తాము ఒక ప్రదర్శన కర్మాగారాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సి. ఇ. ఎల్. సూచించిందని ప్రధాని తెల్పారు. ఈ కర్మాగారాన్ని ఏర్పాటు చేయడం పూర్తయి, ఏడాదికి లక్ష కలర్ టి. వి. సెట్లను ఉత్పత్తి చేయడానికి సి. ఇ. ఎల్. కు పారిశ్రామిక లైసెన్సు వచ్చాక వాణిజ్యస్థాయిలో కలర్ టి. వి. సెట్లను ఉత్పత్తి చేయడం ప్రారంభమవుతుందని అమె తెలియజేశారు.

అయితే కలర్ టి. వి. సెట్ల తయారీకి పారిశ్రామిక లైసెన్సు కోసం ఇంత పరకు సి. ఇ. ఎల్. ప్రతిపాదనలేవీ దరఖాస్తు పెట్టుకోలేదని అమె చెప్పారు.

అంతరిక్ష విజ్ఞానాన్ని దేశరక్షణకు వినియోగించే ప్రతిపాదనలేదు: ప్రధాని

న్యూఢిల్లీ, మే 5:

అంతరిక్ష పరిశోధనలో భారత్ సాధించిన విజయాలను దేశ రక్షణ వ్యూహాలకు వినియోగించే ప్రతిపాదనేదీ ప్రభుత్వం ముందు లేదని ప్రధాని శ్రీమతి గాంధి రాజ్యసభలో చెప్పారు.

శ్రీ సురేష్ కల్మాడికి వ్రాత మూలకంగా యిచ్చిన సమాధానంలో ఉపగ్రహాల ద్వారా కమ్యూనికేషనల విషయం లోను, సహజ వనర్ల సర్వే విషయంలో దేశావసరాలను తీర్చడం, స్వావలంబనను సాధించడం ధ్యేయంగా అంతరిక్ష కార్యక్రమ లక్ష్యాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తెలియజేశారు.

దక్షిణాదిన స్థాపించదలచిన అణు విద్యుత్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జునసాగర్ వద్ద నెల్లూరుజిల్లాలోని కేంద్రంచే నియమించబడిన అధ్యయన బృందం సముచిత స్థలం చేసిందా అని రాజ్యసభలో శ్రీ లెల్లుదేశం ఏకైక సభ్యుడు శ్రీ వి. సత్యనారాయణరెడ్డి అడిగిన ప్రశ్నకు ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టంగా జవాబు యివ్వలేదు.

స్థల నిర్ణయకమిటీ అందజేసిన నివేదికను ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని, ఈ పరిశీలన పూర్తిఅయిన తరువాతనే దక్షిణాదిన అణువిద్యుత్ కేంద్రాన్ని ఎక్కడి నెలకొల్పాలనే విషయాన్ని నిర్ణయం తీసుకోవలగలదని ప్రధానమంత్రి అన్నారు.

అణు విద్యుత్ కేంద్రాన్ని స్థాపించటానికి యేయేస్థలాలు పరిశీలనలో వున్నాయన్న విషయాన్ని వెల్లడించటానికి కూడా ప్రభుత్వం నిరాకరించింది. ఈ పేర్లు చెప్పటం జాతిప్రయోజనాన్ని దృష్ట్యానూ నిర్మించదలచిన కర్మాగారపు శ్రేయస్సు దృష్ట్యానూ కూడా మంచిది కాదని అణుశక్తి శాఖ సహాయమంత్రి శ్రీ పాటిల్ అన్నారు.

స్థల నిర్ణయక సంఘం అనేక స్థలాలను సిఫార్సు చేసిందని వీటిపేర్లు వెల్లడిస్తే, వివిధ రాష్ట్రాలు ప్రయత్నాలు చేసుకోవటం మొదలు అవుతుంది అయితే ప్రాంతాలలో స్థలాల ధరలు విపరీతంగా పెరిగిపోయే అవకాశం వుందని మంత్రి అన్నారు.

ఈ విషయంపై ప్రధాని స్వయంగా పరిస్థితిని స్వయంచేయాలని పలువురు ప్రతిపక్షసభ్యులు పట్టుపట్టగా, శ్రీమతి గాంధి లేచినిలుబడి శ్రీ పాటిల్ చెప్పిన విషయాలలో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని అన్నారు. పరిశీలనలో వున్న పేర్లను వెల్లడించడం రాష్ట్రాల మధ్య వివాదాలకు దారితీయగలదన్నారు.

పేర్లు వెల్లడించడపోవటానికి ప్రభుత్వం చెప్పిన కారణాలు సమంజసంగా వున్నాయనీ ఉపాధ్యక్షుడు శ్రీ హిదయతుల్లా అన్నారు.

తమిళనాడులోని కొల్పాక్కం అణు విద్యుత్ కేంద్రం 1 వ విభాగం ఈ సంవత్సరమే పనిచేయటం ప్రారంభించగలదనీ, 2వ విభాగం 84-85లో పని చేయటం మొదలుకాగలదనీ శ్రీ పాటిల్ అన్నారు.

బొంబాయి రైల్వే సర్వీస్ కమీషన్ పరీక్షల్లో పెద్ద ఎత్తున అవినీతి

న్యూఢిల్లీ, మే 5:

1982 బొంబాయి రైల్వే సర్వీస్ కమీషన్ జరిపిన పరీక్షలలో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరిగిందని నిఘా సంఘం చేసిన ప్రాథమిక దర్యాప్తులో విదితమైందని, అందువల్ల ఈ వ్యవహారాన్ని సి. బి. ఐ కి అప్పగించడం జరిగిందని రైల్వే మంత్రి శ్రీ మనుభాయ్ షా లోక్‌సభలో పేర్కొన్నారు.

సమాధాన పత్రాల నిర్వహణలో, డబ్బులు తీసుకొని మార్కులు వేయటం, కొత్త దరఖాస్తు ఫారాలు చేర్చటం మున్నగు నీతిమాలిన పనులు అనేకం జరిగాయని ఆయన అన్నారు. ఈ అవినీతితో సర్వీస్ కమీషన్ సభ్యకార్యదర్శికి సంబంధం వున్నదని ప్రాథమిక దర్యాప్తులో తెలియవచ్చిందనీ, ఆయనను సస్పెండు చేయటం జరిగిందనీ మంత్రి అన్నారు.

కళ్ళుకలు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ ఉద్యోగాలకు జరిగిన పరీక్షల్లో దాదాపు 1500 మంది హాజరుకాగా 600 మంది అభ్యర్థులకు ఒకే గుర్తులు గల పత్రాలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు.

ఇలాగే యితర రకాల ఉద్యోగాల విషయంలో కూడా జరిగిందనీ, అందువల్లనే ఉత్తీర్ణుల తాత్కాలిక జాబితా విడుదల చేయబడినా నికర జాబితాను నిలుపు చేయవలసిందిగా ఆదేశించామనీ ఆయన అన్నారు.

సి. బి. ఐ దర్యాప్తు పూర్తి అయ్యే వరకూ ఉత్తీర్ణుల జాబితా ప్రకటన నిలుపు చేయబడగలదని, బొంబాయి రైల్వే సర్వీస్ కమీషన్ చైర్మన్‌పై ఏమి చర్య తీసుకోవాలన్నదికూడా సి. బి. ఐ. నివేదిక ఆధారంగానే నిర్ణయం కాగలదని ఆయన అన్నారు.

ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి న్యాయ విచారణ జరిపించాలని డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి కోరారు. 85 శాతం, 65 శాతం మార్కులు తెచ్చుకున్నవారిని యువకులకు అనలు యింటర్వ్యూయే రాలేదని ఆయన అన్నారు. సర్వీస్ కమీషన్‌లో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తెచ్చిన పాత్రికేయులను ఆయన అభినందించారు.

కలైడోస్కోప్

కూర్చోటానికి కుర్చీ లేకపోతే కనపడకుండాపో! అంతేగానీ ఇట్లా కూర్చుంటే అననసరపు పిట్టలిండిని ఉద్యోగం తీసేస్తారు

రోడ్డు ప్రమాదంలో హెడ్‌కాన్‌స్టేబుల్ మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5:

సికిందరాబాదులో గత రాత్రి జరిగిన రోడ్ ప్రమాదంలో ఒక పోలీసు హెడ్ కాన్‌స్టేబుల్ మరణించాడు.

మహంకాళి పోలీస్ స్టేషన్ కు చెందిన శ్రీ గులాం మహమ్మద్‌యూనస్ పడుకి (32) గత రాత్రి మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తుండగా లేగంపేట రోడ్‌పై సైన్స్ కళాశాలవద్ద టెలిఫోన్ స్థంభాన్ని ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు తగిలాయి.

శ్రీ పడుకి వెంటనే అనుమతికి తరలించగా ఆయన మరణించాడు.

రాంగోపాల్ పేట పోలీసులు కేసు నమోదు చేశారు.

"ఇందులో బంధుప్రీతి ఎక్కడుంది!"

హైదరాబాద్, మే 5:

"తెలుగుదేశం" అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు బంధుప్రీతితో వ్యవహరిస్తున్నారని, బంధుప్రీతి వల్లనే ఆయన తన అల్లుడు డాక్టర్ వెంకటేశ్వర రావును "తెలుగు యువత" కన్వీనర్‌గా నియమించారని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను "తెలుగుదేశం" శాసన సభ్యులు శ్రీ యన్. రాజేశ్వర్, శ్రీ జి. నాగిరెడ్డి, శ్రీ వి. హెచ్. పెంటల రెడ్డి, మహబూబ్ నగర్ కాట్రగడ్డి ప్రసాద్ "తెలుగు యువత" కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ యం. యస్. ప్రసాద్, అడ్వొకేట్, శ్రీ టి. రమేష్ రెడ్డి, శ్రీ పి. సాయిబాబు నెడిక్కడ ఒక ప్రకటనలో ఖండించారు.

పార్టీలో గానీ, పార్టీ అనుబంధ సంస్థల్లో గానీ పనిచేసే హక్కు ఎవరికయినా ఉంటుంది. శ్రీ యన్. టి. రామారావు బంధుప్రీతి కారణంగా ఎవరినయినా దూరంగా పెట్టడం పిల్లర అని పించుకోదు. డాక్టర్ వెంకటేశ్వరరావు గత సంవత్సరం మార్చి 29 నుంచి పార్టీలో పనిచేస్తున్న సమర్థ కార్యకర్తలలో ఒకరు. రాష్ట్ర వ్యాప్తంగల కార్యకర్తలతో ఆయనకు పనిచేసే హిత సంబంధాలున్నాయి. పట్టుదల, శక్తి సామర్థ్యాలు గల యువకుడు. విద్యావిధేయుడు. అలాంటి వ్యక్తికి బాధ్యత అప్పగించటాన్ని బంధుప్రీతిగా పరిగణించడం దురుద్దేశ పూరితం మినహా మరేమీ కాదు అని వారు అన్నారు. కాని మొదటినుంచి యన్. టి. ఆర్. అభిమాన సంపన్నుడుగా ఉన్న యువకుడు గత సంవత్సరం ఏప్రిల్ 2వ వారంలో యన్. టి. ఆర్. యువసేనగా రూపొందింది. యువసేనను వ్యక్తిగతంగా తన పేరులో ఉంచడం పార్టీ అధ్యక్షుడికి యిష్టంలేకపోయింది. అందుకే యువసేనను తెలుగుదేశం పార్టీలో ఉన్న యువశక్తికి ప్రోదికరించి "తెలుగు యువత"గా పునర్నిర్మించాలని నంద మూరి తారక రామారావు ఆదేశించారు. ఈ గురుతర బాధ్యతను అంకితభావంగల దాక్టర్ వెంకటేశ్వరరావుకు అప్పగించారు. రెండు లక్షల మంది సభ్యులు 90 శాతం పట్టణాలలోనే ఉండటం వల్ల పట్టణాలలో పనిచేయడానికి వీలుగా యువతను ప్రోత్సహించి, ప్రోదిచేసి, పార్టీ పనులకు వినియోగించుకోవడం జరిగింది. ఇందులో బంధుప్రీతి ఎక్కడుంది అని వారు ప్రశ్నించారు.

కారణము చూపకుండా ఏ రెండురాష్ట్రాలలోనో సభ్యత్వం నిరాకరించి పక్కకు తోసేయటం సరియైనదా అని వారు ప్రశ్నించారు.

(సం) అరుణ్ [illegible]

సాహితీపరుల కృషికి టి.టి.డి. ఆర్థిక సహాయం

బెంగళూరు, మే 5: ఇక్కడ నివసిస్తున్న తెలుగు వారు తమ సాహిత్యాన్ని పాండు పరచి విద్యార్థులకు ఉపయోగపడేటట్లు చేయడం ధర్మం కనుక ఆ ధర్మం కనీసం ధర్మం కనీసం ధర్మం కనీసం

...గు గంగా ...క్టుపై కేంద్రానికి ...ష్టి నివేదిక

న్యూఢిల్లీ, మే 5:

మదరాసుకు కృష్ణాజలాలను శ్రీశైలం ప్రాజెక్టునుంచి తీసుకువెళ్ళడానికి వలంటం చేసిన తెలుగు గంగా ప్రాజెక్టు నివేదికను తాము, తమిళనాడు ప్రభుత్వం శరవేగ సమష్టిగా తయారుచేసి పంపగలమని కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలియజేసింది.

ఈ ప్రాజెక్టుని నిధులువనరుకూర్చనున్న అభ్యర్థన ఏదీ ఇంకా కేంద్రానికి అందలేదు అని రాజ్యసభకు నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ రామనివాస్ మిర్దా తెలియజేశారు.

శ్రీశైలం కుడికాల్వనుంచి ఒక ప్రత్యేక కాల్వద్వారా కృష్ణాజలాలను మదరాసుకు తీసుకువెళ్ళడానికి వలంటం చేసిన ఒక ఒప్పందంపై ఆ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ సంతకాలు చేశారని ఆయన వివరించాడు. అయితే ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే సాగునీటి సౌకర్యం ఒనగూరుతుందని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి తెలియపరచిం దన్నాడు.

పెళ్లివారి లారీకి ప్రమాదం:

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5:

ఒక పెళ్ళాంధాన్ని తీసుకెడుతున్న లారీ రంగారెడ్డిజిల్లా మొగలిగిద్దవద్ద బుధవారం ఉదయం ఒక కందకంలో పడగా ఒకరు చనిపోయారు. మరో పద్నాల్గుమంది గాయపడ్డారు.

ఈ దుర్ఘటనలో తీవ్రంగా గాయాలు తగిలిన వ్యక్తిని హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తీసుకువచ్చాక చనిపోయాడు. ముగ్గురిని ఇన్ పేషెంట్లుగా చేర్చుకొని మిగతావారిని ఔట్ పేషెంట్ చికిత్సచేసి పంపారు.

ఈ లారీడ్రయివర్ పరారీలో వున్నాడని పోలీసులు తెలియజేశారు.

బడిపంతులు దారుణ హత్య

అగర్తలా, మే 5

విశాఖపుర్ సమీపంలో ఉన్న లంబిల్ వద్ద ఒక ఉపాధ్యాయులను గుర్తు తెలియని ... ఒకటి మంగళ ... చేసింది. ఆయన లెఫ్ట్ ... ప్రభుత్వ ఉపాధ్యాయ ... హత్యకు ... (ఐ) ... పొద్దులంతా ... సి. పి. ఐ (ఎం) రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో ఆరోపించింది.

కార్తీక్ పాల్ అనే ఉపాధ్యాయుడు పాఠశాలకు వెడుతుండగా ఆయనపై దాడి జరిగిందని పోలీసులు చెప్పారు.

గత ఏప్రిల్ 7వ తేదీన పాయు ధులు ఆప్రాంతంలో సాంఘిక కాంగ్రెస్ (ఐ) కాసన సభ్యుడు కరిమన్‌షా హత్య చేశాక ఇలా హత్యలు జరిగడం ఇది రెండోసారి.

చమురు ఉత్పత్తి 5 శాతం తగ్గుదల

లండన్, మే 5:

13 ఓపెక్ దేశాలలో గత ఏడాది చమురు ఉత్పత్తి రోజుకు 190 లక్షల పీపాలకు పడిపోయింది.

1969 నుండి చమురు ఉత్పత్తి ఇంత తక్కువస్థాయికి ఎప్పుడూ పడిపోలేదు.

1982లో ప్రపంచ చమురు ఉత్పత్తిలో ఓపెక్ దేశాల చమురు ఉత్పత్తి 84 శాతం 1976 77 సంవత్సరాలలో ఈ దేశాల చమురు ఉత్పత్తి 61 శాతం 1982లో ఓపెక్ దేశాల నుండి చమురు, శుద్ధి చేయబడిన చమురు ఉత్పత్తిలో ఎగుమతులు 4 శాతం పడిపోయాయి.

ఒక్క ఇరాక్ మాత్రమే చమురు విక్రయం వలన తన రాబడి 10.4 బిలియన్‌ల నుండి 19 బిలియన్ డాలర్లకి పెంచుకోగలిగింది.

1982లో ప్రపంచం మొత్తం మీద చమురు, గ్యాస్ ఉత్పత్తి 5 శాతం పడిపోయింది.

కమ్యూనిటీహాల్ అప్పగింత పై ఆక్షేపణ

హైదరాబాద్, మే 5:

యాకుత్‌పురాలోని చంద్రానగర్‌లో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను "ప్రిన్స్ తలాబ్ జిన్ అబ్దుల్లా అజీజ్ ఆరోగ్య సంస్థ"కు అప్పగించడాన్ని ఆ బస్తీ వాసులు ఆక్షేపిస్తున్నారు.

శ్రీ యం. సత్యనారాయణ, శ్రీ రూప్ చంద్ మరో ఎనిమిది మంది విడుదల చేసిన ప్రకటనలో, బస్తీ వాసులు నిర్మించుకున్న ఈ కమ్యూనిటీ హాలును ఏ సంస్థకైనా అప్పగించే అధికారము శ్రీ జి. కాశీరామ్‌కు లేదని అన్నారు.

ఈ కమ్యూనిటీహాలును ఏ ధర్మ కార్యాలకైనా వినియోగించవచ్చు, కాని ఒక సంస్థకు ధారాదత్తం చేయకూడదనికూడా వారు అన్నారు.

(హి.సమ)



అనంతపురంలో రు. 14 లక్షల వ్యయంతో కొత్తగా కట్టిన ప్రధాన తపాలా కార్యాలయాన్ని డైరెక్టరు ఆఫ్ పోస్టాఫీసు శ్రీ పి. భగవాన్‌దాస్ ప్రారంభోత్సవము చేసి, ఉపన్యసిస్తున్న దృశ్యము. అధ్యక్షులు వైస్ ఛాన్సలర్–కృష్ణదేవరాయ యూనివర్శిటి, శ్రీపతి అబెల్ పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ బి. రామచంద్రయ్య. శ్రీ పైడిలక్ష్మయ్య చిత్రంలో ఉన్నారు.

అస్సాంలో తిరిగి ఉద్రిక్తతల సృష్టికి యత్నం: నేరీ హెచ్చరిక

న్యూఢిల్లీ మే 5:

అస్సాంలో పరిస్థితి సద్దుమణుగుతుండగా తిరిగి ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని దేశీయాంగమంత్రి శ్రీ పి. వి. నేరీ పార్లమెంటుకు తెలియచేశారు. అది ప్రజలలో అనుమానాలకు దారితీస్తుందని, జాతి గౌరవాన్ని దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు.

అస్సాం పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వం వాస్తవాలను మరుగు పరుస్తోందని కొన్ని పత్రికలలో వెలువడ్డ వార్తలు విరాధారమైనవని ఆయన ఖండించాడు. ప్రభుత్వందాచాల్సిందిఏమీ లేదని, పార్లమెంటుముందు ప్రభుత్వానికి దాపరికం అంటూ వుండదని ఆయన అన్నాడు.

అస్సాం హత్యలపై ఒక పక్ష పత్రికలలో వ్యాసంరాసిన రచయితను నిందించడంగా మంత్రి ప్రకటన వుందంటూ ఉభయ కమ్యూనిస్టుపార్టీలు విన మిగతా ఎతిపక్షంవారంతా నిరసనగా రాజ్యసభనుంచి వాకౌట్ చేశారు.

ఇది పత్రికా స్వాతంత్ర్యంపై దాడిగా శ్రీ ఈరా పెజియన్ (జనతా) అభివర్ణించారు. మంత్రి ఇందుకు సంబంధించిన మాటలను తమ ప్రకటన నుంచి ఉపసంహరించుకోవాలనికోరారు.

తెలుగుదేశం కేంద్ర కార్యాలయంమార్పు

హైదరాబాదు, మే 5:

తెలుగుదేశం కేంద్ర కార్యాలయం రామకృష్ణా సినీ స్టూడియో (ముషీరాబాద్) నుండి హిమాయత్ నగర్‌లోని ఇంటి నెం. 3 5.910 పరతత్ మంజిల్ (ఇండియన్ ఓవరీసీస్ బాంక్ ప్రక్కన) మే 1 నుంచిమార్చినని కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలియచేసింది.

ఇంజనీర్లకు ప్రయివేట్ ప్రాక్టీసుందా? వారి జీతాలు పెంచరేం?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5:

డాక్టర్ల వేతనాలు స్కేళ్ళు పెంచాలని నిర్ణయించినట్లే ఇంజనీర్ల వేతనాలు కూడా పెంచాలని, డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసుపై ఇప్పుడు నిషేధం విధించినా, ఇంజనీర్లకి ఎప్పుడూ ఈ నిషేధం ఉన్నదని, అందువల్ల ఇంజనీర్ల జీతాలు కూడా పెంచాలని ఆంధ్రప్రదేశ్ అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. కుమారస్వామి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల స్కేళ్ళలోగల అవక తవకలను సవరించడానికి గత ప్రభుత్వం జాగ్రత్తలు చేసినా సెరవేర్చలేదని, నేరవేర్చకపోగా ఈ లోపాలు ఎక్కువయ్యాయని ఆయన తెలిపాడు. అసిస్టెంట్ సివిల్ సర్జన్లతో సమానంగా జీతాలివ్వాల్సివుందని ఆయన కోరాడు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో సమాన హోదాగల అసిస్టెంట్ సివిల్ సర్జన్లు, అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ల జీతాలు ఎక్కువగా వున్నాయని ఆయన తెలిపాడు.

అలాగే విద్యుత్శక్తి మండలిలో అసిస్టెంట్ ఇంజనీర్ జీతానికి, ప్రభుత్వశాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల జీతానికి ఎంతో తేడా వుందని ఆయన తెలిపాడు.

ప్రస్తుత ప్రభుత్వమయినా యనకు లైన ఏగ్జిక్యూటివ్ ఇంజనీర్లలో పేరుకున్న నైరాశ్యాన్ని తొలగించాలని, వేతనాల స్కేళ్లు సవరించాలని శ్రీ కుమారస్వామి కోరారు.

వ్యవసాయ కార్మికుల కోసం కేంద్రశాసనం

న్యూఢిల్లీ, మే 5:

వ్యవసాయ కార్మికుల ఆశక్తులను పరిరక్షించడానికి కేంద్ర శాసనం చేయడానికి ప్రభుత్వాని కభ్యంతరంలేదని కార్మిక మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ లోక్‌సభలో చెప్పాడు.

8న పారిశ్రామిక అభివృద్ధి మహాసభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 5:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు, ఆదివారం రోజు ప్రాంతీయ పరిశోధనాలయం అడిటోరియంలో పరిశ్రమల శాఖ, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల ఫెడరేషన్ సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి మహాసభకు ప్రారంభోత్సవం చేస్తాడు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి అవకాశాలను గురించి పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్రం లోని వనరులు, ప్రోత్సహకాలను గురించి రాష్ట్ర పారిశ్రామిక వేత్తలు, రాష్ట్రేతర పారిశ్రామిక వేత్తలకు తెలియజేసే లక్ష్యంతో ఈ మహాసభకు నిర్వహిస్తున్నారు.

ఈ మహాసభ కాలంలో "ప్రత్యేక ప్రాంతాల గుర్తింపు", "పారిశ్రామికాభివృద్ధికి గల వాతావరణం" "ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి పరిశీలన" గురించి చర్చిస్తారు. భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డా! ఎస్.పి. దాపే ప్రసంగోపన్యాసం ఇస్తారు. భారతీయ వాణిజ్య పరిశ్రమల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ రామకృష్ణ బజాజ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డా! వై నాయుడమ్మ ప్రారంభోత్సవ సమావేశంలో పారిశ్రామిక ప్రగతికి సంబంధించిన వివిధ అంశాలపై ప్రసంగిస్తారు.

కుకట్‌పల్లి సర్పంచ్ ఎన్నిక: తె. దే. పరాజయం

హైదరాబాదు, మే 5:

కుకట్‌పల్లి సర్పంచుగా భారతీయ జనతాపార్టీ అభ్యర్థి శ్రీ నాయనేని వంశీంగరావు 1726 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలిచినట్లు తెలిసింది.

"తెలుగుదేశం"అభ్యర్థి శ్రీ మైసయ్య యాదవ్‌కు కేవలం 615 ఓట్లు, కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ ఎ. ధర్మారావుకు 248 ఓట్లు మాత్రమే వచ్చాయి.

ఈ ఎన్నికను ప్రతిష్టాకరమైనదిగా తీసుకుని శ్రీ రామచంద్రరావు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారట.

మరో స్వతంత్ర అభ్యర్థి ఇం. కాం. అభ్యర్థికంటే ఎక్కువఓట్లు సంపాదించాడు. (హి. వ.)

కాంగ్రెస్ (జె) లోక్‌దళ్ త్వరలో విలీనం

వారణాసి, మే 5:

త్వరలోనే తమ పార్టీ కాంగ్రెస్ (జె) విలీనమవుతాయన్న ఆశాభావాన్ని అఖిల భారత లోక్‌దళ్ కార్యదర్శి శ్రీ రామేశ్వర సింగ్ వెల్లడించాడు.

తమపార్టీ నాయకులు శ్రీ జగజీవన్ రామ్‌తో సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన చెప్పాడు.

'రాయల్ ఛాలెంజ్' విక్రయం అరంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 5

షావాలెస్ కంపెనీ వారు 'స్కాచ్'తో మేళవించి ఉత్పత్తి చేసిన "రాయల్ ఛాలెంజ్" విస్కీని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ మార్కెట్‌లో విడుదల చేశారు. బొరంగాబాద్‌లోని షావాలెస్ యూనిట్ మహారాష్ట్ర డిస్టిలరీస్ ఉత్పత్తి చేసిన 'రాయల్‌ఛాలెంజ్' విస్కీ స్కాచ్ విస్కీలకు దేశీయ ప్రత్యామ్నాయాని దీనిని రూపొందించిన ప్రొడక్షన్ ఇంజనీర్ శ్రీ బుహానా ఆదివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తెలియచేశారు.

ప్రత్యేకంగా దిగుమతి చేసుకున్న వోక్‌పుడ్ వెరసు నుండి తయారు చేసిన "రాయల్ ఛాలెంజ్" విస్కీని బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరు మొదలైన నగరాల్లో గత డిశంబర్‌లోనే ప్రవేశపెట్టారు. షావాలెస్ కంపెనీ దక్షిణ ప్రాంతం మార్కెట్ అధికారి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

తమ సంస్థ త్వరలోనే బాకర్స్ ప్రత్యేకవిస్కీ 50.0 ఎక్స్ ఓల్డ్ బ్రాండ్ పీపాలను మార్కెట్‌లో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవర్షంలో జరిగిన పత్రికా గోష్ఠిలో షావాలెస్ ఇండియా ఏరియా మేనేజర్ శ్రీ కృష్ణన్ కూడా హాజరయ్యారు.

విడి అకు (అడ్డాకులు) వ్యాపారస్తులకు సూచన

బిలాస్‌పూర్ మార్కెటింగ్ ఫెడరేషన్ (మధ్యప్రదేశ్) వారి వద్ద 5000 క్వింటాళ్ళ పాత విడి అకులు (అడ్డాకులు) నాణ్యాం అమ్మకమునకు సిద్ధముగానున్నవి. అనుకూలమైన షరతులతో సరసమైన దరకు లభించును. ఆసక్తికలవారు ఈ క్రింది అడ్రసు వారితో సంప్రదించవచ్చు.

District Marketing Officer,
BILASPUR (M. P)
Phone : 4383, 3309.

శ్రీ గౌరీ శంకర్ జూనియర్ కళాశాల

ప్రొద్దుటూరు–516361. (కడప జిల్లా)

జూనియర్ లెక్చరర్లు కావలెను

ఈ క్రింది భాషలకు అర్హత గల అభ్యర్థుల నుండి అన్ని వివరములతో దరఖాస్తులు 19–5–1983 తేదీలోగా ఈ క్రింది అడ్రసుకు చేరవలెను.

(1) ఇంగ్లీషు (2) లాజిక్ [M.A. Phylosophy] (3) సోషియాలజీ (4) తెలుగు (5) సంస్కృతం (6) లెక్కలు (7) హిందీ (8) కెమిస్ట్రీ (9) ఫిజిక్స్ (10) హిస్టరీ (11) పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ (12) జాగ్రఫి (13) ఎకనమిక్స్.

1. ఫిజికల్ డైరక్టరు. 2. లైబ్రేరియన్.

ప్రొద్దుటూరు, 4–5–83.

కె. శివరామిరెడ్డి, M. A.
పి.వి అడ్మినిస్ట్రేటరు & కరస్పాండెంట్.

అదృష్టం మిమ్ములను వరించటానికి 33,504 అవకాశాలు!

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ

పదిహేనురోజుల డ్రాలు:
ప్రతివెల
8 మరియు 23 తేదీలలో.
మొత్తం బహుమతుల రొక్కం: రూ.6,00,000.
మొత్తం బహుమతుల సంఖ్య: 33.504.
టిక్కెట్ ఖరీదు రూ. 1/-
ఎం. వి. ఎస్. ప్రసాదరావు, ఐ.ఎ.ఎస్.
కమీషనర్ అఫ్ స్టేట్ లాటరీస్, అండ
కమీషనర్ అఫ్ స్మాల్ సేవింగ్స్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్-500 029.

3 మొదట బహుమతులు రూ. 1,00,000 ఒక్కొక్కటి

నేడే మీ టిక్కెట్టు కొనండి!

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లాటరీలు

ఆకాశవాణి వాణిజ్య ప్రసార విభాగం వివిధ భారతి హైదరాబాదు – విజయవాడ కేంద్రముల నుండి "మంటసాల గాన హేలల"ను సినీ నటుడు శ్రీ పద్మనాభం నేటి రాత్రి 9–30 గంటలకు సమర్పిస్తారు.

ది వెస్ట్ గోదావరి కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్,

భీమడోలు. (ఏ.పి.) 534425.

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన 1168 క్వింటాళ్ళ ప్రీ సేల్ షుగర్‌ను కొనుగోలు చేయుటకు షుగర్ హోల్‌సేల్ డీలర్లనుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1981–82 ప్రొడక్షన్ 751 క్వింటాళ్ళ అప్ టి. 30 / సి. 29. గ్రేడ్ షుగర్.
1982–83 ప్రొడక్షన్ 417 క్వింటాళ్ళ అప్ సి.30/సి.30/ ఇ. 30 గ్రేడ్ షుగర్.

విక్రయించు సుమారు పరిమాణం క్వింటాళ్ళలో	టెండర్లు స్వీకరించు చివరి తేది
300	6–5–1983
300	10–5–1983
300	17–5–1983
268	24–5–1983
మొత్తం: 1168	

నిర్ణీత ఫారంలో టెండర్లను మేనేజింగ్ డైరక్టరువారికి పై తెలిపినవిధి లేదీలలో సమ్మిట్‌దారికో—ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, భీమడోలు ఆఫీసులో సా. 3–00 గంటలు వరకు స్వీకరించిఅదే రోజులో సా. 3–30 గంటలకు హాజరై, టెండర్లు లేదా వారిగురించబడిన ప్రతినిధులసమక్షమున తెరువబడును. సదు. టెండర్లు ఒరిజినల్ షుగర్ లైసెన్సులను పరిశీలించాల్సినదిగా కోరుచున్నాము. టెండరుతో క్వింటాలుకు 1కి రు.25పంపున ధరావత్తు డెపాజిట్ చేయవలెను. విజయం పొందిన టెండర్లు అమ్మకము షరతులు—నిబంధనలకు లోబడిఉండవలెను. వీటిని సాక్షి ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును. టెండరులు 90 క్వింటాళ్లకు లేదా అనంతరం హెచ్చింపబడిన పరిమాణమునకు స్వీకరించబడును. టెండరు గడువు లేదీకు తరువాతవచ్చిన పరిమాణమును హెచ్చించుటకు లేదా తగ్గించుటకు మేనేజింగ్ డైరెక్టరు రు హక్కు కలిగి ఉన్నారు.

ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా కలదా లేదా అన్ని టెండర్లను హెచ్చు టెండరులో సహా నిరాకరించే హక్కు మేనేజింగ్ డైరెక్టరువారు రిజర్వు చేసుకొని యున్నారు.

(సం) అరుణ్ కుమార్ మానె,
మేనేజింగ్ డైరెక్టర్.

అమృత్‌సర్‌లో దుకాణ దారుపై కాల్పులు

అమృత్‌సర్, మే 5:

స్వర్ణ దేవాలయం సమీపానగల వాన్ దుకాణం యజమాని నీరాంపై గుర్తు తెలియని కొందరు కాల్పులు చేయగా అతను గాయపడ్డాడు. వెంటనే అతను వద్దిలో చెప్పాడు: అతని కాలిపైనా, మెడపైనా గాయాలయాయి. విద్యుచ్ఛక్తి సప్లయి బంద్ అయినపుడు ఈ సంఘటన జరిగింది. నీరాంకు ప్రమాదంలేదని వైద్యులు తెలిపారు. కేసునమోదయింది.

నిరుడు అల్లర్లు జరిగినపుడుకూడా అతని దుకాణం తగులబెట్టే ప్రయత్నం జరిగింది. కాని జనం మంటలనార్పి వేశారు.

అధికారులు అక్కడకు వెళ్ళారు. పోలీసుబలగాలు కాపలాగా నిలిచాయి. గస్తీ ఉధృతం చేయబడింది.

నీటి ఎద్దడి నిర్మూలనకై రు. 90 వేలు మంజూరు

వరంగల్, మే 5:

తీవ్రంగా నీటి ఎద్దడి వున్న నర్సంపేట, గూడూరు, మహబూబాబాద్, మరిపెడ సమితులకు జిల్లా కలెక్టర్ రు 90 వేలను ప్రత్యేక గ్రాంటుగా విడుదల చేశారు.

ఈ విషయాన్ని మహబూబాబాద్ రెవెన్యూడివిజనల్ ఆఫీసర్ శ్రీ కె. రామమూర్తి తెలుపుతూ ఈ నిధుల్లో మరిపెడ సమితిలోని ఇరవై అయిదు గ్రామాలకు బండ్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు వడివేల రూపాయలు గూడూరుకు, ఎడువేల రూపాయలు, నర్సంపేటకు మూడువేల రూపాయలు, మహబూబాబాద్‌కు రెండువేలరూపాయలు కేటాయించినట్లు పేర్కొన్నాడు. అవసరమైనచో అదనంగాకూడ నిధులను కేటాయిస్తామనీ ఆయన తెలిపాడు.

మరిపెడ సమితిలో కరువు నివారణ చర్యలకై అయిదు రోడ్లని నిర్మించేందుకు వొకలక్షయాభై వేల రూపాయలు, తొమ్మిది సామూహిక బావుల నిర్మాణానికై రు. 1,55 లక్షలు. 26 మంది హరిజనులు కచ్చాబావులుత్రవ్వుకునేందుకు రు. 8 వేల చొప్పున మొత్తం రు 2 08 లక్షలుమంజూరుచేశామనీ, పనులు కూడా త్వరలోనే పూర్తి అవుతాయని ఆయన తెలిపాడు.

బావులని లోతు చేసేందుకై బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పేరిట మరిపెడ సమితికి రు. 80 వేలు మంజూరయినట్లు కూడా ఆయన తెలిపాడు.

బాణామతి భస్మం

వరంగల్లు జిల్లా కిర్తాల గ్రామంలో బాణామతి వల్ల వున్నట్లుండి రెండు ఇండ్లు అగ్నికి ఆహుతి అయ్యాయట. ఈ వాగంలో ఇదే మొదటిది అని ఇళ్ల కాలిపోయాయట. గ్రామ ప్రజల్లో ఇది తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. ఈ గ్రామాన్ని మరిపెడ తహశీల్దారు శ్రీ కె. వీరాస్వామి సందర్శించారు, అయితే అగ్నిహుత్రక అధికారుల కథనం ప్రకారం ఇది బాణామతి ప్రభావం కారనీ, ప్రజల నిర్లక్ష్యంగా ఇలాంటి అగ్ని ప్రమాదాలకు కారణమని తెలిసింది.

వరంగల్ తెలుగుదేశం మునిసిపల్ ఛైర్మన్

వరంగల్ మునిసిపల్ ఛైర్మన్ శ్రీఅబ్దుల్ ఖాదర్ "తెలుగుదేశం" పార్టీలో చేరేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పార్టీలో సభ్యత్వాన్ని పొందటానికి పార్టీ జిల్లా నాయకులతో తీవ్రమంతనాలు కొనసాగిస్తున్నట్లు కూడ తెలిసింది.

శ్రీ ఖాదర్ మాజీ మంత్రి శ్రీ హయగ్రీవాచారికి అనుచరుడు. నిన్నికలకు ముందే ఆయన తెలుగుదేశంపార్టీలో చేరేందుకు ఉత్సుకత చూపితే శ్రీ చారి మందలించటం జరిగిందని కొందరు స్థానికులు తెలిపారు. అలాతే ఇప్పుడు కాంగ్రెస్ (ఐ)కి కనుచూపు మేరలో కూడ అశాకిరణం కనిపించక పోవటంతో శ్రీ హయగ్రీవాచారి శ్రీఖాదర్‌కు తెలుగుదేశంలో చేరమని ఆదేశించటం వల్లనే కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

గత నెలపార్టీలో సభ్యత్వంకోసమై శ్రీ ఖాదర్ హైదరాబాద్‌కువెళ్ళి ముఖ్యమంత్రి శ్రీ రామారావుతో సంప్రదింపులు జరిపినట్లు కూడ తెలుస్తోంది. అయినా అయనను తెలుగుదేశంలో చేర్చుకుంటారా అనే అనుమానాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం సన్నకారు రైతులను 'శతాయు' అంటే, పట్వారీ 'గతాయు' అన్నాడట

కరీంనగర్, ఏప్రిల్ 5:

పేదలకు, హీన వర్గాలవారికి మిగులు భూమినట్టాలను ఉదారంగా పంచి పెడుతున్నామని ప్రభుత్వం ఒక వైపు ప్రకటనలు చేస్తుండగా, మరోవైపు సన్నకారు రైతుల పేర్లని తొలగించి ఆ భూమిని ఆక్రమించిన వారికి పట్టాలు పంపుతున్న వైనం ఇక్కడికి కనవత్తి గ్రామంలో వెలుగుచూచింది. అదే గ్రామానికి చెందిన పట్వారీ అరవైమంది రైతుల పేర్లను "పహాని" (పహాణీ) నుండి తొలగించినట్లు తెలిసింది. "పహాని" నుండి పట్టాదారుపేరు తొలగించే అధికారం పట్వారీకి కాక రెవెన్యూ అధికారులతో కుమ్మక్కయిన ఆతడు ఈచర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే ఇది జరిగి సంవత్సరంలో ఎలాటిచర్యలు తీసుకోలేదు. ప్రభుత్వంలో కారుమారయిన సర్వే నెంబర్లు ఇప్పటికే వివాదాస్పదమయి ప్రభుత్వ సంబంధించినవి కూడా ఉన్నట్లు తెలిసింది కోటచెరువు, బోల్లికుంట శివార్లలో సుమారు 9 ఎకరాల 84 గుంటల ప్రభుత్వభూమిపుంది. ఈచెరువు ఆయకట్టు భాగంలోనే బలహీన వర్గాలవారికి చెందిన ఇరవై ఎకరాల భూమిపుంది. అయితే ఈచెరువు ప్రాంతం భూమిని ఆక్రమించిన వారిలో పట్వారీ కూడా ఉన్నారట. వరంగల్ పంచాయతీ అసిస్టెంట్ ఇంజనీర్, జిల్లా లాండ్ సర్వేరికార్డుల సహాయ డైరెక్టర్ కూడా ఈ భూమిని ప్రభుత్వ భూమిగా ధృవీకరించారు. అయితే ఈ భూమికి చెందిన అసలు పట్టాదారుల పేర్లని తొలగించి వేరే పేర్లని రాసినట్లు తెలిసింది.

గతంలో పాసు బుక్కుల కుంభకోణంలో, మాఫీచేసిన భూమిఇస్తు వసూలుల్ సూ ఈ పట్వారీ ఆక్రమంగా వ్యవహరించాడని తెలిసింది. ఇంతకు ముందు ఇతను వారమాడు సస్పెండ్ కూడ అయ్యాడట.

వరంగల్లులో శ్రీ మనోజ్‌కుమార్‌ను అభినందిస్తూ మెమొంటోను శ్రీ టి. వి. సుబ్బారావు అందిస్తున్న దృశ్యం.

లారీఢీకొనడంలో వృద్ధుని మృతి

వరంగల్, మే 5:

వరంగల్ పోస్టాఫీస్ దగ్గర జరిగిన ప్రమాదంలో 80 ఏళ్ల వృద్ధుడు మరణించింది. ఉదయం ఎనిమిదిన్నర గంటలకు రోడ్డుని దాటుతున్న లలితాబాయిని ఒక లారీ ఢీకొంటే వెంటనే ఆమె మృతి చెందింది. పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ ... లారీ డ్రైవర్‌ను అరెస్టు చేసి నిర్బంధించారు. (ఐ)

రవాణాశాఖ మంత్రి స్వస్థలంలో దొంగలభయం?

గత 11వ తేదీన ఇక్కడికి దగ్గరలో వున్న ముదుర్గ గ్రామంలో దోపిడీ జరిగినట్లు అలస్యంగా అందిన సమాచారంవల్ల తెలిసింది. వీరటిపడగానే ప్రజలు దొంగల భయంతో బైటకు రావటానికి జంకుతున్నట్లు తెలిసింది.

నాటి రాత్రి దొంగలు పదకొండు గంటల తర్వాత చిర్రమల్లేశం,మాదూరు చేరాలు, వడ్డ లక్ష్మయ్య అనే వ్యక్తుల ఇండ్లో బంగారు నీళ్ళు, కొంత నగదును దోచుకొని వారిని గాయకరచి వెళ్ళారని తెలిసింది. ఈ దొంగలు నిక్కర్లు తొడుక్కొని, చేతి టార్చి లైట్లుపట్టుకొని గొడ్డళ్ళు, కర్రెలు తీసికొని వచ్చారని కొందరు తెలిపారు. ఇద్దరు వ్యక్తుల్ని కొందరు స్త్రీలని వీరు గాయపరచినట్లు తెలిసింది.

వివరాలు తెలుసుకునేందుకు ఈ విలేఖరి హనన్‌పర్తి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రభాకర్‌దాణును కలవగా ఆగ్రామంలో జరిగినది చిన్న దొంగతనమేనని, దాదాపు అరువేల రూపాయలు విలువగల వస్తువులు మాత్రం దొంగిలించుక పోయారనీ, కేసుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు విశేషమేమిటంటే ముప్పుర్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ స్వస్థలం.

రేషన్ కార్డుల గూర్చి హెచ్చరిక

గత ఫిబ్రవరి మాసంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరిగే సమయంలో కొందరు వ్యక్తులు తప్పుడు ఆదాయాన్ని వ్రాయించినట్లు తెలిసిందనీ, దీనిని మే 5వ తేదీలోగా సరిచేసికోవాలని లేకపోతే అలాటి వ్యక్తులపై నిత్యావసర వస్తువుల చట్టం క్రింద చర్య తీసికొనటం జరుగుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ వి. ఏ. శాస్త్రి త్రికా ప్రకటనలో తెలిపాడు.

టీవీలో ఈరోజు

సాయంత్రం 7 గం.కు గ్రామీణాభివృద్ధి. శ్రీమతి టి.ఎస్. మోహన్, జానపద నృత్యం. లీనా, గోపాల్. పద్యగానం, ఆదోని మునిసిపల్ మార్కెట్‌యార్డ్, వయోజనవిద్య హిందీ కార్యక్రమం, జాతీయ కార్యక్రమాలు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారి నామ సం. చైత్ర బ. నవమి శుక్రవారం

1983వ సం. మే 6, శుక్రవారం, బ. నవమి రా. 12.33, ధనిష్ఠ : సా. 5.48, వర్జ్యం : రా. 1 43 మొదలు 3.29 వరకు.

1983వ సం. మే 7, శనివారం బ. దశమి రా. 2.13, శత : రా. 8.10, వర్జ్యం : రా. 3.03 మొదలు 4.46 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.

[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారి నామ సం. చైత్ర బ. నవమి శుక్రవారం

వనరుల సమస్య

వ్యక్తికైనా, ప్రభుత్వానికైనా బాధ్యతలంటూ కొన్ని ఉన్నప్పుడు వాటిని నెరవేర్చడానికి సాధన సంపత్తి కావాలి. వనరులు తగినంతగా లేనప్పుడు బాధ్యతల నిర్వహణ సహజంగానే కుంటుపడుతుంది. అవసరాలని బట్టి ఆదాయాన్ని పెంచుకోగలిగిన శక్తి వ్యక్తికంటే ప్రభుత్వానికి అధికంగా ఉంటుందన్నమాట నిజం. అయినప్పటికీ ప్రభుత్వ శక్తికి కూడా ఒక పరిమితి అంటూ ఉంటుంది. ఉత్సాహం వల్లనో, అత్యాశ వల్లనో అయినకాడికి బాధ్యతలను పెత్తిన వేసుకోవటం, కార్యక్రమాలను చేపట్టడం జరిగితే, వ్యక్తి వలెనే ప్రభుత్వం కూడా ఇబ్బందుల పాలుకాక తప్పదు. భారత దేశంలో గత కొంత కాలంగా వామపక్ష నినాదాలకు మంచి ప్రాచుర్యం రావటంతో, వివిధ రాజకీయపక్షాలు పోటాపోటీలు పడి బలహీన వర్గాలు అని పిలువబడుతున్న వాటి సముద్ధరణకు ముందు వెనుకలు ఆలోచించకుండా కార్యక్రమాలను ప్రకటించవలసి వస్తోంది. ఏ రాజకీయపక్షం అధికారంలోకి వచ్చినా వాగ్దానం చేసిన వాటిలో [illegible] కార్య[illegible]లనైనా అమలు చేయడానికి ప్రయత్నించ[illegible]దు. [illegible]కి గాని తాను నెత్తిన వేసుకున్న భారం [illegible]టో ఆ పార్టీకి తెలిసిరాదు. కేంద్ర [illegible] ప్రభుత్వాల ఆర్థిక చక్కులకు ఇది ఒక కారణం అంటే సత్యదూరం కాదు. కాగా రాజ్యాంగాన్ని అనుసరించి రాష్ట్రాలకు బాధ్యతలు అధికంగా ఉన్నా, కేంద్రానికి ఉన్నంతగా ఆర్థిక వనరులు లేవు. కేంద్రం వసూలుచేసే ఎక్సైజ్, ఆదాయపు పన్నులలో ఆర్థిక విచారణ సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రాలకు వాటా లభించినా రాష్ట్ర ప్రభుత్వాలు అసంతృప్తిని వ్యక్తంచేస్తూనే ఉన్నాయి. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ అసంతృప్తి బయటకు పొక్కకపోయినా, వేరు వేరు పార్టీలు అధికారంలోకి వచ్చినప్పుడు పరస్పర ఆరోపణలు విమర్శలు బాహాటంగానే వెలువడుతున్నాయి. కేంద్ర-రాష్ట్ర సంబంధాలను సమీక్షించి, పునర్నిర్ణయించాలన్న వాదం పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో కాంగ్రెసేతర పార్టీల ప్రభుత్వాలు పనిచేయటం మొదలు పెట్టిన తరువాత ప్రారంభమై, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో ఇటీవల తెలుగుదేశం, జనతా పార్టీల ప్రభుత్వాలు ఏర్పడిన అనంతరం బలపడింది. ఆలస్యంచేస్తే పరిస్థితి చేయిదాటిపోవచ్చున్న ఆదుర్దాతో ఈ విషయాన్ని పరిశీలించేందుకు కేంద్రం సర్కారియా సంఘాన్ని నియమించిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉండగా సిమెంటు, వనస్పతి, మందులు, కాగితం, పెట్రోలియం ఉత్పత్తులపై రాష్ట్రాలు వసూలు చేస్తున్న అమ్మకం పన్ను స్థానే కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి వీలుగా రాష్ట్రాల జాబితా నుంచి ఆ సరుకులను తొలగించే ప్రతిపాదన కేంద్రం పరిశీలనలో ఉన్నదన్న వార్త వెలువడింది. రాష్ట్రాలకు ఉన్న పరిమితమైన వనరులలో అమ్మకం పన్ను ముఖ్యమైనది. ఈ పన్ను విధించే సరుకుల జాబితా నుంచి కొన్నిటిని తొలగించుటవల్ల రాష్ట్రాల ఆదాయాలు తగ్గుతాయి కాబట్టి ఆ ప్రతిపాదనను అవి ఆమోదించక పోవటం సహజమే. ఎక్సైజ్ సుంకం ద్వారా కేంద్రానికి వచ్చే ఆదాయంలో 40 శాతం మాత్రమే రాష్ట్రాలకు పంపిణీ అవుతుంది. కాబట్టి, ఈ ప్రతిపాదనవల్ల రాష్ట్రాలు బాగా నష్టపోతాయనీ, తాము దీనిని వ్యతిరేకించగలమనీ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. భాస్కరరావు మంగళవారంనాడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు. చక్కెర, పొగాకు, వస్త్రాలు—వీటిని ఇదివరకే రాష్ట్రాల జాబితా నుంచి తొలగించి కేంద్రం ఎక్సైజ్ సుంకం విధిస్తోంది. ఆదాయపు పన్నుపై విధిస్తున్న సర్ఛార్జీ పూర్తిగా కేంద్రానికే లభిస్తోంది. ఒకవంక ప్రజారోగ్యం, విద్య, శాంతిభద్రతల పరిరక్షణవంటి భారీ ఖర్చుతోకూడిన కార్యక్రమాలను, విధులను నిర్వహించవలసిరావటం, వాటికితోడు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి కొంతైనా ప్రయత్నం తప్పనిసరిగా చేయవలసిరావటంతో రాష్ట్ర ప్రభుత్వాల పని అడకత్తెరలో పడినట్లు ఉంటోంది. కేంద్రానికీ – రాష్ట్రాలకీ మధ్య వైషమ్యాలు పెరగడానికి ఇది తోడ్పడుతుందనటంలో సందేహంలేదు. పంజాబ్, అస్సాంలలో పరిణామాలవల్ల దేశభద్రతకు ముప్పు ఏర్పడిన ప్రస్తుత సమయంలో కేంద్ర-రాష్ట్ర సంబంధాల సమస్యని సామరస్యంతో పరిష్కరించుకొనటం ఎంతైనా అవసరం.

మగవారికి జీతా లెందుకు ఎక్కువ వుండాలి?

స్త్రీ పురుషుల మధ్య నిష్కర్షూపే రంగాలకేగాక ప్రత్యక్షంగా మహిళా లెక్చరరుకు, పురుష లెక్చరరుకు ఒకటే జీతపు స్కేలు మరి! మహిళా ఐ.ఎ.ఎస్. ఇతర, కేంద్ర, రాష్ట్ర సర్వీసులకు పురుష ఐ. ఎ. యస్.కు కూడా ఒకటే జీతపు స్కేలు! నిష్కర్షూపే రంగాలలో ఆ నిష్కర్షకు ఆధారాలేమిటి? ఈ ప్రశ్నకు జవాబివ్వ ప్రయత్నం ఈ చిన్న వ్యాస ముఖ్యోద్దేశం.

సంతృప్తికరమైన వేతన సిద్ధాంతం లేదన్నది ఆర్థిక వేత్తలకు తెలిసిన వాస్తవమే. కార్మిక సమస్యలు జటిలమూ క్లిష్టమూ అవడానికి, పారిశ్రామిక సత్సంబంధాలు నెలకొనడానికి అడ్డంకు లేర్పడ్డానికి దత్తా సామంత్ వంటి సామ్యవాద పారిశ్రామిక సంఘ నాయకులు యజమానులను ఒక వూపు వూపి విజయంసాధించేందుకు ఆర్థికశాస్త్రంలో సైన చెప్పిన "ఫాలీ" కొంతవరకూ కారణ మవడం అసమంజసం కాదు. వేతనంలానే బోనస్ తదితర ప్రతిఫలాలకు సంబంధించి కూడా శాస్త్రీయ మాత్రాల రూపొందన జరగక పోవడం యాజమాన్య—పారిశ్రామిక "వర్గ" సమస్యలు, విరోధిత, వివాదాలు శాశ్వత ప్రాతిపదిక స్వభావాన్ని పొందడానికి కారణమవుతున్నాయి. పారిశ్రామిక శాంతి ఒప్పందాలు, రాజీలు అశాశ్వతమవుతున్నాయి, స్వల్ప కాలిక సంబంధాలను అవి సాధ్యం చేయగలుగుతున్నాయి.

"దోపిడి" అనే భావన మార్క్స్ తన ఆర్థిక సిద్ధాంతంలో ప్రవేశ పెట్టాడు. స్థూలంగా శ్రామికుడికి "రావలసిన" దానికంటే "తక్కువ" వేతనంగా చెల్లింపబడితే "దోపిడి" జరుగుతున్నట్టవుతుంది. ప్రాథమిక దోపిడి భావన అర్థం. ఒకయూనిపర్టీటీ ప్రొఫెసర్, ఒక సర్జాలో సర్జన్, ఒకవ్యక్తి సంపాదకుడు, ఒక ఎం.ఎల్.ఏ. ఒక మంత్రివుంగవుడు, ఒక కలెక్టరు (ఐ. ఎ. యస్.) వీరి ఉపాంత ఉత్పత్తి ఎంత? వారి జీతపు స్కేళ్లు ఆర్థిక శాస్త్ర ఉపాంత ఉత్పాదిత వేతన సిద్ధాంతం ప్రకారం నిర్ణయించ బడ్డాయా? మొదటి ప్రశ్నకు జవాబు ఉందని నేనను కోను! రెండవ ప్రశ్నకు "లేదు" అని కుండ బద్దలు కొట్టినట్లు ఖచ్చితంగా చెప్పగలను. ఒక మహిళా ఆర్థిక వేత్త విషయాన్ని చాలా క్లుప్తంగా చెప్పింది. ఆమె ఆంగ్ల ఆర్థిక వేత్త, పేరు మిసెస్ జోన్ రాబిన్‌సన్. "విశ్వవిద్యాలయ ఆచార్యుల జీతపు స్కేళ్ళు (వివిధ దేశాల్లో) ప్రస్తుతస్థాయిల్లో ఎందుకున్నాయంటే 'సంఘం' వాటిని సమంజసమైనవని భావించింది కాబట్టి" అంటుంది మిస్ జోన్ రాబిన్‌సన్. పై వాక్యంలో "విశ్వవిద్యాలయ ఆచార్యులు" అన్న ఎదాలస్థానే పారకులు ఇంకే వృత్తిని పెట్టినా వాక్యం అర్థం మారదు.

అంటే వేతన రేట్లు ప్రాథమికంగా నిర్ణయింపబడేది ఆర్థికేతర కారకాల వలనన్నది పై వివరణ తెలియజేస్తుంది. ఆచారం, సంప్రదాయం, వివిధ వృత్తులకు సంబంధించి సంఘం అనుసరించే శ్రేణి (రాంకింగ్), వివిధ వృత్తులవారి వివిధ అవసరాల గురించి నమ్మకాలు, ఇత్యాది సాంఘిక మనస్తత్త్వ ఆచార అంశాలు సాపేక్ష వేతన జీత స్కేళ్ల నిర్ణయాలలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. అంటే ఆర్థిక కారకాల పాత్ర ఏమీ ఉండదని కాదు. అవి వేతన జీతాల పరిమితులను నిర్ణయిస్తాయి. ఈ పరిమితులను మేరమాడే శక్తి ద్వారానో రాజకీయ శక్తి ఆధారంగానో అతిక్రమిస్తే ద్రవ్యోల్బణం వంటి స్థూల ఆర్థిక "జబ్బు"లకు ఆర్థిక వ్యవస్థ గురవడం జరుగుతుంది. ఒక సంస్థ పరంగా చూస్తే ఆ సంస్థ వస్థాలకు గురవుతూ చివర మూత పడుతుంది. స్థూలంగా కారణాలు ఉత్పత్తికి చేసిన కంట్రిబ్యూషన్‌కు వాటి ప్రతిఫల రేట్లకు సంబంధం ఉంటుందని, ఉండాలని చెప్పేది ఆర్థిక శాస్త్ర మౌలికం. ఆ సంబంధం పడలిపోతే అత్యధిక దోపిడీ రేటు అక్రమ లాభార్జనలు, శోదా సంస్థలుదివాలాతియ్యటం జరుగుతుంది.

ఇది వేతన వేతనేతర వృత్తి ఫలాలకు సంబంధించి సాధారణ అంశాల చర్చ. ఇక స్త్రీల వేతన రేట్లు పురుషుల వేతన రేట్ల కంటే కొన్ని రంగాలలో తక్కువ ఉండడానికి కారణాలు ఆచారం అలవాటు, ఏది న్యాయమైన ప్రతిఫలం అన్న అంశాన్ని గురించి స్థిరపడి ఆచరించ బడుతున్న నమ్మకాలు ప్రముఖ కారణాలని చెప్పుకోవచ్చు. సంఘాలలో పురుష ఆధిక్యత ప్రాథమిక కారణం. స్త్రీకంటె పురుషుడు శారీరకంగా మానసికంగా బలవంతుడు, సమర్థుడు అన్న "నమ్మకం" కాలక్రమంలో బాగా ప్రజల్లో నాటుకుపోవడం వేతన తేడాల వెనుక మండే ప్రాథమిక కారకం. చక్రేయతర్కం అని ఒకటుంది. స్త్రీకి తక్కువ వేతనం కాబట్టే స్త్రీ ఉపాంత ఉత్పాదితం పురుషుడి కంటే తక్కువ ఉంటుందన్న వాదనలో ఈ చక్రేయతర్కం ఉంది.

ఈ స్త్రీ పురుష వేతన తేడాలు సర్వకారికం (గతాన్ని ప్రస్తుతాన్ని దృష్టిలో ఉంచుకుంటే) అంతర్జాతీయం. ఈ మధ్య కార్మికుల్లానే స్త్రీలు కూడా సంఘటితమయి సమాన హక్కులకోసం సమాన వ్రతిఫలాలకోసం పోరాడుతున్నారు. క్రమ మార్కెటు లోని వివక్షణతోలగింపబడాలని ఉద్యమాల్ని నిర్వహిస్తున్నారు "ఆడ కూలికి ఏడు రూపాయలు, మగ కూలికి (అదే పని చేసినందుకు) పది రూపాయలు, బాల కూలికి ఐదు రూపాయలు!"లాంటి నిష్పత్తులు అన్యాయాలని, సమాన పనికి లింగ భేదాలతో పని లేకుండా సమాన వేతనాలు ఇవ్వబడేట్లు మాడాలని ఈ సంఘటిత మహిళాశక్తి ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన జరిపి తేనే తప్ప వివక్ష నడుపి పోదు.

సంఘటిత రంగంలో చాలా భాగాల్లో ఈ తేడాలు లేకపోవడం ఆశకు ఆధారం, మార్పు మంచి దిశలో వస్తుందన్న నమ్మకానికి ఆధారం. భారత దేశంలో ముఖ్యంగా వ్యవసాయ రంగంలో కట్టడం రంగంలో చిన్న పెద్ద పారిశ్రామిక రంగాలలో ప్లాంటేషన్ తదితర ప్రాథమిక రంగ అనుబంధ రంగాలలో స్త్రీ పురుష వేతన తేడాలు ప్రముఖంగా ఉంటూ వస్తున్నాయి. శ్రామిక విధానాల ద్వారా ఈ వివక్షణను రూపు మాపడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యం.

—డా. వి. లక్ష్మణరావు

శ్రమజీవులకై శ్రామిక విద్యాపీఠం

మన దేశంలో నేడు ఉన్నత చదువులు అభ్యసించిన వారికే ఉద్యోగాలు దొరకడం లేదు. ఆటువంటి స్థితిలో చాలా తక్కువగా చదువుకొన్న వారికి, నామ మాత్రంగా చదువుకొన్నవారికి ఉద్యోగాలు దొరకడం పూహించలేనిది. తక్కువ ఆదాయం గల కార్మికులు, ఉద్యోగస్తుల జీవన వ్యయం పెరిగిపోవుటంచేత కుటుంబాలను అతికష్టంగా నిర్వహిస్తున్నారు.

కనుక చదువుకున్న నిరుద్యోగులకు స్వయంఉపాధి, కార్మికులు, ఉద్యోగస్తులు విరామ సమయాలలో కొన్ని ఉపయోగకర వృత్తులలో నైపుణ్యం సంపాదించి కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకోవడానికి కృషి చేసుకోవడానికి వీలుగా వివిధ వృత్తులలో శిక్షణ కార్యక్రమాలనుసంధించడానికి 1979లో గుంటూరులో 'శ్రామిక విద్యా పీఠం' వెలకొల్పారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆర్థిక సహకారంతో, రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖచే ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా స్థాపించి వివిధ వృత్తులు చేయు కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు బహుముఖ వయోజన విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఈ విద్యాపీఠం పరిధిలో గుంటూరు, విజయవాడ, తెనాలి, ఎంగళగిరి, చిలకలూరిపేట పట్టణాలు ఉన్నవి. రాష్ట్ర విద్యాశాఖామంత్రి అధ్యక్షులుగాగల నిర్వహణ కమిటీలో సాలిన రు. 2.2 లక్షల 20వేలవరకూ గ్రాంటు పొందుతున్నది. కేవలం శిక్షణా కార్యక్రమాలేగాక, వివిధ కార్మికుల కాలనీలలో విద్య, వివేద సంబంధం ఫిల్మ్‌లతో సినిమా ప్రదర్శన కూడా నిర్వహిస్తున్నారు.

విద్యాపీఠం నిర్వహిస్తున్న శిక్షణా తరగతులలో రేడియో, వాచ్, రెఫ్రిజిరేటర్, మ్యాటర్, టెలివిజన్ వంటి సొంతవిడి నేర్పుతున్నారు. వర్క్‌షాప్ ఎక్సిర్సు, బ్లూ ప్రింటు రెడింగ్, ఇంటిలోని విద్యుత్‌సామాగ్రి రిపేరింగ్, ఆఫీసు నిర్వహణ, హౌటల్ నిర్వహణ, సర్జ—ప్యాంటు బట్టా కట్టింగ్. విద్యుత్ మోటారు వైండింగ్, ఎంబాయిడరీ, గ్యాస్ స్టవ్ రిపేరింగ్ దర్జీలంగలలో కూడా శిక్షణ యిస్తున్నారు.

కుట్టుమెషిన్‌రిపేరింగ్, డ్రాయింగ్, కలర్ పెయింటింగ్, సబ్బుల తయారీ, ప్రింటింగ్, బేకరీపదార్థాలతయారీ, విద్యుత్, ఆర్క్‌వెల్డింగ్, ఫ్యాబ్రిక్‌పెయింటింగ్, కుట్టుపని, ప్లాస్టిక్‌కైరులఅల్లకం, ఫోటోగ్రఫీ, బుక్ బైండింగ్, ఎంబ్రాయిడరీ, కోళ్ళ పెంపకం వంటి వృత్తులలో గూడా శిక్షణ కల్పిస్తున్నారు.

ఆ యా వృత్తులలో నైపుణ్యం కలవారిని సంప్రదించి, వారి సలహా మేరకు ఈ కార్యక్రమాలను ఒక వారం నుండి మూడు నెలల వరకు వ్యవధిని నిర్ణయించారు. ఈ వ్యవధిలో సాధ్యమైనంత వరకు వారిని ఆ వృత్తికి పరిచయం చేయడం—ముఖ్యాంశాలను చెప్పి, చేసి చూపించడం, వారితో చేయించడం జరుగుతుంది. ఇంకా బాగా నేర్చుకోవాలంటే తరువాత అడ్వాన్స్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ఈ శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనే వారి అనుకూలతను బట్టి సమయం నిర్ణయిస్తారు. విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, కార్మికులకు [illegible] చదువులు, [illegible] గాలు చూసుకొంటూ [illegible] సాధారణంగా సాయం వేళలో నిర్వహిస్తుంటారు. ఏ కార్యక్రమంలోనయినా 10 మంది తక్కువ గాకుండా ఆసక్తి చూపినట్లయితే కార్యక్రమాలు అధికారి శ్రీ జి. రాజ శేఖరరెడ్డి చెప్పారు.

— చలసాని నరేంద్ర

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

43 వ సర్గ

తపనేన గజస్కంధం
రాక్షసేన మహాబలః
నికుంభేన మహాతేజాః
నీలోపి సమయుధ్యత 9

తపనుడు అనే రాక్షసునకూ, మహాబలుడైన గజుడనే వానరునకూ ద్వంద్వ యుద్ధం సిద్ధమయింది. అలాగే సర్వసేనాపతి నీలునకూ నికుంభుడనే వీర రాక్షసునకూ నువ్వా నేనా అన్నట్టు జరుగుతూంది యుద్ధం.

వానరేంద్రస్తు సుగ్రీవః
ప్రఘసేన సమాగతః
సంగత స్సమరే శ్రీమాన్
విరూపాక్షేణ లక్ష్మణః 10

వానరరాజు సుగ్రీవుడూ ప్రఘసుడనే రాక్షసవీరుడూ తలపడ్డారు. అలాగే లక్ష్మణుడు, విరూపాక్షుడు ఎదురెదురయ్యారు.

అగ్నికేతు స్సుదుర్ధర్షో
రశ్మికేతుశ్చ రాక్షసః
సుప్తఘ్నో యజ్ఞకోపశ్చ
రామేణ సహసంగతాః

అగ్నికేతుడు, సుదుర్ధర్షుడు (రాని పరాక్రమంకలవాడు) వాడికి సమానుడు రశ్మికేతుడు. అలాటి వాడే సుప్తఘ్నుడు అనేరాక్షసుడు. వాడికి అన్నిసాటి యజ్ఞకోపుడు. ఈ నలుగురూ రామునితో యుద్ధం చెయ్యసాగినారు.

వజ్రముష్టిశ్చ మైందేన
ద్వివిదేన శరప్రభః
రాక్షసాభ్యాం సుఘోరాభ్యాం
కపిముఖ్యే సమాగతే 11

వానరులలో ప్రముఖులని పేరుబొందిన మైందద్వివిదులతో ఘోరకర్ములైన రాక్షసవీరులు వజ్రముష్టి, అశనిప్రభుడు అనే వారిద్దరున్నూ సమఉజ్జిగా చేతులు కిలిపారు.

(సశేషం)

దినఫలం

6-5-1983 శుక్రవారం
శక సం. 1905 – వైశాఖం – 16

★ మేషం : ఎలాగో ధనం చేతికందుతుంది. ముఖ్యులెవ్వరో ఇంటికి రానున్నారు. ఆరోగ్యంలో లోపంరాదు. వ్యాపారం చేసేవారికి సర్వానుకూల దినం.

★ వృషభం : అనుకునేదొకటి, అయినదొకటిగా జరుగుతుంది. దూరప్రాంతాలకు పయనించే అవకాశాలు చాలా మందికి ఉంటాయి.

★ మిథునం : సుఖశాంతులకు లోపం లేదు. గృహసంబంధమైన వ్యవహారాలు సులభంగా పరిష్కారం కాగలవు. వ్యాపారసంబంధంగా యిబ్బంది ఏదో సంభవం.

★ కర్కాటం : ఉద్యోగప్రయత్నాలు చాలమందికి సుకరంగా నెరవేరుతాయి. దాయాదివర్గంతో తగాదా తంటాలుంటాయి.

★ సింహం : సులభంగా ఒకానొక వ్యవహారం నెరవెరుతుంది. అధికార వర్గంతో జాగ్రత్త.

★ కన్య : సాధారణంగా జరిగే వ్యాపారానికి అంతరాయాలుంటాయి. ధనాదాయానికి కూడా అంతరాయం రావచ్చు. అనవసరమైన వ్యవహారం ఉండవచ్చు.

★ తుల : చేతికి అందవలసిన పైకం అందటం అవసరాలు గడవడం, వాహనం కొనుగోలు చేయగలగడం గమనించవస్తున్నాడు.

★ వృశ్చికం : వృత్తి, ఉద్యోగాలంటే పెంపు కనిపిస్తుంది. కొందరకు మాత్రం నోద్యోగాలు సంప్రాప్తం అగుటకు ఆరోగ్యలోపం లేదు.

★ ధనుస్సు : అధికారవర్గం మూలాన మేలే జరుగుతుందని గ్రహించి మెలగాలి. కొందరకు ప్రయాణం చెప్పదగిన అవకాశమున్నది.

* మకరం : బంధువులకొరకు బాగా శ్రమించవలసిన అవసరం ఏర్పడుతుంది. శ్రద్ధగా వ్యాపారరంగాన వ్యవహరించటం ఎంతైనా అవసరం.

* కుంభం : నూతన మిత్రులు చేరతారు. నూతన విషయాలు తెలుసుకొంటారు. ఉద్యోగ[illegible] ప్రయత్నాలు ఫలవ[illegible]

* మీన[illegible] వ్యవహారరీత్యా ఎంతో జాగ్రత్తగా సంచరిస్తే అంతా మేలు గ్రహింగాలి.

విద్వాన్‌కోటనత్యరంగయ్యశాస్త్రి

రేఖలు

రాముడు, మనమే!

ఆర్యా, రామజ్జి సంపూర్ణ ఆదర్శ మానవుడిగా ప్రేమించే వాళ్ళున్నారు. పరంధాముడిగా ఉపాసించే వారున్నారు. ఆనాటి ఆర్య, ఆస్తిపర, పాలక వర్గాల అగ్రేసర, క్షత్రియ "ప్రభువనీ", పురుషాధిక్యాహంకార పూరితుడనీ, ద్వేషించే మాలాటి వారూ ఉన్నారు.

మన దోపిడీ వ్యవస్థలో రామ "చింతన" దేశంలో పెరిగి పోతుందే కాని తరిగిపోదని ఏపాటి ఇంగిత జ్ఞానం ఉన్నవాడికైనా తెలియక పోదు.

భౌత్విక దృక్కోణం నుండి పరిశీలిస్తే మనం రామజ్జి ద్వేషించవలసిరాకపోతే మన "ఆత్మారాముడే" కాని ఒక నాటి అయోధ్యాపాలకుడుమాత్రమే కాదని కూడా గ్రహించి, అవగాహన చేసికొనగలుగుతాం.

రామాయణ రహస్యార్థాన్ని బట్టి మనకొక సంగతి బోధపడుతుంది.

సొంత ఆస్తిని సమాజపరం చేసే సమాజ శ్రేయస్సే తన శ్రేయస్సనీ వ్యక్తి భావించగల సోషలిస్టు దేశాలలోనే రామరాజ్యానికి ఆస్కారం ఉంది కాని; సోమరి ఆస్తిపరుల దోపిడీ రాజ్యమైన మన సమాజంలో "రాక్షస రావణ రాజ్యాలే" కాని రామరాజ్యాలు ఉండవనీను. ఆస్తిఅందరిదీ కనుక అందరి అనుభవానికీ వచ్చే రోజు కోసం కృషి చేద్దాం.

—ఆకెళ్ళ లక్ష్మయ్య, బ్రిడ్జి రోడ్ శ్రీకాకుళం-532001.

ప్రాథమిక చేనేత సంఘములకు రిబేటు

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ గ్రామములలో చిన్న చిన్న ప్రాథమిక చేనేత సహకార సంఘములకు బట్టలు అమ్మకమునకై ప్రభుత్వము వారు రిబేటు ఇచ్చుట లేదు. మూడు లక్షలకు పైబడి ఉత్పత్తి చేసిన ప్రాథమిక చేనేత సహకార సంఘములకు మాత్రము రిబేటు ఇచ్చుచున్నారు.

ఈ పద్ధతిని కాంగ్రెసుప్రభుత్వము వారు చేనేత చిన్నసంఘములకురిబేటు ఇవ్వకుండా చాలా అన్యాయము చేసిరి. తెలుగు దేశం ప్రభుత్వం వారు బడుగు వర్గాలు చేనేత పారిశ్రామికుల పరిరక్షణకు తెలుగుదేశ ప్రభుత్వము 15 సూత్రముల కార్యక్రమము ప్రకారము, మూడు లక్షలకు లోబడి బట్టలు ఉత్పత్తి చేయుచున్న ప్రాథమిక చిన్న చేనేత సహకార సంఘములకు కూడ రిబేటుఇచ్చుటకు నిర్ణయించి రిబేటు ఇప్పించగలందులకు కోరుచున్నాను.

—యర్ర రామారావు ప్రెసిడెంటు విశాఖపట్నం జిల్లా చేనేత కాంగ్రెస్, పాయకరావు పేట, 531126.

బ్రెడ్డు పంచడం నిలిపితే ?

ఆర్యా, మన ప్రభుత్వం బడి పిల్లలకు పాలు, బ్రెడ్డు ఎంచుటకు గాను కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నది. పాలు, బ్రెడ్డు పంచటం వలన పిల్లలకు గాని వారి కుటుంబాలకు గాని ఏవిధమైన ప్రయోజనం కనిపించలేదు. పైగా పాలు త్రాగి పిల్లలు మరణించారని, కొందరు అనుపత్రులలో చికిత్స పొందుతున్నారని తరచు వార్తలలో వింటూనే ఉన్నాము. ధర్మవరం గ్రామములో బ్రెడ్డుకు గాను నెలకు నలభై వేల రూపాయలు ఖర్చు అవుతున్నది. మా గ్రామములో వంద మంది పిల్లలకు ఒక టీచర్ చొప్పున వున్నారు. వంద మందికి ఒక టీచర్ చెప్పే చదువు ఎలా ఉంటుందో ప్రజలు వూహించ గలరు. కాబట్టి ప్రభుత్వం పాలు, బ్రెడ్డు సరఫరా నిలిపి వేసి టీచర్లు తక్కువగా ఉన్న గ్రామములలో అదనపు టీచర్లను నియమిస్తే నిరుద్యోగ సమస్య కొంత వరకు నిర్మూలించినట్లు, కొన్ని కుటుంబాలకు జీవనోపాధి కల్పించినట్లు దుర్వినియోగ మవుతున్న ధనాన్ని సద్వినియోగము చేసినట్లు అవుతుంది.

—యల్. శ్రీరంగ, గీతానగర్, ధర్మవరం-515671.

కాషాయ వస్త్రాలు రుద్రాక్ష మాలలు

ఆర్యా మన ముఖ్యమంత్రి గారు కాషాయ వస్త్రాలు, రుద్రాక్ష మాలలు ధరించినంత మాత్రాన ఆయనని ప్రజలు సన్యాసిగా పరిగణించగలరని అనుకుంటున్నారేమో. ఈ నటనను కట్టిపెట్టి ప్రజలకు మంచి పనులను తలపెట్టేటట్లయితే అందరూ ప్రభుత్వానికి సహకరిస్తారు. చేయాల్సింది పరిపాలన గానీ "నటన కాదు." చిత్తశుద్ధితో నిస్వార్థమైన సేవ చేస్తే చాలు. 15 సూత్రాల ప్రగతి పథంలో కుటుంబనియంత్రణలేకపోవడం చాలా ఆశ్చర్యాన్ని విచారాన్ని కలిగిస్తోంది.

కటకం భావనారాయణ, పడవల వారి వీధి, ఈపూరుపాలెం 523 166,

అన్యాయమే

ఆర్యా, ఐదు రోజులు తింటే చాలు అంటున్నారు పౌష్టిక ఆహారం లభించేవేతలు. పిల్లలకు ఐదు రోజులు మాత్రమే ఏడేసి రస్కులు ఇస్తున్నారు. వారం రోజులు ఎందుకు ఇవ్వకూడదు ? రస్కులు పంపిణీ చేసేవారికి నెలకు ముప్పయిరూపాయలా! ఇది ప్రభుత్వ వెట్టి చాకిరీ కాదా ? ఉదయం ఆరు గంటల నుండి ఎనిమిదిన్నర వరకు సుమారు 4 వందల మంది పిల్లలకు పంచుకుంటూ రావాలి. మరలా ఎక్కొంట్లు వ్రాయాలి. ఇంత చేస్తే నెలకు ముప్పయి రూపాయలు జీతమా ?

ఇది అన్యాయమే. ప్రభుత్వం వారు ఇది గమనించి వారి జీతముల విషయంలో శ్రద్ధ తీసుకుంటే పని చేసే వారు శ్రద్ధ తీసుకోగలరు.

కాంట్రేగుల ప్రసాదరావు, కుసుమ హార పాన్ షాపు, అగ్గిమట్టీ చెట్టువీధి, అనకాపల్లి.



రు.30 లక్షలు ఖర్చుచేసినా వినుకొండకు నీటి సమస్య

వినుకొండ, మే 5 : 30 లక్షల రూపాయలు ప్రభుత్వ ధనం వినుకొండలో నుంచి నీటి వసతులు కొరకు ఖర్చు చేసినప్పటికి కడుపునిండా నుంచి నీళ్ళు త్రాగడానికి ఇక్కడి ప్రజలు నోచుకోలేదు. నుంచి నీటి కొరకు 30 లక్షలు ఖర్చు చేసినందుకు నవ్వాలో, గుక్కెడు నీళ్ళు త్రాగనీదుకు ఏడవాలో ఇక్కడి ప్రజలకు అర్థంకావడం లేదు. ఈ స్కీములో జరిగిన అవకతవకలు ఇప్పటికైన ప్రభుత్వం గుర్తించి సరుకు పోతే ఈ ఖర్చు చేసిన సొమ్ముంతా గోదిలో పోసిన పన్నీరు కాకతప్పదు. ప్రత్యామ్నాయ నీటి కొరకు ప్రజలు విపరీతంగా బాధపడుతూ "పరమేశా గంగనిడువు"ని ప్రజలు నిత్యం జపిస్తున్నారు.

రిజర్వాయరంగా ఉపయోగించిన శంగర చెరువులో పూడిక ఎక్కువ ఉండుట నీరు ఎక్కువ నిల్వలేదు. చెరువులోని భాగం చవిటిభూమి కావడంతో పోసిన కృష్ణ నీరు కూడా కలుషితంగా తయారు బంకబంకగా ఉండి త్రాగడానికి లేకుండా ఉన్నవి. సాగరు కాల్వద్వారా తవుకు నీరు అందించవలసియున్నది. కాలమార్పులో మూసివేయడంతో చెరువుల నుండి నిల్వ ఉన్నీరు సరఫరా చేయవలస్తున్నది.

ఈ ఇబ్బందిని ఎదుర్కొని సింగర చెరువు కట్ట ఎత్తు పెంచాలని చేయ ఎలెనే ఆలకించనట్లు చేస్తున్నారు. చేయడంకాని కట్ట ఎత్తుపెంచి కాని చాలా ఖర్చులో కూడినది. పూర్తి చేయడానికి ఒక ఎండాకాలం అంతా నీటి సరఫరా పట్టడానికి అవ[illegible] రెండు పనులు పూర్తి అవుతనిసీసినప్పటికి చెరువులోనున్న చవుడుభూమార్చ లేరు. చవుడు ఉన్నంతకాలం నీరంగా రాకతప్పదు.

ఈ రకంగా వృథాగా పెచ్చుమీరిన నిధులు ఖర్చు చేసే బదులు శాశ్వత పద్ధతిగా సింగర చెరువుకు గోదావరిలోనున్న దొండపాడు చెరువు పైపులద్వారా నీరు తీసుకు రావడం. దొండపాడు చెరువు సింగర చెరువుకు ఈ చె

శ్రీ శ్రీ - ఆరుద్ర సంబంధాలు

4—83 తేదీ ఆంధ్రపత్రిక దినప[illegible]లో శ్రీ చలసాని ప్రసాద్‌గారు రాసిన [illegible] చూడిన వీడుట లరుద్రకి అన్నగా [illegible] వాస్తవాలు వెల్లడి చదానికిగాను నేనిది [illegible] వచ్చింది.

శ్రీ చలసానిగారున్న మార్చి 3 వ తేదీన ఆంధ్రపత్రికలో ఆరుద్ర వ్యాసం చదివాక [illegible]ండబట్టలేక ఆ వ్యాసం రాసినట్ట పేర్కొన్నారు.

అంటే ఆరుద్ర రాసినది వ్యాసం కాదు. టి. ఎల్. కాంతారావు గారికి శ్రీశ్రీ ఇచ్చిన ఇంటర్వ్యూలో తనను గురించి శ్రీశ్రీ వెలిబుచ్చిన నిందారోపణలకి ఆరుద్రఇచ్చిన సమాధానం అది! బహుశా ఆ విషయం శ్రీ చలసానిగారు గుర్తించలేదేమో!

నిజానికి ఆరుద్ర గనక ఆ సమాధానం రాసి వుండకపోతే నేనే రాసివుండేవాడినేమో!! ఏమంటే శ్రీశ్రీ తన ఇంటర్వ్యూలో ఆరుద్ర నారాయణబాబుని కాకపట్టేడని అన్నాడు. నారాయణబాబుని కాకా పట్టే కర్మ, గతి ఆరుద్రకి వట్టలేదు. నారాయణబాబే పాతిక, వరక ఆశించి ఆరుద్ర దగ్గరకి వస్తూ వుండేవాడు. సరికదా, ఒక సందర్భంలో నారాయణబాబు తను ఉండడానికి ఆరుద్ర ఇంట్లో, ఆశ్రయం ఇమ్మని అడిగేడు. తనకి వున్న అవకాశ పరిస్థితిని పురస్కరించుకొని ఆరుద్ర నాతో మాట్లాడి నా ఇంట్లో నారాయణ బాబు బస చేసి వుండే ఏర్పాటు చేసేడు. ఇలాంటి బంధు సంబంధమైన, కుటుంబ సంబంధమైన వ్యక్తిగత విషయాలు శ్రీ చలసాని గారితో బాటు ఇంకా అనేకులైన శ్రీశ్రీ అభిమానులకి ఎందరికి తెలుసు?

"ఆ రోజుల్లో శ్రీశ్రీ రాసిన రెండు లేఖలు ఆంధ్రపత్రికలో అచ్చయ్యాయి! అని శ్రీ చలసానిగారు రాసేరు. ఆరుద్ర కూడా తన సమాధానంలో ఆ మాటే రాసేడు. కాదూ పోదూ అంటే అవి ఏ పరిస్థితిలో అచ్చయాయో వివరం రాసేడు. ఆ లేఖలు ప్రచురించమని సంపాదకునికి శ్రీశ్రీ రాసిన లేఖ తీరు గమనిస్తే ఎటువంటి వారికైనా నాడిత్రెళ్తుకొస్తుంది. కానీ నప్పుడయితే శ్రీ శంభూప్రసాద్‌గారు దాన్ని విమర్శించి ఆ లేఖల్ని ప్రచురించేరు. ఇదా ఆంధ్రపత్రిక శ్రీశ్రీకి చేసిన అన్యాయం? ఇదా ఆరుద్ర రాసిన అబద్ధం?

".....అనాటి తమ ఉద్యోగి వండూరి రామమోహనరావుగారి వడిగింది ఆంధ్రపత్రిక యాజమాన్యం అంటూ శ్రీ చలసానిగారు ఏకంగా ఆంధ్రపత్రికనే దూషించేరు. కాని భార్యని భర్త, కొడుకుని తండ్రి ఉద్యోగిని యజమాని సంజాయిషీ అడగడంలోక పహజం. అవి వ్యక్తిగతాలు, వాటిని కూడా శ్రీ చలసానిగారు విస్మరిస్తే ఏం బావుంటుంది?

"శ్రీశ్రీ [illegible] హృదయానికి గాయం [illegible] నాటి ఆంధ్రపత్రిక వారు. [illegible] అని చేసిన ద్రోహం. [illegible] పాలు వుంది' అంటూ శ్రీ చలసానిగారు ఆరుద్రనూ, ఆంధ్రపత్రికనూ కలిపి జనులని నిందించారు.

కాని ఆ రోజుల్లనే కాకుండా అంతకు ముందూ, ఆ తర్వాతా, ఈ నాటికి కూడా ఆంధ్రపత్రిక శ్రీశ్రీని ఎంతో గౌరవిస్తూ వీలైనంతలో ఉపకారం చేస్తూ వుంది! ఆ సంగతి ఎంతమందికి తెలుసు?

ఇక ఆరుద్రకి పాలు వుంది అన్నది పూర్తిగా అబద్ధం! ఏమంటే ఆ రోజుల్లో ఆరుద్ర పూర్తి కమ్యూనిస్టు. ఆ కారణంగానే అంటే ఒక కమ్యూనిస్టుకి అన్నని, ఒకకమ్యూనిస్టుకి మేనల్లుడినికనుక నేనూ కమ్యూనిస్టునే అయి వుంటానన్న భావంతో ఆరోజుల్లో నా ఉద్యోగం పోయే ప్రమాదం కూడా ఏర్పడింది. అటువంటి సమయంలో శ్రీశ్రీకి వంతి చలించినందువల్ల నా ఉద్యోగం గురించి కూడా నేను పట్టించుకోలేదు.

కాగా ఆంధ్రపత్రిక వారు ద్రోహం చేసినందువల్ల శ్రీశ్రీకి వంతి చలించిందని శ్రీ చలసానిగారు భావించేరు. అదే నిజమైతే పాలమాన్ జంక్షన్ మీటింగు జరగడానికి ముందే శ్రీశ్రీకి వంతి చలించాలి. కాని ఆ మీటింగు జరిగాకనే శ్రీశ్రీకి వంతి చలించింది.

'ఆనాటి కమ్యూనిస్టుపార్టీ తగు జాగ్రత్తలు తీసుకొని మరీ మద్రాసు పంపింది అని శ్రీ చలసానిగారు రాసేరు. వాస్తవం. పార్టీ తగిన జాగ్రత్తలు తీసుకొని వుండవచ్చును. తగినంత కట్టుదిట్టంతో మద్రాసుకి పంపే ఏర్పాటు చెయ్యవచ్చును. కాని మద్రాసుకి చేర్చలేదు కదా! స్వయంగా దగ్గరుండి మద్రాసుకి తీసుకు వచ్చింది ఆరుద్రే! ఏమంటే.

అంతకు ముందు రోజున పూరి కెళ్తున్నానని ఆరుద్ర నాతో చెప్పేడు. కమ్యూనిస్టుపథంలో వెళుతున్నాడేమో నమకున్నాను. తర్వాత ఆరుద్ర మద్రాసుకి వచ్చేడు. కాని శ్రీశ్రీకి వంతి చలించినట్టుగా నాతో చెప్పలేదు. శ్రీశ్రీని వాళ్లింట్లో చేర్చి మరీ ఇంటికొచ్చేడు. ఆ మర్నాడు శ్రీశ్రీకి ఒంట్లో బాగు లేదని, వాళ్లింటికెళ్లి అక్కడ వుండమని, ఆ సాయంత్రం తను వస్తానని ఆరుద్ర నాతో చెప్పేడు. శ్రీశ్రీ ఇంటికి వెళ్లేవరకూ అతని వంతి చలించిందన్న విషయం నాకు తెలీదు. ఆ రోజు మధ్యాహ్నం వంతి చలించిన శ్రీశ్రీ ఉద్రేకంతో మాట్లాడుతూ నా పీక కురిపేందుకు సిద్ధపడ్డాడు. ఎలాగో తప్పించుకొని ఆ ఇంటి నుంచి బయటికొచ్చి ఆరుద్రని కలుసుకొని విషయం చెప్పేను. ఆరోజు రాత్రి శ్రీ అనిపెట్టి సాయంతో ఆరుద్ర శ్రీశ్రీని మా ఇంటికి తీసుకొని వచ్చేడు.

అప్పటివరిస్థితుల్లో అనిపెట్టికి, మల్లాది రామకృష్ణ శాస్త్రిగారికి, జల సూత్రం రుక్మిణీనాథ శాస్త్రిగారికి తప్ప బయటివారికి నాలుగో వ్యక్తికి ఈ విషయం తెలియకుండా ఆరుద్ర కట్టుదిట్టం చేసేడు.

ఆ మర్నాడు మల్లాది రామకృష్ణశాస్త్రిగారు చిన్న పిల్లలకి లాల పోసినట్టుగా శ్రీశ్రీకి స్వానం చేయించేరని ఆరుద్ర రాసింది అచ్చి తంగ నిజం. అయిన ఒళ్లు తోమి నీళ్లు పోసిన తర్వాత శ్రీశ్రీకి ఒళ్లు తుడిచి బట్టలు వార్చి ఇల్లు శుభ్రం చేసి అన్నం పెట్టింది నేను. రామకృష్ణశాస్త్రిగారితోమాట్లాడుతూఆపుం అంటున్న శ్రీశ్రీ ఉద్రేకంతో అన్నం వల్లెగిరావాటుచేసి అన్నం విరజిమ్మేడు. ఆ సంఘటన జరిగాకనే రామకృష్ణ శాస్త్రిగారు అప్పత్రిలో చేర్పించడం మంచిదని ఆరుద్రకి సలహాఇచ్చేరు. ఆ తర్వాతనే ధైర్యం సర్వింగ్ హోమ్‌లో చేర్పించడం జరిగింది.

శ్రీ శ్రీ ని మద్రాసుకి తీసుకు వచ్చినది లగాయితు ధైర్యం పర్సింగు హోమ్ నుంచి డిశ్చార్జి అయ్యేక మా ఇంటికి తీసుకొచ్చి తర్వాత వాళ్లింటికి చేర్చే వరకూ ఆ విషయం బయటివారికి (పైచెప్పిన ముగ్గురు మినహా) తెలియకుండా ఆరుద్ర జాగ్రత్తలు తీసుకున్నాడు. ఆ సంగతే ఆరుద్ర రాసేడు. ఇది అబద్ధం ఎలా అవుతుంది?

అయితే ఇదేదో వాస్తవం కాదని శ్రీ శ్రీ ఖండించనూ వచ్చు! శ్రీ శ్రీ అభిమానులు వంత పాడనూ వచ్చు! కాని మతి చలించిన వాడికి ఆ సమయంలో ఏంజరిగిందీ ఎలాతెలుస్తుంది? తెలిస్తే మతి చలించడం ఎలా అవుతుంది? కనుక ఈ విషయం లోకం గ్రహించడం అవసరం!

మరో శ్రీ చలసానిగారి వ్యాసం చదివేక ఏప్రిల్ 16 న ఆంధ్ర పత్రికలో శ్రీ రవి కుమార్‌గారు శ్రీశ్రీని నిందిస్తూ "డబ్బు కోసం ఆశయాలు అమ్ముకొని' దేవుడి మీద గీతాలురాసేడు అనడం బాగులేదు. చిత్రాల్లో సన్నివేశాలు పురస్కరించుకొని నిర్మాతలకోసం ప్రకారం దేవుడిమీద గీతాలు రాసినంతమాత్రాన శ్రీశ్రీ దేవుడ్ని అరాధించినట్లు అవిపించుకోదు. అది వృత్తి ధర్మం. ఆ ధర్మాన్ని పాటించేడు శ్రీశ్రీ. నిజానికిఆ తాలు రాసినా శ్రీశ్రీ చాలా నిర్లిప్తంగా వుంటాడు. అందుకు నిదర్శనంగా శ్రీ చలసానిగారే తమ వ్యాసంలో శ్రీ శ్రీ ని గురించి "రస్యామీద బ్రిటన్, అమెరికాలు చేసే ప్రచారాని కన్నా నామీద ఎక్కువ చెస్తారా? అని చిరుపవ్వు నవ్వాడు అనిరాసేరు

నిజమే! శ్రీశ్రీ అంత నిర్లిప్తంగా వుంటాడు. అది అతని స్వభావం! అందుకు నిదర్శనంగా ఈ మధ్యనే ఒక ప్రముఖ వార పత్రికలో (ఆంధ్రపత్రిక కాదు) ఆరుద్ర పూర్తి పేరు ఏమిటి? అని అడిగిన ప్రశ్నకు "సోమ సుందర శంకర శాస్త్రి" అని శ్రీశ్రీ రాసేడు. ఆరుద్ర పూర్తి పేరు సదాశివ శంకర శాస్త్రి. అయితే ఆరుద్ర పూర్తి పేరు గాని, నా పూర్తి పేరు గాని తెలియనంత నిర్లిప్తత శ్రీశ్రీది! కనుకనే అంతటి నిర్లిప్త స్వభావుడికి వంతి చలించిందే అని మేమంతా కంగారు పడవలసి వచ్చింది.

కాగా శ్రీశ్రీ ఆరుద్రని దూషిస్తూ రాయడం, వాటికి ఆరుద్ర సమాధానాలు ఇవ్వడం గత పది సంవత్సరాల పై చిలుకుగా (శ్రీశ్రీ షష్టిపూర్తి మంచి) జరుగుతూ వస్తువ్వది. అయినా అవి వాళ్ల వ్యక్తిగత విషయాలని నేను ఖాతాల్లో పట్టించుకోలేదు.

కారణం ఏమిటంటే, శ్రీ శ్రీ దేవుడిమీద గీతాలు రాసినా, ఆరుద్రని దూషిస్తూ రాసినా దానికి ప్రేరేపకులు వేరేవున్నారు తప్ప శ్రీశ్రీ సహజంగా రాయాలని ఉద్దేశించినంత నిర్లిప్తుడు! ఆ సంగతి నాకు తెలుసు.

నేటానికిఆరుద్రకంటె ఎక్కువగా శ్రీశ్రీని అభిమానించేవ్యక్తిని నేను. కాబట్టి దేశ దేశాల నాయకులు కూడా 'చర్చలద్వారా పరస్పర అవగాహన కుదుర్చుకోవాలి తప్ప ఇతరుల జోక్యం ఉండకూడ"దన్న మాత్రాన్నిఅవలంభిస్తున్న నేటి కాలంలో శ్రీశ్రీ రాసే ఇటువంటివ్యక్తిగత విషయాలు, కుటుంబ సంబంధ బంధు సంబంధ విషయాలు పురస్కరించుకొని ఇతరులెవ్వరూ జోక్యం చేసుకొని రాయవద్దని మనవి చేస్తున్నాను.

అదే విధంగా మహా కవిగా ఆరుద్ర రచనల్లో ఉండే లొసుగుల్ని విమర్శించడం తప్ప కుటుంబ సంబంధ వ్యక్తిగతవిషయాలు రాయడానికి నేనూ గీతం పాడి నమో కవిగా మారిన హుందాతనంతోకూడిన రచనలు చెయ్యమని శ్రీశ్రీకి విజ్ఞప్తి చేస్తూ ఇంతతో విరమిస్తున్న శ్రీశ్రీయే పేరు పెట్టిన.

—'అవ్వారుద్ర' బి.ఎస్.శాస్త్రి



పశ్చిమ జర్మనీ మ్యూనిచ్‌లోని బవేరియా రాష్ట్ర ప్రభుత్వ గ్రంథాలయాన్ని 1558లో స్థాపించారు. దీనిలో ప్రాచీన గ్రంథాలు, వ్రాతప్రతులు 1,30,000 ఉన్నాయి. ఈ ప్రాచీన గ్రంథాలను రెండు విభాగాలుగా విభజించారు. ఇందులో 70,000 గ్రంథాలు మొరాకో, ట్యునీషియా, ఈజిప్టు, ఇస్రాయెల్, సౌదీ అరేబియాలకు చెందినవి. భారతదేశం, బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంక, బర్మా, మలేసియా, ఇండోనేసియా, టిబెట్, చైనా, కొరియా, జపాను, ఫిలిప్పైన్స్ దేశాల గ్రంథాలు 60,000 ఉన్నాయి.

పశ్చిమ జర్మనీలో సాహిత్య పరిశోధనకోసం ఈ గ్రంథాలయం తోడ్పడుతున్నది. (గ్లోబల్)

ప్రొద్దుటూరు ఆసుపత్రి సదుపాయాలు తక్కువ రోగుల సంఖ్య ఎక్కువ....

ప్రభుత్వ వైద్యశాల
సూపరింటెండెంట్
డా. వెంకట్రామారెడ్డి ఎం.ఎస్.

పంటి పరీక్ష చేస్తున్న
డెంటల్ సర్జన్
డా. రామమోహనరెడ్డి

కడప జిల్లాలోని ప్రొద్దుటూరు కొక ప్రత్యేకత ఉంది. బనాభా దాదాపు 1.25 లక్షలు. వ్రమఖ వ్యాపార కేంద్రము. బంగారు వ్యాపారానికి, బట్టల వ్యాపారాని కిది ముఖ్యమైన పట్టణము.

ఇంత పెద్ద పట్టణానికో చిన్న ప్రభుత్వ హస్పిటల్ ఉంది. ఇందులో ఇద్దరు మగ డాక్టర్లు, యిద్దరు ఆడ డాక్టర్లు ఒకదంత వైద్యుడు ఉన్నారు.

ప్రతి దినము ఉదయం 8 గంటల నుండి 12 గం. వరకు, సాయంకాలము 4 నుండి 6 వరకు పనిచేస్తుంటారీ డాక్టర్లు, నర్సులు యితర సిబ్బంది. ఉదయం 9 గంట లయ్యే సరికి హాస్పిటల్ ఆవరణమంతా రోగులతో నిండి వుంటుంది. ప్రతిదినము కనీసము 400 నుండి 450 మంది దాకా చికిత్కకై వస్తారీ హాస్పిటల్‌కు. ఆరు గంటల కాలంలో అంటే 360 నిముషాల్లో 400 మందిని పరీక్షించాలి. 'ఫిస్‌కిష్టన్' యిద్దరు డాక్టర్లు. పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకమైన 'క్యూ'లు వుంటాయి. కొందరు రోగుల్ని పరీక్షించడానికి కొంచెము ఆలస్య మవుతుంది. దీంతో వెనుకనున్నవారు మందుమ్ము వారిని కసురుకోవడము, విసుక్కోవడము జరుగుతుంది.

అందరికి 'ఇంజక్షన్ విధిగా యివ్వవలసిందే. అవసరమైనా లేకపోయినా. ఇంజక్షన్ తీసుకోకపోతే వ్యాధి కలుగు కాదని అనేకమంది నమ్మకము. అందుకే డాక్టర్లను అడిగి మరీ వ్రాయించుకుంటారు యింజక్షనులు.

ఈ వైద్యశాలలో 'కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకై ఎప్పుడూ సదుపాయము వుంది. వెట్నెట్టే వార్డు ఎప్పుడూ కిటకిటలాడుతూ వుంటుంది. అత్యవసరమైన కేసుల చూడడానికి అన్ని వేళలా సదుపాయం ఉంది. ప్రతి గురువారం చిన్న పిల్లలకు రోగనిరోధక అవుషధాలు యిచ్చే ఏర్పాట్లు, ప్రతి మంగళవారం గర్భిణి స్త్రీలను పరీక్షించే వభకము, ప్రతిదినము కుటుంబ సంక్షేమ కార్యక్రమాల యేర్పాట్లే కాక దంత పరీక్ష, రక్త పరీక్ష, రోగ నిర్ణయ పరీక్షలు చెయ్యడానికి ప్రత్యేక మైన ఏర్పాట్లున్నాయి.

ప్రభుత్వ వైద్య శాలలంటే ప్రజల కెందుకో చాల చిన్న చూపు వుంది. అనేక మంది రోగులు రోగ మేదయినా మొదట వెళ్లేది ప్రయివేటు డాక్టర్లదగ్గరకు. క్వాలిఫైడ్ ప్రయివేటు డాక్టర్ల దగ్గర ఫీజుఎక్కువగా ఉంటుంది. కాబట్టి క్వాలిఫికేషన్ లేని వారి దగ్గరకు సెల్ఫ్ స్టయిల్ డాక్టర్ దగ్గరకు వెళతారు. అక్కడ ఏరి వోపిక. డబ్బు పారించి పోతుంది. మరి డబ్బు కిట్టలేని పరిస్థితులోనే ప్రత్యక్షమయ్యేది ప్రభుత్వ వైద్యశాలే. అప్పటికే రోగం బాగా ముదిరి వుంటుంది. కాని గవర్నమెంటు డాక్టర్లు తనను సరిగా చూడడము లేదని కంప్లెయింటు చేస్తారు. సుందెజబ్బు మొదలయిన రోగాలను రోగుల పరిస్థితి విమర్శిస్తే దానికి బాధ్యత డాక్టరే అంటారు. సగానికి పైగా రోగులు అసలు తాము ముందు డాక్టరు వద్దకు వెళ్లిన విషయమే చెప్పరు. ఆ కేసు రిపోర్టు అసలే ఇవ్వరు. కాబట్టి ప్రభుత్వ హాస్పిటల్లో పరీక్షలు మళ్లీ మొదలవుతాయి. రోగికి విసుగు పుడుతుంది. అయినా వెనుకటి చరిత్ర చెప్పడు. ఇక్కడే డాక్టర్లకి సమస్య తెదురవుతుంటాయి. ఏదయినా ప్రమాదం జరిగితే దానికంతా బాధ్యత ప్రభుత్వ డాక్టర్లదే నవడము పరిపాటయి పోయింది.

ప్రమాదవశాత్తు రోగి మరణిస్తే దానికి గవర్నమెంట్ డాక్టర్ నిర్లక్ష్య వైఖరే కారణమంటూ వింతగా చెప్పుకుంటారు. అదే యేడయినా 'ప్రయివేటు నర్సింగ్ హోమ్‌లో ప్రమాద వశాత్తు మరణిస్తే ఎవరి కేమి సంబంధము లేనట్లు వట్టించుకోరు.

ప్రభుత్వమువారు అందించే మందులు తక్కువగా వుంటాయి. అవి అందరకు వాడితే ఒక నెలకంటే ఎక్కువ రావు. అట వంటి పరిస్థితిలో డాక్టర్లు యేవైనా 'టానిక్కు'లు వాసి యిస్తే అవి మీరే యివ్వమని బలవంతము చేస్తారు.

కాన్పుల విభాగములో 'మంచాలన్నీ' నిండిపోతాయి. ఒక్కొక్కచూరు. ఎమర్జెన్సీకేసు వస్తే వరండాలో యేర్పాటు చేశారనుకోండి. ఇక అక్కడనుండి ప్రారంభమవుతుంది డాక్టరు రామయోగయ్య

'క్యూ'లో నున్న రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ రామయోగయ్య



నిర్విరామంగా ఇంజక్షన్లు యిస్తున్న నర్సులు

కదిరి గ్రామీణ విద్యుత్

కదిరి, మే 5 : కదిరి తూర్పు, పడమర విద్యుత్ సహకారసంఘాల డైరెక్టర్ల మండలుల అనంతపురం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో అధికార బాధ్యతలు స్వీకరించాయి.

గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల ఏర్పాటుకుసంబంధించిన ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ ఆమోదించిన ఫలితంగా ఈ రెండు సహకార సంఘాలూ ఏర్పడ్డాయి.

ఈ రెండింటికీ జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజల్ చటర్జీ అధ్యక్షురాలిగా అనంతపురం, జిల్లా సహకార అధికారి, మానేజింగ్ డైరెక్టర్‌గా డైరెక్టగా జిల్లా వ్యవసాయ బాయంట్ డైరెక్టర్, జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్, కదిరి విద్యుచ్ఛక్తి డివిజనల్ ఇంజనీరు, గ్రామీణ విద్యుదీకరణ చీఫ్ ప్రాజక్ట్ మేనేజర్, రాష్ట్ర సహకార కేంద్ర వ్యవసాయాభివృద్ధి బ్యాంకు (అనంతపురం) డైరెక్టర్లుగా వుంటారు.

కదిరి తూర్పు సమితిలో 75 ప్రధాన గ్రామాలు, 477 కుగ్రామాలు, పశ్చిమ సమితిలో 64 ప్రధాన గ్రామాలు, 462 కుగ్రామాలు ఈ సంఘాల పరిధిలోకి వస్తాయి.

గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ తూర్పు సంఘానికి రు. 153.74 లక్షలు, పశ్చిమ సమితికి రు. 168.32 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేసింది. (క)

సూర్యాపేట తాలూకాలో కన్నీటి చుక్కలె వర్షం

సూర్యాపేట, మే 5:సూర్యాపేటతాలూకా బండమీది చందుపట్ల గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. బోరింగ్ 3 నెలల క్రింద. చెడిపోవటం, గ్రామంలో బావులు ఎండి పోవటం వల్ల వీరు లభించక 4వేల గ్రామ జనాభా తల్లడిల్లి పోతున్నారు. బోరింగులు బాగు చేయించమని ఇందిరా కాంగ్రెస్ నాయకులు శ్రీ సైదులు చేసిన విన్నపాలు అధికారులు బలపరిచారు.

సూర్యాపేట ఆర్.డి.ఓ. హోమీ ఇన్చార్జు ఏమీ జరుగలేదు.

1979 లో పోజన, వెనుకబడిన వర్గాల వారి గృహ నిర్మాణం కోసం 124 మందికి పట్టాలు యిచ్చి ఆర్థిక సాయం చేయకుండువల్ల ఎక్కి యిండ్లు నిర్మించుకోలేక పోయారు. ఈ విషయాలను గురించి జిల్లా అధికారుల చుట్టు తిరిగి విసిగి పోవడం తప్ప ప్రయోజనం కన్పించటంలేదని , పాలుల పేరు మీద వధకాలున్నా వాటి వల్ల లాభం ఏమీ లేదని సూర్యాపేట తాలూకా ఇందిరా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు సైదులు విలేఖరులకు చెప్పారు.

సూర్యాపేట తాలూకా యల్లారావుపేట గ్రామంలోని బోరింగులు పనిచేయనందువల్ల నీరు లభించక ప్రజలు అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. అధికారులు వినిపించు కోరు. తుల్చారావుపేటకు వల్లబాపురం నుంచి రోడ్డు వేయడానికి ఒక కంట్రాక్టర్ టెండర్ సంపాదించి పని పగలోనే మానివేసి రెండేళ్లయింది. అధికారులు, కంట్రాక్టరు ఒకటిగా కావటమే దీనికి మూల కారణం. వీధిలో కరెంటు స్తంభాలున్నా, వీధి దీపాలు లేవు. మురుగు కాలువలు లేక నీరు వీధుల్లో పారుతోంది. హరిజనులకు ఇండ్లస్థలాలు ఇవ్వలేదని హెల్త్ వర్కర్ లేనందు వల్ల గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారని, ఈ విషయాలు అధికారులు సానుభూతితో పరిశీలించాలని తుల్చారావుపేట గ్రామ తెలుగుదేశం నాయకుడు శ్రీ పత్తిపాక లింగయ్య విలేఖరులతో యిటీవల అన్నారు.

సిలబస్ పూర్తి కానందున పరీక్షల బహిష్కరణ

1981—82 సం.లో సూర్యాపేట ప్ర. జూ. కళాశాలలో కామర్సు కోర్సును ప్రారంభించారు. ఈ కోర్సు బోధకులుగా పార్టు టైమ్ ఉపాధ్యాయులను నియమించి పరీక్షల వరకు వుంచనే లేదు. ఈ కోర్సుకు ప్రాక్టికల్స్‌కి ప్రత్యేకమైన ఫండు ఉన్నది కాని దానిని ఏ రూపంలోనైనా ఆ తరగతికి వినియోగించలేదు అని ఆ తరగతి ప్రతినిధి జి. శ్యామసుందర్ తెలియజేశారు. పై కారణాల చేత,సిలబస్ కాకపోవడం చేత ఆ తరగతి విద్యార్థులు పరీక్షలు బహిష్కరించారు.

భార్య హత్య

సూర్యాపేట తాలూకా చందుపట్ల గ్రామంలో శ్రీమతి రాచకొండ యాదమ్మను (18 సం) భర్త సైదులు కట్టెలు కొట్టుటకు తీసుకపోయి పూరి వెలుపల గల చెరువు కట్టను కట్టెలు నరకుతూ భార్య మెడ నరికి చంపినాడు. మరుసటి రోజు యాదమ్మ కనిపించకపోయే సరికి సైదులును గ్రామస్థులు నిలదీసి అడిగేవరకు తనే స్వయంగా మెడ నరికి చంపినట్లు చెప్పి పరారైనాడు. పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ నారాయణ కేసు నమోదు చేసి శవాన్నిశవపరీక్షకుపంపారు.(క)

జ్యోతిష్య శాస్త్రనేత్త సలహా సమాధానాలకు
ప్రశ్న పంపువారు జతపరచవలసి కూపన్
కత్తిరించవలెను.

జనన తేది—సమయం
జనన ప్రదేశం
జనకాల

దశా శేషం. వె. రో.

రా

ప్రశ్న :

పేరు :



ఈ ఎండ్ర ఒక చిరకాల మిత్రుని కుమార్తె వివాహానికి వెడితే, అక్కడ ఇంకో చిరకాల మిత్రుడు తటస్థించాడు. మేము కలుసుకుని కూడా చిరకాలం అయిందేమో ఒక పెడగా కూర్చుని కుశలాలూ, కుటుంబ స్థితిగతులు గురించి సుదీర్ఘంగా మాట్లాడుకున్నాము. పిల్లలూ, పెళ్లిళ్లు ప్రసక్తి రావటంతో ఎవరి మీ అమ్మాయి పెళ్లి ఎప్పుడు చేస్తావు? అన్నాడు. 'ఆ ప్రయత్నములోనే ఉన్నాను, ఏదయినా మంచి సంబంధం ఉంటే చూడు' అన్నాను. అంటే అస్తిపాస్తులు, అందచందాలా, సంపాదనే కదా, ఎంత కట్నం ఎంతిస్తావు అన్నాడు. అన్నీ ఉన్నవాడికి ఇంకా నేనివ్వటమెందుకు. ఏమీ ఇవ్వను అన్నాను. నవ్వుతాట కాదు. మంచి సంబంధం అంటేనే, అంటే ఏమిటో చెప్పు అన్నాడు. మంచి అంటే నాఅభిప్రాయం మంచిగా, సంస్కారవంతంగా, మన్నన గా ఉండే కుటుంబం అని మాత్రమే అనేసరికి అమ్మాయి గ్రాడ్యుయేట్ కనుక, కుర్రవాడుకూడా గ్రాడ్యుయేటు అయి తన రెక్కల మీద తను ఆధారపడి జీవించగలవాడయితే చాలుఅని వివరించాను. దానికి అతడు నవ్వుతూనే— ఏమంటున్నా ఈ లోకంలో కట్నం లేకుండా ఎవరు చేసుకుంటారు అన్నాడు. అక్షరజ్ఞానం లేనివారు అన్నట్లే నువ్వు అంటున్నావు. అదేనాకు విచిత్రంగా ఉంది. రేపు నీ కొడుకుకి కట్నం పుచ్చుకోంటావన్న మాట. నేను నా కొడుకుకి తీసుకోలేదు. కూతురుకు ఇవ్వను అన్నాను. సరే నీ పద్ధతి నీది చూద్దాం అన్నాడు. లవుక్కున్నాగా! అంటే కట్నం లేని సంబంధం దొరుకుతుందేమో చూద్దామనే అని ఒక అర్థమూ, కట్నం ఇవ్వకుండా ఎట్లా చేస్తావో చూద్దాం అని మరొక అర్థమూ వచ్చేటట్లుగా మాట్లాడడమన్నమాట !

అన్నట్లు చెప్పలేదు కదూ. ఆ మిత్రుడు నాబోటి సాధారణ విద్యావంతుడు కాదు, ఉన్నత విద్యలు అభ్యసించి కళాశాలల్లో ఆచార్యత్వంపనిచేసినవాడు.

ఇదిరామాయణంలో పిడకలవేట. ఇక అసలు రామాయణానికి వద్దాము. కన్యాదాన బాధ్యతా, బంధుమిత్రులకు సత్కార సపర్యలూ పూర్తి చేసిన తర్వాత— తెరపిని పడిపట్టుకనిపించిన మిత్రుని నెమ్మదిగా మాటలలో దించి ఖర్చు మొత్తం ఎంత అని అడిగాను. రు. 35,000 లు అన్నాడు చాలా తేలికగా. గుండె గుబేలుమంది నాకు. ఎం. ఏ. చదివి, కాలేజీలో లెక్చరర్ చేస్తున్న అమ్మాయిని ఒక 'అయ్య' చేతిలో పెట్టటానికి ఇంత మూల్యం చెల్లించాడన్నమాట! అతనూఉన్నతవిద్యావంతుడే, విశేషవంతుణ్ణి అని అనుకునేవాడే ఇంకేం మాట్లాడలేక చల్లగా ఇంటిముఖం పట్టాను.

విద్య, వివేకం, భగవద్భక్తి, జగద్గురువుల ప్రబోధాలు, సంస్కర్తల విప్లవోపదేశాలతో చేసిన శాసనాలు— ఏవీ కూడా విస్తృతాకారం దాల్చిన వరకట్నాన్ని నిరోధించలేకుండా ఉన్నాయేఅన్న వ్యాకులంలో పడిన నాకు రెండు మూడు రోజుల తరువాత 'అదృష్టవంతుడ'యిన ఇంకో మిత్రుడు ఉత్సాహంతో చెప్పిన మాటలు ఎంతో ఊరట కలిగించాయి.

ఆ మిత్రునికి ఒక కుమారుడు, ఒక కుమార్తె. కుర్రవాడు బి. ఇ, ఉద్యోగం చేసుకుంటున్నాడు. అమ్మాయి ఎమ్మే చదువుతోంది. పిల్ల చదువు పూర్తి అయిన తర్వాత పెళ్లి చేసి, తరువాత పిల్లవాడి పెళ్లి సంగతి చూడదమన్నది పిల్లదండ్రులు భావించారు. విద్యతో నిజంగా వివేకం కూడా సమకూర్చుకుని ఆ పిల్లలు కూడబలుక్కుని ఆ రోజు తల్లిదండ్రులను కూచోపెట్టి తమకు కట్నం పుచ్చుకోనే, యిచ్చే ప్రసక్తి పెట్టుకోవద్దని చెప్పేశారట. కట్నం తీసుకోని వ్యక్తి దొరికితేనే పెళ్లాడుతానని, లేకపోతే తన చదువుతోనే తను స్వతంత్రంగా బతకగలనని అమ్మాయి చెప్పిందిట.

విద్యావంతులైన ఆడపిల్లలు అందరూ అవివాహితులే అయితే ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం ప్రదర్శిస్తే ఎంత బాగుంటుంది? అసలు ఆడపిల్లల్లో ఆ రకమయిన చైతన్యం వస్తేగాని నానాటికి ఎంతో వికృతంగా పరిణమిస్తున్న వరకట్నాల పద్ధతి అంతరించదేమో!

ఆ 'శుభలేఖ' చూస్తే నాకు చాలా సంతోషం వేసింది. శుభలేఖ అయింది కాబట్టి శుభలేఖ అని నేను అనటమే గాని అల్లాటిముద్ర ఏమీ దానిపై లేదు. ఒకే ఆఫీసులో పనిచేసే యువకుడూ, యువతి వ్రాసిన ఒక చిరులేఖ అది. 'ఫలానా రోజు నుంచి నేను దంపతులం. మా వంతోషాన్ని మా శ్రేయోభిలాషులతో పంచుకోవాలనుకున్నాము. వీలైనప్పుడు మ్మిరుండలునాపరే వచ్చి ఒక పూట మాతో గడపగోరుతున్నాము"

ఈ గడ్డు రోజులలో ఈ పద్ధతి అనుసరించతగ్గది అని పదినమంది పేందుకే ఇదొక ముచ్చటగా పేర్కొంటున్నాను.

ఉస్మానియా జర్నలిజం అసోసియేషన్ ఆధ్వర్యాన ఆ మధ్య ప్రదేశ్‌లో ప్రాంతీయ పత్రికల పాత్రపై ఒక గోష్ఠి ఏర్పాటుజరుగుతుంది. [illegible] లో 'ఆంధ్రప్రభ దినపత్రికను అరవ్య [illegible] శ్వర రావు లగాయితు 1980 లో 'ఆంధ్ర ప్రదేశ్' గలదిగా చేసిన సి. కనకాం

నల్గొండ జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

నల్గొండ, మే 6:
వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ సూద్ పాంపిక ప కేమళాఖ ఉప కార్యదర్శి శ్రీ గోపీనింగ్‌ఖాటియాలతో కూడిన కేంద్ర బృందం దుర్భిక్ష పరిస్థితిని పరిశీలించడానికి బుధవారం నల్గొండజిల్లాను సందర్శించింది

రాష్ట్ర రెవిన్యూశాఖ ఉప కార్యదర్శి శ్రీ జయింధర్ సింగ్ కేంద్ర బృందం వెంట వచ్చారు.

చౌటుప్పల్‌వద్ద జిల్లాకలెక్టరు శ్రీ ఎ. పి. ఎస్ శర్మ, జాయింటుకలెక్టరు శ్రీ హనుమంతరావు, ఇతర అధికారులు కేంద్ర బృందానికి స్వాగతం పలికారు. చౌటుప్పల్‌లో కేంద్రబృందం సభ్యులు కరువు సహాయంక్రింద వివిధ రకాలకు చెందిన లక్షమొక్కలు నాటబడిన నర్సరీని చూశారు

సామాజిక వనాల పెంపకానికిగాను వీటిని ఎజలకుఉచితంగావంపిణీచేస్తారు. ఆంకిరెడిగూడాపద్ద కేంద్ర బృందం రోడ్డు డామ్ నిర్మాణం పనిని చూశారు. చిట్యాలలో ఎత్తుగ్రామం వండింపబడే స్థలాన్ని, పీటిమట్టం పూర్తిగా తగ్గిపోయిన చెర్యవు బావిని, ఉమ్మడ్లాలో ఎండిపోయిన రక్షిత పీటినవ్లయిబావిని కూడా చూశారు.

నల్గొండలో శ్రీ సూద్, శ్రీఖాటియాలు అధికారులు, శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు తదితర ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపారు. మరికొన్ని బోర్ బావులు తవ్వకానికి ఇంకా ఎక్కువగా నిధులు ఇవ్వాలని, కూలీలు వలస పోకుండా కరువు పనులను ఎక్కువగా చేపట్టాలని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సి. మల్లారెడ్డి తదితరులుకోరారు.

పీటిపారుదల సౌకర్యాలు ఇదివరలో కన్నా ఈ ఏడాది బాగున్నాయని నల్లగొండ జిల్లాకు చెందిన శాసనసభ్యుడు శ్రీ మోహన్‌రెడ్డి చెప్పారు. పిల్లకాల్వలకు మరమ్మతులు చేయాలని, బావిని వెడల్పుచేయాలని భువనగిరి శాసన సభ్యుడు శ్రీ కె. నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

కరువుపనులు ప్రారంభించడానికి వివిధ శాఖలు తీసుకున్న చర్యలగురించి ఎంతమంది కూలీలకు ఉపాధి కల్పించినదీ శ్రీ సూద్ అడిగి తెలుసుకున్నారు.

సెప్టెంబరు ఆరవవరకు రు. 325.726 లక్షల ఖర్చు పెట్టామని 7.60 లక్షల పని దినాల మేరకు పనులు కల్పించామని జిల్లాకలెక్టరు శ్రీ శర్మ తెల్పారు.

కరువు పనులక్రింద మైనర్ ఇరిగేషన్, గ్రామీణ పీటి సరఫరా, వ్యవసాయం మున్నగు వివిధ శాఖల క్రింద పనులు ప్రారంభించామని బాటిలో కొన్ని పూర్తయ్యాయని ఆయన చెప్పారు.

ఇదిగాక వివిధరంగాలలో మామూలు పథకాలక్రింద ప్రజలకు ఉపాధి లభిస్తున్నది.

జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో వున్నాయి, ధాన్యం బదులు నీరు ఎక్కువగా అవసరంలేని పంటలు వేయాలని శ్రీ సూద్ సూచించారు. అడవులు బాగా పెంచాలనికూడా ఆయన సూచించారు.

జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితిని గురించి, కరువుపనులను గురించి వివరంగా తెల్పి పుస్తకాలు, చార్టుల ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

తమ బృందం జిల్లాలో దుర్భిక్ష పరిస్థితిపై తమ మదింపును కేంద్రానికి తెలియచేస్తుందని శ్రీ సూద్ తెల్పారు. కేంద్ర బృందం సభ్యులు లచుగూడను కూడా సందర్శించారు. అక్కడ ఒక రోడ్డు నిర్మాణం జరుగుతున్నది. సభ్యులు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

వరంగల్‌లో పెరిగిపోతున్న జేబుదొంగలు

వరంగల్, మే 6:
పట్టణంలో జేబు దొంగల సంఖ్య పెరిగిపోతున్నా కూడ పోలీసు శాఖ నిశ్చింతగా వుంది. మొన్న సిటీ బస్సులో వొక ప్రయాణికుడి నుండి వంద రూపాయల నోటును వొక జేబు దొంగ కొట్టేస్తూ పట్టుబడినాడు. ప్రయాణీకులంతా తరిమి చావ బాదగా పారిపోయాడు. ఈ మధ్య వొక మహిళ కూడ జేబులు కత్తిరిస్తున్నట్లు కొందరు తెలిపారు. (వి)

రహీమ్‌ఖాన్ పేటలో విద్యుద్దీపాల వెలిగింపు

మోత్కూరు, మే 5:
నల్గొండజిల్లా రహీమ్‌ఖాన్ పేటగ్రామంలో 18 విద్యుద్దీపాలను సమితి అధ్యక్షుడు శ్రీ కె. శంకర్‌రెడ్డి వెలిగించారు.

బహిరంగ సభకు సర్పంచ్ శ్రీ లక్ష్మి నర్సయ్య అధ్యక్షత వహించారు. గ్రామ పాఠశాలను 8వ తరగతి నుండి 8వ తరగతి వరకు పెంచే ప్రయత్నం చేస్తూ అదనపు ఉపాధ్యాయుల నియామకానికై కృషి చేస్తానని వంచాయితీ భవన నిర్మాణం, హరిజన గిరిజన ఇళ్ల కాలనీలవక్కానిర్మాణంగానివంపజేస్తానని సభలో వెల్లడి చేశారు. ఏటి కాలువ ద్వారా నీళ్ళపు నీరును ఈ గ్రామానికి అందింపజేస్తానని తెలిపారు.

మరి రెండు బోర్‌వెల్స్ వేసి మిగిలిన వీధులకు కరెంటు దీపాలు మంజూరికై సర్పంచ్ శ్రీ లక్ష్మి నర్సయ్య సమితి అధ్యక్షుని పంపించిన అధికారులను అభ్యర్థించారు.

శిశు మరణాల రేటు తగ్గుదల

న్యూఢిల్లీ, మే 6:
శిశు మరణాల రేటు తగ్గుముఖం పట్టింది.

1976 లో దేశంలో 21 93,842 శిశు మరణాలు సంభవించగా 1977 లో 21,65,543 మాత్రమే సంభవించాయని, 1978 లో ఈసంఖ్య 21,15 800 కు పడిపోయిందన్న లోక్‌సభలో శ్రీమతి కిశోరీ నిస్వాక్కు, మరో ముగ్గురికి ఇచ్చిన వ్రాత పూర్వక సమాధానంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖల సహాయమంత్రి శ్రీమతి మొహసీనా కిద్వాయ్ తెలియజేశారు. శిశు మరణాలరేటు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ఉంటోందని, ఇది 19 లక్షలకు పైగా ఉందని ఆమె అన్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, మే 5:
హైదరాబాద్ మార్కెట్‌లో దరలు ఈవిధంగా వున్నాయి:

తియ్యలు:	
మహారి పాతవి	రు. 365.00
కొత్తవి	రు. 272.00
హంస పాతవి	రు. 245.00
హంస కొత్తవి	రు. 225.00
సాంబారు పాతవి	రు. 360.00
కొత్తవి	రు. 270.00
జొన్నలు తెల్లవి	రు. 200.00
పచ్చవి	రు 135.00
మొక్క జొన్న లోకల్	రు. 150.00
రాగులు	రు. 126.00
పల్లీలు	రు. 140.00
గోధుమ బన్సీ	రు. 315.00
పత్తి	రు. 235.00
అముదాలు	రు 390.00
నువ్వులు	రు. 800.00
మిర్చి పేలిరకం	రు. 550.00
పసుపు కొమ్ములు	
పొట్టివి	రు. 900.00
ఉల్లిపాయలు	రు. 80.00
ధనియాలు	రు. 560.00
చింతపండు	రు. 430.00
బెల్లం	
అనకాపల్లి రకం	రు. 275.00
నిజామాబాదు రకం	రు. 170.00
10 కిలోల కూరగాయల ధరలు:	
మిరాలంపండి:	
బంగాళాదుంపలు	రు. 15.00
టమాటోలు	రు. 20.50
బెండకాయలు	రు. 19.50
వంకాయలు	రు. 14.00
పచ్చిమిర్చి	రు. 32.00
హిమ్సాంగింజ్.	
బంగాళాదుంపలు	రు. 18.00
టమాటోలు	రు. 14.00
గుమ్మడికాయలు	రు. 26.00
వంకాయలు	రు. 16.00
పచ్చిమిర్చి	రు. 29.00
సిద్దిపండి:	
బంగాళాదుంపలు	రు. 19.00
టమాటోలు	రు. 22.00
బెండకాయలు	రు. 21.00
వంకాయలు	రు. 15.00
పచ్చిమిర్చి	రు. 25.00
పచ్చ అరటిపళ్ళ గెల	రు. 35. 00
మోసంబి వంద	రు. 50.00
పపోటా వంద	రు. 90.00
ఆపిల్ 100	
మహారాజా	రు 140.00
రాయల్ డెలిషియస్	రు. 230.00
ద్రాక్ష కె.జి.లనాబ్‌షాహి	రు 5.00
మామిడిపండ్లు వంద	
బేనిషాన్	రు. 100.00
రసాలు	రు. 180.00

కోడిగ్రుడ్ల ధరలు

హైదరాబాదు, మే 5,
బొంబాయి మార్కెట్ దర:
నూటికి రూ. 36.50
హైదరాబాదులో
కొనుగోలు ధర నూటికి రూ. 32.00
బోకు అమ్మకం ధర నూటికి రు. 33.00
చిల్లర ధర నూటికి రూ. 34.00

మహబూబ్‌నగర్ జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు: కేంద్ర బృందానికి వివరణ

మహబూబ్‌నగర్, మే 6:
జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితులను గూర్చి కేంద్ర బృందానికి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు వివరించారు. బృందం సభ్యుడు శ్రీ ప్యామి నాథన్ ధాటియాకు చంద్రబండ గ్రామం వద్ద కలెక్టరు శ్రీ కె.కె. బంగారు, పరిషత్ చేయిర్మన్ శ్రీ వి. గోపాల రెడ్డి, ఎం.ఎల్.ఎ. శ్రీ జయపాల రెడ్డి స్వాగతమిచ్చారు. జూపల్లి, కొండాపురం, మిలేపూర్ గ్రామాలలో దుర్భిక్ష బాధితులకు సహాయ కార్యక్రమాలు గమనించారు.

వర్షాభావం వలన 16.600 హెక్టార్లలో మాత్రమే వరి నాట వేయబడినదని, మామూలుగా 24 వేల హెక్టార్లలో వేస్తారని కలెక్టరు తెలిపారు. దిగుబడి 25 శాతం మాత్రమే వుండవచ్చునన్నారు.

పరిషత్ హాలులో సమావేశం జరిగింది. ప్రభుత్వం గ్రామీణ పీటి సప్లయికి నిదులు ఏప్రిల్ నుంచి గత ఏప్రిల్ 30 వరకు రు. 142 లక్షలు కేటాయించిందని కలెక్టర్ చెప్పారు. 848 గొట్టపు బావుల ప్రత్యేకం జరిగి పీరు పడిందని తెలిపారు. 575 గ్రామాలు కొరత ప్రాంతాలుగా గుర్తించబడినవన్నారు. శ్రీ గోపాల రెడ్డి జిల్లా పరిస్థితి తీవ్రంగా వుందని తెలిపారు. అన్ని గ్రామాలలోను త్రాగు నీటికి రు. 1 కోటి అవసరమని స్పష్టం చేశారు. పశుగ్రాసం విత్తనాలు 60 శాతం సబ్సిడీతో పంపిణీ అయినవని చెప్పారు. శ్రీ జయపాలరెడ్డి ఉపాధి కల్పన పథకాలు అమలుకై విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో 9 పెద్ద ప్రాజెక్టుల పని ఇంకా పూర్తికాలేదు

న్యూఢిల్లీ, మే 5:
ఆంధ్రప్రదేశ్‌లో 9 పెద్ద, 30 చిన్న ప్రాజెక్టుల పని ఇంకా పూర్తికాని మాట వాస్తవమేనని కేంద్ర నీటి పారుదల సహాయమంత్రి శ్రీ రామ్‌నివాస్ మీర్దా రాజ్యసభలో అంగీకరించారు.

ఆంధ్రప్రదేశ్ 1983 - 84 రాష్ట్ర ప్రణాళిక కేటాయింపుకి మించి కేంద్ర సహాయం అందించే వీలు కలుగజేయలేదని శ్రీ మీర్దా స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం తన వనరులను పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.

శ్రీ సత్యనారాయణ రెడ్డి (తెలుగుదేశం) ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, మొత్తం 1669.64 కోట్ల రూపాయల అంచనాతో రూపొందించిన ఈ ప్రాజెక్టులపై 1980 నాటికి 783.89కోట్ల రూపాయలు వెచ్చించివట్లు, ఆరవ పంచవర్ష ప్రణాళికలో దీనికిగాను 654.29 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు.

ఈ ప్రాజెక్టులకు కేంద్రం మరింత ఆర్థిక సహాయం అందించాలని కోరగా, రాష్ట్రాభివృద్ధి ప్రణాళిక క్రింద రాష్ట్రప్రభుత్వమే స్వయంగా చూసుకోవాలని కోరారు. (హి.స)

ఉస్మానియాలో ఎక్స్‌రే ఫిల్మ్‌ల కొరత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 6:
రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో అన్నిటికంటే పెద్దదైన ఇక్కడి ఉస్మానియా ఆస్పత్రిలో ఎక్స్‌రేఫిల్మ్‌ల కొరత తీవ్రస్థాయికి చేరుకొన్నట్టు తెలుస్తున్నది. ఈ ఆస్పత్రికి ప్రస్తుతం నెలకు లక్షరూపాయల విలువగల ఎక్స్‌రే ఫిల్మ్‌లు అవసరం కాగా, వీటిలో 15 వేల రూపాయల విలువగల ఫిల్మ్‌లు మాత్రమే సరఫరా అవుతున్నాయి. సుమారు 17 నెలలుగా కొనసాగుతున్న ఈ కొరత క్రమంగా పెరుగుతున్నది.

ఈ ఆస్పత్రికి అవసరమయ్యే ఎక్స్‌రే ఫిల్మ్‌ల విలువ లోగడ రు. 60 వేలదాకా ఉండేది. ఇటీవల ఇది లక్ష రూపాయలకు పెరిగిపోయింది. ఈ ఆస్పత్రి గత డిసెంబర్‌లో ఈ మేరకు ఫిల్మ్‌ల సరఫరా పెంచాలని ప్రభుత్వాన్ని కోరింది. అయితే, ఇంతవరకూ దానిపై ప్రభుత్వంనుంచి ఎలాంటి సమాధానం అందలేదని తెలుస్తున్నది. ప్రభుత్వ రంగంలోని హిందుస్తాన్ ఫోటో ఫిల్మ్సు కంపెనీమంచి ఎక్స్‌రే ఫిల్మ్‌లు లోగడ రుణ పాతివదికపై ఆస్పత్రులకు సరఫరా చేసేది. గత ఎనిమిది నెలలుగా ఈ సౌకర్యం రద్దయింది. అన్ని టీచింగ్ ఆస్పత్రులలో సమానంగా ఉస్మానియా ఆస్పత్రికికూడా ఎక్స్‌రే ఫిల్మ్‌లకోసం నెలకు రు. 15 వేలు కేటాయిస్తున్నారు. ఇది కూడా ఈ ఆస్పత్రికి తీవ్రసమస్యగా పరిణమించింది. ఇతర టీచింగ్ ఆస్పత్రులకంటే ఎక్కువమంది రోగులు ఈ ఆస్పత్రిలో చికిత్సకోసం రావడం ఆటుంది, ఒక పెద్ద మెడికో లీగల్ కేంద్రంగా కూడా ఈ ఆస్పత్రి పనిచేస్తున్నందువల్ల ఎక్స్‌రేఫిల్మ్‌ల అవసరం ఇతర ఆస్పత్రులలో కంటే ఈ ఆస్పత్రిలో చాలా ఎక్కువగా పెరిగిపోతున్నది. అన్నిటింగ్ ఆస్పత్రులకు ఒకే విధంగా డబ్బు కేటాయించే బదులు, వాటి అవసరాలలో హేచ్చుతగ్గులనుబట్టి కేటాయింపులని కొందరు వైద్యులు భావిస్తున్నారు.

మామూలుగానైతే ఎక్స్‌రే ఫిల్మ్‌లను తగినంతగా సరఫరా చేయలేకపోతున్న హిందూస్తాన్ ఫోటో ఫిల్మ్సు కంపెనీ తక్కువ నాణ్యతగల కొత్తరకం ఫిల్మ్‌లను కొనవలసిందిగా ఒత్తిడి తెస్తున్నదని తెలుస్తున్నది. తెల్లటి పాలియెస్టర్ పొరపై ఒకవైపు ఎమల్షన్ కోటింగ్‌తో తయారుచేస్తున్న "ఓపి ఎక్స్" అనే ఈ కొత్త ఫిల్మ్‌ల నాణ్యత బాగా లేదని దేశంలో పలువురు రేడియాలజిస్టులు గత ఆగస్టులో నిరసన తెలియజేశారు, అయినా పీటి సరఫరాను—ఆ కంపెనీ అవలేదని తెలుస్తున్నది.

ఉస్మానియా ఆస్పత్రిలో రోజుకు 800 లకు పైగా పెద్దవైన ఎక్స్‌రే ఫిల్మ్‌లు, రెండు రోల్ ఫిల్మ్‌లు అవసరమవుతున్నాయి. రోజూ వందమందికి పైగా రోగులకు ఎక్స్‌రేలు తీయవలసిన పరిస్థితి ఉంది. వీరిలో సగం మందికి కూడా ఫిల్మ్‌లు దొరకడం లేదు. హిందూస్తాన్ ఫోటో ఫిల్మ్స్ కంపెనీ నుంచి మాత్రమే ఆస్పత్రులు ఈ ఫిల్మ్‌లను కొనడానికి ప్రభుత్వం అనుమతి విస్తున్నది. సరఫరా అవుతున్న ఫిల్మ్‌లలో నాణ్యతలో వంకు ఈ ఆస్పత్రిలో మెడికో లీగల్ అవసరాలకే ఖర్చవుతున్నాయి. ఎక్కువమంది రోగులు ఎక్స్‌రేలను కోరడం, డాక్టర్లు కూడా వీటిని విస్తృతంగా సిఫారసు చేయడంవల్ల క్రమంగా వీటికి గిరాకీ పెరిగిపోతున్నది.

రాష్ట్రంలో నితరఆస్పత్రులలోకూడా ఎక్స్‌రే ఫిల్మ్‌లకొరత క్రమంగా పెరిగిపోతున్నది. మందిపదార్థాలు, పిరు, విద్యుచ్ఛక్తి సరఫరాలలో ఇబ్బందులవల్ల, ఇతర సమస్యలవల్ల హిందూస్తాన్ ఫోటో ఫిల్మ్స్ కంపెనీ ఈ ఫిల్మ్‌లను తగినంతగా ఉత్పత్తి చేయలేక పోతున్నదని, ఈ ఫిల్మ్‌ల గిరాకీ ఒకవైపున పెరిగి పోతూఉండగా, మరొకవైపున సరఫరా తగ్గిపోతున్నదని తెలుస్తున్నది.



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి: ఫైనాన్స్ కమీషన్‌కు వివరణ

(1-వ పేజి తరువాయి)

పథకంచెల్పితింటుందని ఆయనఅన్నారు. పరిపాలనా వ్యయం, సిబ్బంది వేతనాల సవరణ, డి. ఎ. చెల్లింపులవల్ల ప్రణాళికేతర ఖర్చుపెరిగి, రాష్ట్రాలు ఓవర్ డ్రాఫ్ట్‌కు దిగవలసి వస్తున్నది. అందువల బడిలీలలో 60 శాతం రాజ్యాంగ మార్గాల ద్వారానే కేంద్రం పంపించాలని ఫైనాన్స్ కమిషన్‌కు ముఖ్యమంత్రి సూచించారు.

చర్చలలో ఫైనాన్స్ కమిషన్ తరపున శ్రీ చవాన్ కాంతా, శ్రీయుతులు పిహెచ్. హనుమంతరావు, ఎ. ఆర్. శిరాలి, జి. సి. జోషీ, ఎస్.వి.కృష్ణన్, డాక్టర్ అతుల్‌శర్మ, వలూరి నారాయణ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రితోపాటు ఆర్థికమంత్రి, ఇరిగేషన్, రెవెన్యూశాఖల మంత్రులు, ప్రధాన కార్యదర్శి, ఒక డజను శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

కేంద్రం గ్రాంట్లు మంజూరు చేసే బదులు పన్నుల వసూలులో రాష్ట్రాలు వాటా కొనసాగించాలని కోరారు.

కంపెనీలు చెల్లించే రాబడి పన్నును కార్పొరేషన్ టాక్స్ అనే నిర్వచనం కిందికి తెస్తూ 1959లో చట్టం సవరించి, ఈ మొత్తాన్ని విభాజ్య నిధి నుంచి తొలగించారు. 1958లో రు 54 కోట్లుగా వున్న కార్పొరేషన్ పన్ను 1983 లో రు 2282 కోట్లకు—అంటే అదనపు పన్నులను మించి, పెరిగింది.

దీన్ని విభాజ్య నిధిలో చేర్చి, రాష్ట్రాలకు చెల్లించాలని ముఖ్యమంత్రి కోరారు.

కేంద్ర ప్రభుత్వం రాబడి పన్నుపై విధించే సర్చార్జీలో రాష్ట్రాలకు వాటా లేదు. సర్చార్జీ నిరవధికంగా కొనసాగితే, దాన్ని అదనపు రాబడి పన్నుపరిగణించి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని ఆయన సూచించారు. రాబడి పన్ను హేతుబద్ధీకరణ పేర పన్ను మినహాయింపు పరిమితిని పెంచడంవల్ల వచ్చే నష్టాలను ఎక్కువగా రాష్ట్రాలే భరిస్తున్నాయి.

నిర్బంధ డిపాజిట్ పథకాల వల్ల వచ్చే మొత్తాలలో కూడా రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని ఆయన అన్నారు.

అదనపు ఎక్సైజ్ సుంకాలు

అమ్మకంపన్ను నుంచి మరో ఐదు వస్తువులను అదనపు ఎక్సైజ్ సుంకానికి బదిలీ చేయాలని రాష్ట్రాలు పై కేంద్రం ఒత్తిడి తెస్తున్నది గతంలోని ఒప్పందాలను కేంద్రం అమలుచేస్తున్న తీరు దృష్ట్యా, తమ రాష్ట్ర ప్రభుత్వం దీన్ని నమ్మలేదని శ్రీ రామారావు స్పష్టం చేశారు.

పెట్రోలియం ఉత్పత్తులు, జనుము, ఉక్కు, బొగ్గు వంటి వస్తువులపై ఎక్సైజ్ రేట్లు పెంచే బదులు, వాటి ధరలు సవరించి, కేంద్రం హెచ్చు నిధులు సేకరిస్తున్నది. వీటిలో రాష్ట్రాలకు వాటా నాస్తి, అంతేకాక. అర్.టి.సి., విద్యుచ్ఛక్తి బోర్డుల ఖర్చులు పెరిగి, రాష్ట్రాల పనితీరు దెబ్బతిస్తున్నాయని చెప్పారు.

రైల్వే టికెట్ బిల్లుల పెరుగుదల ప్రాతిపదికగా రాష్ట్రాలకు గ్రాంట్లు లేవు. ఇటీవల పెంచిన రేట్లు అధికంగా రాష్ట్రాల వాటా పెంచాలని కోరారు.

వివిధ ఆర్థిక సంస్థలలో ప్రైవేటు డిపాజిట్లను అధిక శాతం కేంద్రం హక్కు కింద తీసుకుంటున్నది. ఇందులో రాష్ట్రాల వాటా పెరగాలని అన్నారు.

రాజ్యాంగంలో రాష్ట్రానికి నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వర్తించడానికి ఆర్థిక సంబంధాలను పెంచగలవరపడంలో ఫైనాన్స్ కమిషన్ తోడ్పడగలదని ముఖ్యమంత్రి ఆశాభావం ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని ఫైనాన్స్ కమిషన్‌కు వివరిస్తూ, 1983-84లో వార్షిక ప్రణాళిక రు. 826 కోట్లు లభించే విధంగా ఆ ఏడాది అప్పులు పన్ను, అమ్మకం పన్ను స్టాంపులు, రిజిస్ట్రేషన్, మోటారు వాహనాలపన్ను ఆదాయాలను గణనీయంగా పెంచాలని నిర్ణయించినట్లు శ్రీ రామారావు తెలిపారు. పరిపాలనా సామర్థ్యం పెంచి పన్ను బకాయిలు రాబట్టి పన్నుల ఎగవేతకు నిరోధించి వసూలును పెంచుతామని చెప్పారు. ఆమధ్యనటి సంవత్సరం ప్రభుత్వం ప్రణాళికలో రు. 1816 కోట్లు ఖర్చు చేయగలదని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు.

శ్రీ చవాన్‌కు ముఖ్యమంత్రి ఎదురేగి స్వాగతం చెప్పారు. మిగతా రాష్ట్రాలలో మాదిరే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభిప్రాయాలు తెలుసుకోడానికి, గిణాంక వివరాలు సేకరించడానికి తమ ఇక్కడకు వచ్చామని శ్రీ చవాన్ చెప్పారు. అభిప్రాయ సేకరణ పూర్తయిన తరవాత అన్ని వివరాలను కూలంకషంగా పరిశీలించి సిఫార్సులు చేస్తామని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి ప్రసంగం తర్వాత ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టుకొన్నారు. మూడు గంటలపాటు జరిగిన చర్చల తర్వాత కమిషన్ సభ్యుల గౌరవార్థం ఆర్థికమంత్రి శ్రీ ఎమ్. భాస్కరరావుజూబిలీహోటల్‌లోవిందుఏర్పాటుచేశారు.

టి. డి. పి. కి టి. పి. పి. హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 6:
తెలుగుదేశం నాయకత్వం అవలంబిస్తే తీవ్రంగా తెలంగాణా వ్యతిరేక విధానాలను అమలుపరిస్తే ఈప్రాంత ప్రజల శ్రేయస్సును పరిరక్షించేందుకు ఉద్యమం ప్రారంభించవలసి వస్తుందని తెలంగాణా ప్రజా పార్టీ కన్వీనర్ శ్రీ మహమ్మద్ ఇబ్రహీంఖాన్ హెచ్చరించారు.

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో కోత విధించిందని, గతంలో నిర్ణయించినదత్తదూరం కాలువ త్రవ్వలేదని 40 శాతం నీరు వృధా అయిపోతుందనీ ఈ కాలువకు సిమెంటు లైనింగ్ చేయవలసి ఉండగా నిర్మాణంలోఉన్న ప్రాజెక్టులను పూర్తిచెయ్యకుండా పెద్ద పెద్ద కొత్త ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టడాన్ని శ్రీ ఇబ్రహీంఖాన్ విమర్శించారు.

గోదావరి నదీ జలాలను కృష్ణానదికి మళ్లించకపోతే కృష్ణలో నీరు ఉండదని ప్రముఖ ఇంజనీరు డాక్టర్ కె.ఎల్. రావు రావు చెప్పగా, అవేమీ ఈ ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు.

కోట్లాది రూపాయలు ఖర్చుకాగల తెలుగు గంగ పథకానికి కేంద్ర జల మండలి, ప్రణాళికా సంఘాలచే సాంకేతిక ఆర్థిక అనుమతులు లభించ వలసి ఉన్నదని పథకాన్ని గూర్చిఉన్న సందేహాలను ప్రభుత్వం తీర్చవలసి ఉన్నదని ఆయన అన్నారు.

బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టే పథకాలకు బదులు గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేకూర్చే ఎత్తిపథకాలు తదితర పథకాలకు ప్రభుత్వం ఆ సొమ్మును వినియోగించాలని ఆయన సూచించారు.

ప్రభుత్వఉద్యోగాలలో నియామకానికి వయోపరిమితిని 34 సంవత్సరాలకు పెంచినందుకు శ్రీ జాన్ ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం అన్నిస్థాయిలలో ఉద్యోగాల నియమకాలు జరిపేముమ్మాయంగా తెలంగాణా ప్రాంతంలో తీవ్రంగా ఉన్న నిరుద్యోగ సమస్యను నివారించాలని కోరారు.

డెమోక్రాటిక్ నేషనల్ ఫ్రంట్ బి.జె.పి. యత్నం

న్యూఢిల్లీ, మే 5:
కాంగ్రెస్ డెమోక్రాటిక్ నేషనల్ ఫ్రంట్ అనుపేరిట కట్టబడేట్టుచేస్తే ఈనెల 1-న బొంబాయిలో ప్రారంభం కానున్న భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదించవచ్చునని పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి తెలియజేశారు.

అలాంటి ఫ్రంటు ఏర్పాటయితే వచ్చే లోక్‌సభ ఎన్నికలలోనే, అనే ఎన్నికలు జరిగినా కాంగ్రెస్(ఐ)ని అధికారం నుంచి తొలగించడానికియత్నించవచ్చునని ఆయన అన్నారు.

ఈ ఫ్రంటులో ప్రధానంగా లోక్‌దళ్, జనతా, బి. జె. పి. వుండడగునని, తెలుగుదేశం లాంటి ప్రాంతీయ పార్టీలు కూడా అందులో చేరవచ్చునని ఆయన అన్నారు. అయితే కమ్యూనిస్టులతోగాని, ముస్లింలీగ్‌తోగాని, నేషనల్ కాన్ఫరెన్సుతోగాని బి.జె.పి. ఎలాంటి సంబంధం పెట్టుకోదన్నారు.

మూడుకార్పొరేషన్లకు ఒకే నియమావళి

విశాఖపట్నం, మే 5:
హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టాన్ని పరిశీలించి చట్టంలో 5, 9 అధ్యాయాలను తిరిగి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య సంఘం ఒకదానిని నియమిస్తుందని మునిసిపల్ పాలనాశాఖ మంత్రి శ్రీ వై. రామకృష్ణుడు పత్రికల వారికి ఇక్కడ తెలియజేశారు.

రాష్ట్రంలోని మూడు మునిసిపల్ కార్పొరేషన్లను ఒకేవిధంగా ఏకీకరించేట్లు చూడవచ్చు దాని ఉద్దేశం అని ఆయన అన్నారు.

కార్పొరేషన్ ఆస్తులు సంపాదించేందుకు సంబంధించిన 5, 9 అధ్యాయాలను విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్లకు వర్తింపజేయలేదని, ఒక హైదరాబాదు కార్పొరేషనుకే వాటిని వర్తింపచేశారని. ఈఅధ్యాయాలను తిరిగిచేస్తే మూడు కార్పొరేషన్లు ఒకేతీరుగా పనిచేసేట్లు చూడవచ్చునని ఆయన వివరించారు.

శాసనసభ్యసంఘం సభ్యులపేర్లు ఇంకా ఖరారుకాలేదని ఆయన చెప్పారు.

పట్టణాభివృద్ధి సంస్థల అధ్యక్షులుగా అధికారులను నియమిస్తారని అన్నారు.

నగరంలో మంచినీటి సమస్య పరిష్కారానికి గొట్టపుబావుల ఏర్పాటుకు గాను విశాఖనగర పాలకసంఘానికి రాష్ట్రప్రభుత్వం నిధులుగా లక్షల రూపాయలు విడుదలచేసిందన్నారు.

సుమారు పదిహేను మేజర్ సంస్థలతోలను మునిసిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని ఆయన చెప్పారు.

పట్లప్రజల అభిమానం

తీరులేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు,

ఈ సభానంతరం ముఖ్యమంత్రి హనుమకొండలోని జిల్లా పరిషత్ భవనంలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఆ తర్వాత వరంగల్ ఇస్లామియా కళాశాల గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ నుండి బహిరంగ సభ వరకు రోడ్డుకు ఇరు ప్రక్కలా వేలాది మంది జనం చేతులు ఊపుతూ ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. కూడలి స్థలాలలో జనం రోడ్ మధ్యకు రాకుండా రోడ్డుకు ఇరువైపులా కర్రలను కట్టారు.

ఈ రెండు సభల్లో వేదిక పైకి రాగానే శ్రీ రామారావు వేదికపై మూడు ప్రక్కలా తిరుగుతూ జనానికి ముకుళిత హస్తాలతో వందనం చేశారు. వెంటనే జనం "ఎన్. టి. ఆర్. జిందాబాద్", "తెలుగుదేశం జిందాబాద్" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

వరంగల్‌లో జరిగిన బహిరంగసభలో అనేకమంది మేడలైన, ఆగి వున్న బస్‌లపైన ఎక్కి ముఖ్యమంత్రిని తిలకించారు.

ఈ బహిరంగ సభల్లో శ్రీ రామారావు కాంగ్రెస్ నాయకులను అనేకంగా పరోక్షంగా విమర్శించినప్పుడు తెలుగుదేశం కార్యకర్తలు కొంద

ఆంధ్రపత్రిక

రూ. 6,500కి పైగా బహుమతులు

వనితాలోం వ్యాసరచన పోటీ!

గడువు తేదీ 12-5-'83

ఆడవారికి ఆస్తి హక్కు

- కొత్త ప్రభుత్వం మగవారితో పాటు ఆడవారికి కూడా ఆస్తిలో హక్కులుండాలంటున్నారు.
- దీని గురించి దేశం అంతటా చర్చలు జరుగుతున్నాయి.

ఇటీవల తగిన వేదిక ఒకటి ఏర్పాటుచేసే ఉద్దేశంతో ఆంధ్రపత్రిక వనితాలోం "వ్యాసరచన పోటీ" ఒకటి నిర్వహిస్తోంది.

- ఇప్పుడు దేశంలో ఆడవారికి లభిస్తున్న ఆస్తి హక్కులు ఎంతవరకూ వారికి న్యాయం చేకూర్చుతున్నాయి.
- ఆస్తి విషయంలో ఆడవారికి యింకా యేమేమి సదుపాయాలు వుంటే బాగుంటుంది?
- ఆడవారి హక్కు అధికం అయితే పరకట్నం సమస్యమీద దానిప్రభావం ఎట్లా గలదు?

[illegible] బహుమతులను [illegible]

వినియోగించు

1000	రెండవబహుమతి	రూ.	900
800	నాలుగవబహుమతి	రూ.	700
600	ఆరవ బహుమతి	రూ.	500

మ్యూజియమ్, అంతరిక్ష పరిశోధనలో భారతదేశం సాధించిన విజయాలను దేశ రక్షణకు వినియోగించే ప్రభుత్వం ముందే శ్రీమతి గాంధీ, శ్రీ సుబ్రహ్మణ్యం భారతి, [illegible] రచయిత్రులు ఉత్సాహంగా పాల్గొని దానిని విజయవంతం చేస్తారని ఆశిస్తాము!

మరియు 15 ప్రత్యేక బహుమతులు వుంటాయి.

ఈ క్రింది నిబంధనలు గమనించవలసిన వనితాలోకానికివి:

1. ఆంధ్రపత్రిక వనితాలోం వ్యాసరచన పోటీకి ఏటికలు మాత్రమే పాల్గొనాలి. (పురుషులు పాల్గొనరాదు)
2. రచనలు పూర్తిగా తెలుగులిపిలోనే ఉండాలి.
3. రచనలు రెండు అర్థరాత్రి పేజీలకు మించరాదు. (క్లుప్త అర్థరాత్రి పేజీ రెండు ఎక్సర్సైజు బుక్ పేజీలతో సమానం.)
4. రచన కాగితానికి ఒకవైపు మాత్రమే జరగాలి.
5. ప్రతి వ్రాత ప్రతిలో రచయిత్రి పేరు, పూర్తి చిరునామా రాసి ఉండాలి (పత్రికాకార్యాలయానికి పేరు, చిరునామా రాసి జతపరిచారాదు)
6. ప్రతి వ్రాతప్రతిని మీ ఈ ప్రతిలో కొందరికన్న కూడా కత్తిరించి జతపరిచి పంపాలి. (కూడను జతపరిచిన రచనల కాపీలు నిరాకరింపబడును.)
7. [illegible] పంపే కవరుపైన "వనితాలోం వ్యాసరచన పోటీకి" అని స్పష్టంగా రాసి ఉండాలి.
8. రచనలు ఎటువంటి పరిస్థితిలోనూ తిప్పివ్వబడవు. (అందుచేత వాటికి నకళ్లు స్వీయ చిరునామా కల కవరులు పంపించి జతపరచవలెను.)
9. రచనలు ఏ కారణం చేతనైనా ఆలస్యమైతే [illegible] ఇతరులకు పంపించబడవు.
10. రచనలు ఎటువంటి పరిస్థితిలోనూ తిప్పివ్వబడవు. (అందుచేత వాటికి నకళ్లు స్వీయ చిరునామా కల కవరులు పంపించి జతపరచవలెను.)
11. ఆంధ్రపత్రిక వనితాలోం నిబంధనలకు రచనలు 12-5-1983 ముందుకాక అనంతరం వ్రాయబడి ఉండాలి. (12-5-1983 తరువాత అందిన రచనలు పరిశీలించబడవు.)
12. ఫలితాలు జూలై 1983 లో ప్రకటించి బహుమతులు పంపుతాము.
13. రచనలు తమ స్వంతమే నన్న [illegible] వ్రాతి వ్రాయబడి రాసి ఉండాలి.
14. పోటీకి సంబంధించిన అన్ని విషయాలు ఆంధ్రపత్రిక సంపాదకులవి. ఈ విషయమై తీర్పులు కాదు జరిపబడవు.

ఈ క్రింది కూపన్ తప్పక నింపి పంపాలి

ఆడవారికి ఆస్తి

పేరు.....

ఇం. నెం..... వీధి.....

పట్టణం.....

ఊరు..... పిన్.....

చిరునామా:

సంపాదకుడు
* ఆంధ్రపత్రిక (పత్రిక) గాంధీనగర్
* ఆంధ్రపత్రిక ఇసామియా బజార్
* విజయవాడ-520001
* హైదరాబాద్-500029

పంపాలి. (వ్యక్తుల పేర పంపరాదు.)

రచనలు కొద్ది స్వంత పత్రికపై వ్రాసి, మనీఆర్డర్ పంపినవి పోటీకి పరిగణింపబడవు.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Pradesh Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna. Phones: 36992, 35867.

హక్కులపోరాటానికి మహిళల పోరు

హైదరాబాద్, మే 5:

మహిళల హక్కుల కోసం మరియు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు రాకియాలను అతిథులుగా "మహిళల పోరు" ఒకటి ఏర్పాటైంది.

నగరంలో వివిధ వర్గాలకు చెందిన మహిళలు మా జీవితం శ్రీమతి మాసుమా బేగం అధ్యక్షతన ఇక్కడి సమావేశమై ఈ నిర్ణయం తీసుకొన్నారు.

మొత్తంగా ఏర్పాటైన మహిళల పోరుకు శ్రీమతి మాసుమా బేగం గౌరవ చైర్మన్‌గాను శ్రీమతి శుభదా నాయక్‌ను చైర్మన్‌గాను శ్రీమతి స్నేహలతను ప్రధాన కార్యదర్శిగాను శ్రీమతి రాజ్యం సిన్హాను ఉపాధ్యక్షులుగాను శ్రీమతి యం. చదోపాధ్యాయను సహాయ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. (హి.స.)

ఉద్యోగులను రాచి రంపాన పెట్టడంలోనే తెలుగుదేశం స్పీడు: ఎం.ఎల్.సి. విమర్శ

అనంతపురం, మే 5:

తెలుగుదేశం ప్రభుత్వం స్పీడుగా పోతోంది. అయితే ఈ స్పీడు ఉద్యోగుల సౌకర్యాలు కత్తిరించడంలోనే తప్ప, ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో కాదు అని శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ ఆర్. వెంకట్రాముడు విమర్శించారు.

శ్రీ వెంకట్రాముడు కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలో పర్యటించి ఉపాధ్యాయుల సమావేశాల్లో చేసిన ప్రసంగాల్లో కొత్త ప్రభుత్వం ఉద్యోగులకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండించారు.

ప్రభుత్వ విధానాలను అంధోళన ద్వారా ఉద్యోగులు ప్రతిఘటించగలరని ఆయన హెచ్చరించారు.

కడపులో అల్లాడిపోతున్న అనంతపురం దక్షిణ జిల్లాలకాలను అదుకోవడంలో ప్రభుత్వం స్పీడ్ కనిపించడం లేదని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు.

తమిళనాడు తనకు చేసిన మేలును తెలుగు గంగనిచ్చి తుంగభద్రను తీర్చుకుంటున్నామని శ్రీ ఎన్.టి. రామారావు ప్రకటించిన దేమిటయ్యా అంటే, పొత్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని అమలుపరచడమే. అనాదిగా కడపు కాటకాలకు గురిపుతూ నిర్జీవ ప్రాంతంగా మారిపోతున్న రాయలసీమను అదుకోవడంలో ఎన్.టి.ఆర్. ప్రభుత్వం స్పీడ్‌చూపిస్తే దాగుండేదని ఆయన అన్నారు.

ప్రతిదానికీ ఉద్యోగులను నిందించే ముఖ్యమంత్రి దోరణిని విరిసిస్తూ, రాయలసీమను, ముఖ్యంగా అనంతపురం జిల్లాకు తుంగభద్ర నీళ్లిస్తానంటే ఉద్యోగులు కాదన్నారా? నష్టపరిహారం చెల్లిస్తానంటే అడ్డుపడ్డారా? విద్యుత్ ఉద్యోగ సమస్య తీరుస్తానంటే వద్దన్నారా? ప్రభుత్వోద్యోగులపై ఎందుకు కక్షసాధింపు చర్యలు అని శ్రీ వెంకట్రాముడు ప్రశ్నించారు.

ఏ ప్రభుత్వమైనా అదనపు సౌకర్యాలు కలిగించకున్నా, వున్న సౌకర్యాలు వూడగొట్టదని తెలుగుదేశం ఆ పని చేస్తోందని. పౌరుల ప్రాథమిక హక్కులంత పవిత్రమైన ఉద్యోగం ప్రాథమిక సూత్రాలు మార్చివేసి వారిహక్కులను హరిస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అధికంగా 66 వేల ఉపాధ్యాయ ఎదవులు అవసరమైనవుండగా, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజిలలో నమోదయిన వారు 23 వేలమంది కన్నాలేరని, అందరికీ ఉద్యోగాలిస్తామని పరిస్థితిలో వయోపరిమితి సడలించి మరో 10 వేలమందిని ఇంటికి పంపిస్తారని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులు తమ కోర్కెలు సాధనకై పోరాటం ఇచ్చే విధానాలను సూచించులైన పైవిధంగా పాటించి ఆందోళనను జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

వివాహాలు

అనంతపురం శ్రీ కళ్యాణ్ సాయి కల్యాణ మండపమున యిటీవల అనంతపురం శ్రీ అమ్మిశెట్టి కాంతయ్య పుత్రుడైన చి॥ సౌ॥ లక్ష్మి ప్రభాకర్, అనంతపురం కావూరస్థుడు చి॥ బి. నరసింహ మూర్తికి వివాహము జరిగింది.

ఎలమంచిలి వివాహమురకు పట్టి నూతన దంపతులను అశీర్వదించిరి.

★ ★ ★

షుహాబుద్ నగరంలో యిటీవల మదీనా మజీద్ వీధిలో మొదటి వివాహమైన దీన్ పత్రికాయాత్ పూలుచు మరియు స్వీసా బేగం వివాహం అతి వైభవంగా జరిగింది. బంధుమిత్రులందరు విందులో పాల్గొన్నారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

రాగమాలిక	వంగం
బంగారుభూమి	బసంత్
అభిలాష	అప్సర
ఈనాడు	శ్రీ లక్ష్మీటాకీస్
కిరాయి కోటిగాడు	సత్య టాకీస్
అదనపుసిపాయి	శాంతి, దేవి, కరుణ, కోణార్క్, మీరాడిలక్స్, కరైజ్, సత్యం, ప్రత్యేక, రాధిక
తరంగిణి	మేనక
మనిషికో చరిత్ర	సర్వత్ర
శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం	కాశీశ్వర్
కన్యాకుమారి	మీరా
రాజు రాణి జాకీ	సుఖాన్,
భీష్మ	విక్రాంత్
నిజమైన దోపిడీ	ప్రసాద్
పైన్నుంచి పురి	శ్రీలక్ష్మీటాకీస్
అర్థంకాదిది ఆరంభం	విజయలక్ష్మి
నిలిక్ బోస్వాం	సంధ్య 35,
ముగ్గురు మొనగాళ్లు	వెంకటేశ్, అలంకార్
రెండుజెళ్ల సీత	సుదర్శన్-70,
రాముడుకాదుకృష్ణుడు	సుదర్శన్ 35
సుందరుగు	సంధ్య 70, అలంకార్,
కంచుకోట	కారద
జగన్మోహిని	జగత్
ఏకలవ్య	సుధా 35
రేడి నెం. 1	సాగర్

హిందీ:

నిషాన్	షర్మీన్, విమల్, రాజలక్ష్మి, ఆనంద్, అప్సర 70, అశ్వ, శ్రీరమణ 70 రాధాడిలక్స్, క్యామ్, కమల్, అల్కా
దాన్	తారకరామా
ధర్మాత్మ	నవరంగ్
మనీ-మూడీ	అశోక్
నాసిక్	జియా టాకీస్
ముకద్దర్‌కా సికందర్	రామకృష్ణ 70
గీత్	ప్రకాష్
గీతా మేరా నామ్	సుధాదీలక్స్
ఖాలీ	లత
కిరాత	మిడిదాలస్
హీరాపేరి	జమ్మద్, ప్లాజా
తక్ దీర్	స్వప్న, వెంకటరమణ, నటరాజ్, సూరజ్, యశోధర, దిల్‌హా విక్రాంత్	ప్రభాత్ 35,
కభీ కభీ	కోహినూర్
డిస్కో డాన్సర్	మనోహర్
యాకీన్	పద్మావతి
చోర్ సిపాయి	సైక్ లైన్
ప్రేమ తపస్య	రామకృష్ణ 35,
అంధా కానూన్	పరమేశ్వరి, సుంజు, సుధా దీలక్స్
అనోఖా బంధన్	అమృత్
కామ్‌ఛోర్	రాయుధ్
అవతార్	దిల్‌షాద్, ప్రకాశ్,
హిమ్మత్‌వాలా	విక్రాంత్,
నికా	సంతోష్ 70
సమర్ హాలాల్	మహేశ్వరి

ఇంగ్లీషు:

ఇండిపెండెన్స్	లిబర్టీ
ది ఇంపెర్యూట్	కిరణ్
మిస్టర్ బూ!	టివోలి
ఫ్రయిడే ది థర్టీన్త్	శ్రీ విజయ
కోల్డ్ ఫ్లాట్	సైక్లింగ్
రైడర్స్ ఆఫ్ ది లాస్ట్ ఆర్క్	ప్రభాత్ 70
గాంధీ	వంగీత్ 70
ది థర్టీనిన్త్ వారియర్ ఆఫ్ షావోలిన్	షాహీన్

మలయాళం:

వీనల్	లైట్‌హౌస్
మదాలస	ట్రిలాండ్

ఉదయం విడుదలలు

తెలుగు:

జై సంతోషిమాత	శ్రీలక్ష్మీటాకీస్
పెళ్లీడూపులు	కోణార్క్ 70
కొండవాణి	తిరుమల 70
చదువుకున్న అమ్మాయి	శ్రీదేవి
కారద	సత్యం 70
బందిపోటు సింహం	బసంత్
పకపకలాడిస్తాం సాగరం	కల్పన
రాజమకుటం	సుభాష్
అంతరం మనిషి	బాలాజీ
చెయ్యెత్తి జై కొట్టు	మీరా
పంపూర్ణ రామాయణం	శ్రీనివాస 35
పదహారేళ్ల వయసు	దేవి 70
మామా అల్లుళ్ల సవాల్	విక్రాంత్
కథానాయకుడు	శాంతి
సింహబలుడు	సంధ్య 36

హిందీ:

విజేత	మహేశ్వరి 70
మెహబూబా	ప్రభాత్ 70
క్వాడ్	దిలీప్
స్వామి దాదా	సన్ను 35
కైసేకహూ	ప్రభాత్ 35
దుర్‌హా విక్రాంత్	సంగీత్
బాండ్	నవ్ రంగ్
డయల్ 100	అశోక్
డిస్కో డాన్సర్	మహేశ్వరి, సెంచురీ
వతనవర్	లిబర్టీ
రామ్ చోర్	మంజు
మూసూఫ్	సంతోష్ 70
ధరమ్ కరమ్	అహ్మద్
సంభవ్	మీరా దీలక్స్

ఇంగ్లీషు:

గన్‌మాస్	ప్రభాత్ 70 (1.45)

మలయాళం

మదాలస	కిషోర్

తమిళం:

తంగ రంగన్	టివోలి

కాబోయే దంపతులారా! కాస్త ఆగండి!

మీరు వైవాహిక జీవితంలో అడుగు పెట్టేముందు మేము అందించబోయే "దాంపత్య జీవితం" అనే ఉచిత కరస్పాండెన్స్ కోర్సులో చేరి మీ సుందర స్వప్నాలు నిజం చేసుకోండి.

అమృతవాణి
పి. బి. 1588
సికిందరాబాదు-500 003

AGRICULTURAL SCIENTISTS RECRUITMENT BOARD
Nirmal Tower, 26, Barakhamba Road, New Delhi.

CORRIGENDUM

Refer advertisement No. 2/83 (ItemNo. 11&32) published on 25-3-83 for two posts of Scientist one each in S-3 and S-2 (Soil Science) at C.A. Z. R. I., Jodhpur. Discipline (Soil Science) may be read as (Entomology). Closing date for receipt of applications for these posts in ASRB Office extended to 10-6-1983.

Other conditions would remain unchanged. Those who have already applied need not apply again.

davp 1020 (2)/83

కాలంచెల్లిన కరువు నియమావళి సవరించాలి

శ్రీకాకుళం, మే 5: ఈనాడు దేశం అంతటా కరువు కాటకాలు తాండవిస్తున్నప్పటికీ పలుచోట్ల రైతులు నిబంధనలు అతిక్రమించి పోక చెక్కలు నాటుతున్నారని, ఒకవైపు పంటలు దెబ్బతిని బాధపడే రైతులపోట్ల పిన్నులు, సన్నులు కట్టుకోలేక సతమతం అవుతున్నారని తానుగుండలి సభ్యుడు శ్రీ మజ్జి తులసీదాసు పేర్కొన్నారు.

కాలం చెల్లిన అనాటి 'ఫామిన్‌కోడ్' నిబంధనలనే నేటికీ పరిపాలన చేస్తున్నారని వీటిని పూర్తిగా సవరించవలసిన అవసరం వుందని ఆయన అన్నారు. ఈ నిబంధనల క్రింద అరణాల పంట దిగుబడి వుండే ఆ ప్రాంతం కరువు సహాయాన్ని పొందే వీలున్నదని, పన్నులు మాపీలేక, రాయితీలు చిందే అన్న లేదు కోల్పోతుందని అంటే వ్యవసాయానికి చెట్టుబడి అతి తక్కువ అంటున్నారు. ఇలలో నిర్మించిన ఈ ప్రమాణాన్ని నేటి లోజులలో పరిగణనలోకి తీసుకోరాదని ఆయన అన్నారు.

ఈ రోజు వ్యవసాయానికి చెట్టుబడి ఎన్నో రెట్లు పెరిగిందని, అరణాల దిగుబడి వస్తే, కనీసం చెట్టుబడిలో కొంచెం కూడా రాని పరిస్థితి ఉందనీ, కనుక అటువంటి ప్రాంతాలలో కూడా రైతులకు కరువుప్రాంతాలకు యిచ్చే రాయితీలు వర్తించే విధంగా 'ఫామిన్‌కోడ్' (కరువు నియమావళి)ను సవరించాలని శ్రీ తులసీదాస్ అన్నారు. (కె)

శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం, భద్రాచలం

వేలం ప్రకటన

అర్. సి. నెం. 294/1238/77. తేది: 24-4-83.

శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం, భద్రాచలం, ఖమ్మం జిల్లా వారిచుట్టు భూక్తములోనున్న గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా, వేడికొండూరు గ్రామములోని సర్వే నెం. 614/2 దాఖలాయ. 17—12 సెంట్లు మెరక భూమిని 5 ప్లాట్లుగా విభజించి 25—5—1983 సాయంత్రము 4 గంటలకు వేడికొండూరు గ్రామపంచాయితీ కార్యాలయము వద్ద బహిరంగ వేలములో అమ్మబడును. పాటలో పాల్గొను వారు ధరావతు పెట్టుగా రూ. 1000 లు ముందుగా చెల్లించి పాటలో పాల్గొన వలయును. పాటనియమములు, పాటనమయమందు తెలుసుకొనవలయును.

భద్రాచలం.
తి 24—4—83.

(సం) బ. వెం. కృష్ణమూర్తి,
కార్యనిర్వాహాధికారి.

నేడే బ్రహ్మాండమైన విడుదల

అగ్రశ్రేణి తారాగణంతో నిర్మించిన గొప్ప యాక్షన్ చిత్రం.

"నిషాన్"

తా. రజినీకాన్త్, జితేంద్ర, రేఖా, పూనమ్ ధిల్లాన్, అమ్రిష్‌పురి, జీవన్, నేటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

ఫర్ హీస్ 70 ఎంఎం ఏ/సి విమల్ రాజ్యలక్ష్మి ఉప్పల్
12—00 3—00 6—00 9—00

ఆనంద్ అంబ ఏ/సి ఆషా ఏ/సి శ్రీ రమణ ఏ/సి
11—30 2—45 6—00 9—00

రాజా డీలక్స్ ఏ/సి శ్యామ్ ఏ/సి కమల్ చాదర్‌ఘాట్
11-15 3-30 6-30 9-30

అల్కా ఏ/సి 12.00 3.15 6.30 9.30

అడ్వాన్స్ బుకింగ్:— ఉ. 11 నుండి 1 గం. & సా. 4 నుండి 6 గం. వరకు.
బి. ఆర్. ఫిలిమ్స్ రిలీజ్

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

రేపు మరియు ఆదివారం రోజూ 4 ఆటలు

"ఉత్తమ నటిగా" నరితకు ప్రత్యేక "నంది" అవార్డు ఉత్తమ "స్క్రీన్‌ప్లే"కు "నంది" మరొక అవార్డు — రెండు నంది అవార్డులు లభించిన చిత్రం.

దీపక్
ఏ/సి-హైదరాబాదు
11-00 2-15 6-00 9-00

అమరావతి
ఏ/సి — కైరతాబాదు
10-30 2.15 6.00 9.00

శ్రీదేవి నటరాజ్
ఏ/సి-హనుమకొండ నిజామాబాదు

కోణార్క్
ఏ/సి-దిల్‌సుఖ్‌నగర్
శ్రీ దేవి
ఏ/సి—చిలకలగూడ
11-45 3.00 6.45 9.30

మంజు
ఏ/సి—సికింద్రాబాదు
(రోజు ఉ. 11—15 గం.గ)
శ్రీ గిరిజా పిక్చర్ ప్యాలెస్
ఏ/సి-వరంగల్

అడ్వాన్సు బుకింగు:— దీపక్‌లో రోజూ ఉ. 11 నుండి 1 గం. & సా. 4 నుండి 5-30 గం. వరకు. మిగతా థియేటర్లలో పై తరగతికి ప్రతి ఆటకు ఒక గంట ముందుగ టిక్కెటు యివ్వబడును. — శ్రీ చేనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమయిన విడుదల

రేపు మరియు ఆదివారం రోజూ 4 ఆటలు



సుభాష్
ఏ/సి-హైదరాబాద్
గోకుల్
ఏ/సి-హైదరాబాదు
11.00 2.15 6.00 9.00

మీరా డీలక్స్
ఏ/సి— కైరతాబాద్
చిత్రాణి
సికింద్రాబాదు
11-45 3.00 6.45 9.30

శ్రీనివాసా
రామచంద్రాపురం
11.45 3-15 7-00 10-00

వెంకటేశ్వర
సికింద్రాబాద్
11.00 2.30 6.15 9.15

జెమిని అశోక్
ఏ/సి-వరంగల్ ఏ/సి-హనుమకొండ
సత్యం శివంతల
ఏ/సి-ఖమ్మం ఏ/సి-మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్:—సుభాష్ లో: ఉ. 11 నుండి 1 గం. & సా. 4 నుండి 5-30 గం. వరకు. మిగతా థియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా టిక్కెట్లు యివ్వబడును. —ఉషా ఫిలిమ్స్ రిలీజ్.

గడ్డి అన్నారంలోని సెంట్ థామస్ స్కూలు వార్షికోత్సవాల సందర్భంగా నృత్య ప్రదర్శనలిచ్చి ప్రశంసలందుకున్న చిన్నారి ఐ. పి. నిరుపమ.

గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని చౌకదుకాణాలు

న్యూఢిల్లీ, మే 5: ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు సంబంధించిన సంచలన మయిన సమావేశం మే 19న ఇక్కడ జరగనున్నది. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ద్వారా ఈ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసే మార్గాల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

గ్రామీణ ప్రాంతాలలోను, మారుమూల ప్రాంతాలలోను మరిన్ని చౌక దుకాణాలను ఏర్పాటు చేయవలసిన అవసరం గురించి చౌక డిపోల ద్వారా పంపిణీ చేసే సరకుల సంఖ్యను పెంచవలసిన అగత్యం గురించి అక్రమ సంపాదనలు, బ్లాక్ మార్కెట్ దారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం గురించి కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు. కేంద్ర మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ అధ్యక్షత వహించే ఈ సమావేశానికి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆహార పౌరసరఫరాల శాఖల మంత్రులు హాజరవుతారు.

అక్రమప్రమోషన్లు: డిప్లొమా ఇంజనీర్ల ఆవేదన

హైదరాబాద్, మే 5:

1977-79 సంవత్సరాల కాలంలో సీటిపార్టుదల శాఖలు ధనం, రాజకీయ ప్రభావం కారణంగా అక్రమంగా జరిగిన ప్రమోషన్‌లను రద్దు చేయాలని 1979 సం॥లో ప్రభుత్వం చీఫ్ ఇంజనీర్‌కు ఇచ్చిన ఆదేశం తెలంగాణా ప్రాంతంలో మాత్రమే అయిన అమలు చేశారని, ప్రభుత్వం మారినా ఇంకా ఆంధ్ర ప్రాంతంలో మాత్రం ఇది అమలు జరగలేదని ఆంధ్రప్రదేశ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం (సీటి పార్టుదల శాఖ) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎల్ ఎన్. రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దాదాపు 54 మంది జూనియర్ రాంకులకు చెందిన అసిస్టెంటు ఇంజనీర్లు ఈ విధంగా ప్రమోషన్లు సంపాదించారని, డిప్లొమా ఇంజనీర్ల ఈ అక్రమాన్ని ప్రతిఘటించారని, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్ కూడా తట్టుమీద్ధంగా ప్రమోట్ అయిన అసిస్టెంట్ ఇంజనీర్లను రివర్టు చేయాలని తీర్పు ఇచ్చిందని ఆయన వివరించారు.

ఆంధ్ర ప్రాంతంలో ఇలా ప్రమోషన్లు పొందిన వారికి కొందరు మంత్రుల మద్దతు, ఉన్నతాధికారుల వత్తాసు పున్నందున రివర్షన్‌ను అవుకోగలిగారని ప్రభుత్వం మారిన తర్వాత ఇప్పటి సీటి పార్టుదల శాఖా మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డికి కూడా ఈ విషయమై పలు విన్యాయాలు విజ్ఞప్తి చేశామని, అయినా ప్రయోజనం లేకపోయిందని శ్రీ కె. ఎల్. ఎన్. రెడ్డి తెలిపారు.

బీరూట్‌లో ప్రేలుడు

బీరూట్, మే 5:

సెంట్రల్ బీరూట్‌లో ఒక దుస్తుల దుకాణంలో పెద్ద ప్రేలుడు సంభవించింది. వెంటనే మంటలు లేచాయి. అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జార్జి షుల్జ్ వెంటవున్న కొలెఖరులు మకాం చేసే హోటల్‌కు 100 మీ. దూరంలోనే ఈ సంఘటన జరిగింది.

బ్రాడులో ఎవరో ఒక బాంబును పెట్టివెళ్లి వుంటారని పోలీసులు చెప్పారు. ప్రేలుడుకు అద్దాలు ముక్కలయిపోయాయి. దగ్గరలో నిలచివున్న కారు ధ్వంసమయిపోయింది. వీధినిండా గాజు ముక్కలు, అద్దాల ముక్కలు పడివున్నాయి.

వియత్నాం సైన్యాల ఉపసంహరణ నిజమయినది కాదు

కౌలాలంపూరు, మే 5:

కంపూచియా ప్రజాస్వామ్య రివల్లికి అధ్యక్షులు, పదవీచ్యుతం గడువుతున్న నాయకుడు శ్రీ పరోదం సిహనౌక్ వియత్నాం దళాలు కంపూచియా నుంచి పాక్షికంగా ఉపసంహరించడం నిజమయిన ఉపసంహరణకాదని వ్యాఖ్యానించారు. వినుగెత్తిన గాయపడిన సైనికులను మాత్రమే వెనక్కి పంపివేస్తున్నారని తెలిపారు.

పోలెండు నగరాలలో ప్రదర్శనలు

వార్సా, మే 5:

వర్షిలో రాజ్యాంగ దినోత్సవానికి హాజరై తిరిగి వస్తున్న సుమారు 8 వేల మంది జనంపై పోలీసులు నీటి గొట్టాలు వదిలారు. బెత్తాలతో దాడారు. పాతికన్నీ నుంచి దిగువకు ప్రధాన రహదారి వెంట శాంతి యాత్రగా వస్తున్న జనంపై అనవసరంగా పోలీసులు ఈ దాడులకు పూనుకొన్నారు.

డాన్స్క్ నగరంలో 3 వేల మంది సాలిడారిటీ అనుకూల నినాదాలతో ఉరేగింపుగా వస్తుండగా పోలీసులు చెదరగొట్టారు. క్రాకో పట్టణంలోను, నోవా హూటా పట్టణంలోను కూడా గుంపులను పోలీసులు చెదరగొట్టారు.

30 వయసు: 40 సార్లు జైలు

హైదరాబాద్, మే 5:

ముప్పై ఏళ్ల వయస్సుకే నలభై మార్లు జైలు శిక్ష అనుభవించిన నలభై ఒకటవ సారికి సిద్ధమైన పాతదొంగ సిద్ధికి రికార్డు భేదించాడు.

సంవత్సరం క్రితం వరకు సుభాష్‌గా పిలవబడే ఈ సిద్ధికి పేరు మార్చుకుంటే మనుషు మారుతుంటారన్నారో, లేదా పోలీసుల చెవిన పుండదనుకున్నాడో, మరి దొంగగూడా మారుతున్నాడు. ఎన్ని చేసినా, ఏమి చేసినా దొంగతనం చేయాల్సిన చెంబటి గుణం మాత్రం పోలేదు.

చిలకలగూడా ఏరియాలో సైకిల్‌పై వస్తూన్న వ్యక్తిని లిఫ్ట్ అడిగి తరిలించి గడియారం లాగుకున్నాడు. కిషన్‌బాగ్‌లో ఇందిరాగాంధీనగర్‌లో ఒక స్కూటర్ దొంగిలించాడు. కిగ్ కోఠీలో ఒకరోజు ఒక వ్యక్తి కారు లాగుకున్నాడు. రెండు సైకిళ్లు దొంగిలించాడు.

రాత్రి రెండుమూడు గంటల మధ్య దారి ప్రక్కన నిలకింపో వున్న లారీల త్రాడుకోసి వాటిలోని సరుకులు అవి ఇవి అనకుండా చింతపండు, బియ్యం, చక్కెర, పిప్పో బాటరీలు ఏవైనాసరే దొంగిలించడం సిద్ధికి మహాసరదా, అలాగే దొంగలించి సైకిల్ పైనే సహజ వెళ్లడం మరో సరదా. అదే నిన్న ప్రసాద్ ఆటకు పట్టకొంచ ముంచింది.

మంగళ్‌హాట్ ఎస్ఐ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వి. సిద్ధారెడ్డి దృష్టిలో పడటం, అతని నుంచి ఎడిషనల్ డిపాయిల్ విలువలు మర్చిపోవడం స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరచగా ఈ నెల పదిమూడు వరకు జుడిషియల్ కస్టడీకి పంపారు. ఏసిపి, శ్రీ యల్. నారాయణ, ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రతాప్‌సింగ్ గారల పర్యవేక్షణలో శ్రీ సిద్ధారెడ్డి కేసును పరిశోధిస్తున్నారు. (హి.న.)

ఏజంట్లు కావలెను

ఈ క్రింది ఊరిలో ఆంధ్ర పత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
తంబళ్ళపల్లి	చిత్తూరు
తిరుమలగిరి	నల్గొండ
యాడికి	అనంతపురం
బాగేపల్లి	కర్నాటక

బిజినెస్ మేనేజరు.
ఆంధ్ర పత్రిక

రేపే విడుదల

ఉ. 10 గం. 30 ని. ల ఆటతో ప్రారంభం

విజయవాడ	...	శ్రీలక్ష్మి టాకీస్
విజయవాడ	...	అలంకార్ (ఏ.సి) (ఉదయం 11 గంటల ఆటలు మాత్రమే)
గుంటూరు	...	శ్రీ విజయ టాకీస్
విశాఖపట్నం	...	శ్రీ వెంకటేశ్వర థియేటరు
విశాఖపట్నం	...	పరమేశ్వరీ పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం	...	శేష్ మహల్ (గాజువాక)
నెల్లూరు	...	రాధా థియేటరు
రాజమండ్రి	...	శ్యామలా టాకీస్
కాకినాడ	...	శ్రీ వెంకటేశ్వర టాకీస్
ఏలూరు	...	శ్రీ కల్పనా థియేటరు
తెనాలి	...	వీనస్ పిక్చర్ ప్యాలెస్
తెనాలి	...	రామకృష్ణ టాకీస్ (ఉదయం 11 గం. ఆటలు మాత్రం)
విజయనగరం	...	మినర్వా టాకీసు
మచిలీపట్నం	...	వెంకటేశ్వర టాకీస్
భీమవరం	...	శ్రీ లక్ష్మి టాకీస్
గుడివాడ	...	భాస్కర్ టాకీస్
తాడేపల్లిగూడెం	...	శ్రీ వెంకటరత్నం ప్యాలెస్
హైదరాబాద్	...	దేవి 70 ఎంఎం (ఏ.సి)
హైదరాబాద్	...	విక్రాంతి (ఏ.సి) (ఉదయం 11.30 గం॥ ఆటలు మాత్రమే)
బాలానగర్	...	శోభన
చాదర్‌ఘాట్	...	తిరుమల 70ఎంఎం (ఎ.సి)
సికింద్రాబాద్	...	రాజేశ్వర్
భైరతాబాద్	...	మీరా (ఏ.సి)
అమీర్‌పేట	...	సత్యం 70 ఎంఎం (ఏ.సి)
వరంగల్	...	సీతారామ కళామందిర్
హనుమకొండ	...	గీత్ (ఏ.సి)
నిజామాబాద్	...	జయలక్ష్మి
తిరుపతి	...	జయశ్యామ్
తిరుపతి	...	వి. వి. మహల్
కర్నూలు	...	నవరంగ్ థియేటరు
అనంతపురం	...	గౌరీ సినీ కాంప్లెక్స్
కడప	...	అప్సర పిక్చర్ ప్యాలెస్
బళ్ళారి	...	సంతోష్ థియేటరు